# ఆర్టిఐ ఎక్స్‌ప్రెస్

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 01   సంచిక : 240   ఎడిటర్: కొట్లపల్లి ఫౌజియా   పేజీలు : 8,   వెల రూ. 1, /   ఆదివారం - 30 - ఆగష్టు - 2026



RTI EXPRESS
Right to News

విలేకరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం వారి అనుమతులు కలిగిన RTI EXPRESS దినపత్రికకు

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలలోని అన్నీ జిల్లాలు, మండలాలు, పట్టణాలు, గ్రామాల నుండి

కేంద్ర ప్రభుత్వం అనుమతులు కలవు

- జర్నలిజంపై అసక్తి ఉండాలి
- సోషల్ మీడియా & వార్తలపై అవగాహన ఉండాలి
- అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
- గుర్తింపు కార్డు & ప్రెస్ ఐడి అందజేయబడును
- శిక్షణ ఇవ్వబడును
- నిబద్ధత గల వారికి మంచి అవకాశాలు

కేంద్ర ప్రభుత్వం వారి అనుమతులు కలిగిన దినపత్రిక

సంప్రదించండి
76688 86666
rtiexpress0@gmail.com

మా హామీ
★ నిజానికే మా ప్రాధాన్యం ★ నిరుపక్షమైన వార్తలే మా లక్ష్యం ★ ప్రజల హక్కుల కోసం మా కలం

ప్రజల హక్కు... మా లక్ష్యం • నిజం మా బలం




## గత ప్రభుత్వ హయాంలో బలవంతపు మత మార్పిడులు జరిగాయి

ఓ మాజీ మంత్రి కోడలిని మతం మారమన్నారు: సీఎం చంద్రబాబు

ఈ విషయాన్ని ఆమెనే స్వయంగా బయటపెట్టారని చంద్రబాబు వెల్లడి

బయటకు హిందువులుగా నటిస్తూ ఇంట్లో మత మార్పిడులు చేశారని విమర్శ

దేవాలయాల పవిత్రతను దెబ్బతీశారని గత పాలనపై ఫైర్

ఇటీవల మీడియా ముందుకు వచ్చిన జోగి రమేశ్ కోడలు మేఘన

## నేడు జూబ్లీహిల్స్ కో--ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలు



### ఇవి ఖరీదైన ఎన్నికలు

హైదరాబాద్: జూబ్లీహిల్స్ కో--ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 30న జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్ స్కూల్‌లో పోలింగ్ జరగనుంది. బొల్లినేని రవీంద్రనాథ్, బొల్లినేని శీనయ్య ప్యానెళ్ళు గట్టిగా పోటీ పడుతున్నారు. మొత్తం 4039 ఓట్లు ఉన్న ఈ సొసైటీ ఆసియాలోనే బెస్ట్ ఎలైట్ సొసైటీగా పేరొందింది. 1160 ఎకరాల విస్తీర్ణంలో ఈ కాలనీ ఉండగా 80 శాతం నివాసితులు కోటీశ్వరులుగా నమోదై ఉన్నారు. 2లో

## తెలుగు భాష, లిపిని భావితరాలకు సజీవంగా అందించాలి

- డిజిటల్ యుగంలో పిల్లలకు తెలుగు రాయడం నేర్పించాలని సూచన
- తెలుగు నేర్పించే 'కూల్‌ఫబెట్స్' యాప్ రూపకర్తలను ప్రత్యేకంగా అభినందించిన సీఎం
- ఏఐ టెక్నాలజీతో చేతిరాతను మెరుగుపరిచేలా యాప్ రూపకల్పనపై హర్షం




అమరావతి: 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని శ్రీకృష్ణదేవరాయలు కీర్తించిన మన తెలుగు భాష గొప్పదనాన్ని భావితరాలకు సజీవంగా అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మిగతా 2 లో

## ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం.. రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' అమలు

### అల్లూరి జిల్లాలో ఆరోగ్య రథాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- ★ రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' కార్యక్రమం అమలుకు నిర్ణయం
- ★ మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీ కోసం సెల్ టవర్ల ఏర్పాటు
- ★ ప్రతి కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమన్న సీఎం



అమరావతి: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఒక పటిష్ఠమైన వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 'సంజీవని' కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేడు అరకులోయ మండలం గన్నెలలో ఆయన పర్యటించి, పలు 'ఆరోగ్య రథాల'ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లోని ప్రజల ముంగిటకే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి మిగతా 2 లో



## గత ప్రభుత్వానికి నరకడం తప్ప నాటే ఆలోచనే రాలేదు: ఏపీ గ్రీన్ కమిటీ ఛైర్మన్ నాగబాబు

తమది నాటే సంస్కృతే కానీ, నరికేది కాదని స్పష్టం

మంగళగిరి అరణ్యారామంలో రావి-వేప మొక్కలు నాటిన నాగబాబు దంపతులు

హరితాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యమని పిలుపు

రూ.24 కోట్లతో నిర్మించనున్న అరణ్యారామం భవన డిజైన్ల పరిశీలన

అమరావతి: ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జనసేన

## తెలంగాణలో అంగన్‌వాడీ ఉద్యోగాల జాతర.. ఇంటర్ అర్హతతో 15,982 పోస్టుల భర్తీ

### సెప్టెంబర్ నాటికి నియామకాలు పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశం

- ఇంటర్ పాసైన వారు అర్హులు, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక
- ఎంపికలో ఇంటర్ మార్కులకు 70 శాతం వెయిటేజీ
- రెండు జోన్ల పరిధిలో టీచర్లు, ఆయాల పోస్టుల భర్తీ




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న భారీ సంఖ్యలో పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మొత్తం 15,982 పోస్టులను సెప్టెంబర్ నెలలోగా భర్తీ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మిగతా 2 లో



## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ

సెప్టెంబర్ 2 వరకు వర్షాల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని వెల్లడి

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

## పదోసారి సవాల్ చేస్తున్నా.. డేట్-టైమ్-ప్లేస్ ఫిక్స్ చెయ్ జగన్..

### ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియని అజ్ఞాని జగన్

చర్చకు నేను రెడీ

- సార్వత్రిక ఎన్నికల కన్నా 2 శాతం ఎక్కువ ఓట్లతో స్థానిక ఎన్నికల్లో గెలుస్తామన్న ధీమా
- జగన్ తప్పుడు పనుల వల్లే వైసీపీ నేతలు జైళ్లకు వెళుతున్నారని ఆరోపణ
- మరో మూడుసార్లు గెలిస్తేనే రాష్ట్రం గాడిన పడుతుందని వ్యాఖ్య



అమరావతి: "జగన్.. నీకు పదోసారి సవాల్ విసురుతున్నా. డేట్, టైమ్, ప్లేస్ ఫిక్స్ చెయ్. పులివెందులకు రమ్మన్నా వస్తా, తాడేపల్లిలోని నీ కొంపకు రమ్మన్నా వస్తా. చర్చకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా? మిగతా 2 లో

## ఉమ్మడి ఏపీకిచ్చిన 811 టీఎంసీలపైనే ప్రధాన దృష్టి

### వరద నీటిపై స్పష్టత ఉండాలి బలమైన వాదనలు వినిపించండి

- ★ కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట మన అవసరాలు చెప్పండి
- ★ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- ★ అంతర్రాష్ట్ర జల వివాదాలు, సుప్రీంకోర్టులో కేసులపై చర్చ



హైదరాబాద్: వరద నీటిపై కూడా స్పష్టత ఉండాలని, కృష్ణాపై ఉన్న మూడు ప్రాజెక్టులు నిండి పైనుంచి ప్రవహించినపుడే వరద నీరని, అయితే వరద నీటిమీద ఆధారపడి చేపట్టిన ప్రాజెక్టులకు వరద రాకుండానే నీటిని తీసుకోవడాన్ని ప్రస్తావించినట్లు తెలిసింది. మల్యాల, ముచ్చుమర్రి నుంచి ఆంధ్రప్రదేశ్ నీటిని తీసుకోవడంవల్ల విద్యుదుత్పత్తిపై ప్రభావం పడుతుందని, వరద లేకుండానే ఆంధ్రప్రదేశ్ మళ్లించినపుడు మిగతా 2 లో

## సర్ పై ఎన్నికల సంఘానికి రేవంత్ రెడ్డి లేఖ

### తుది ఓటర్ల జాబితా గడువునూ పెంచాలి

- ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువులు పొడిగించాలి
- ఓటర్లు నోటీసులకు స్పందించేందుకు ఓటర్లకు సమయం ఇవ్వాలి
- ఓటర్ల జాబితాలో అర్హుల ఓట్లు తొలిగిపోకుండా చూడాల్సిన అవకాశం ఉంది




హైదరాబాద్: సర్ ప్రక్రియపై కేంద్రఎన్నికల సంఘానికి సీఎం రేవంత్ రెడ్డి ( శనివారం) లేఖ రాశారు. ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలు, మిగతా 2 లో




## తెలంగాణలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక టెట్

ఇన్-సర్వీస్ టీచర్లకు టెట్ షెడ్యూల్ విడుదల

సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్ పరీక్షలు

మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరు

RNI. APTEL/2018/76797
RNI. APTEL/2019/15838
ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్
RTI EXPRESS



# ఉమ్మడి ఏపీకిచ్చిన 811 టీఎంసీలపైనే ప్రధాన దృష్టి

వరద లేకుండానే ఆంధ్రప్రదేశ్ మళ్లించినపుడు కోల్పోయే విద్యుత్తుకు పరిహారం కోరే అంశాన్ని, దీనిని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకెళ్లడం గురించి ఆలోచించాలని న్యాయవాద బృందానికి, ఇంజినీర్లకు సీఎం సూచించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 2014 కంటే ముందు మంజూరైన ప్రాజెక్టుల వివరాలన్నీ తయారు చేయాలని ఇంజినీర్లను సీఎం ఆదేశించారు. తెలంగాణకు జరిగిన అన్యాయం, బేసిన్ పరిధిని పరిగణనలోకి తీసుకొని నీటిని పంపిణీ చేయమని గట్టిగా కోరడం, కృష్ణా ట్రిబ్యునల్-1, కృష్ణా ట్రిబ్యునల్-2 కలిపి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న 1050 టీఎంసీలు, పోలవరం ద్వారా తరలించే 45 టీఎంసీల్లో 71 శాతం వాటా కోరాలని, ఆంధ్రప్రదేశ్ బేసిన్ బయటి ప్రాజెక్టులకే 325 టీఎంసీలు మళ్లిస్తుందని, బేసిన్‌లోని ప్రాజెక్టులకే ఎక్కువ నీటిని కేటాయించాలని, పంట నీటి అవసరాలను శాస్త్రీయంగా అంచనా వేసి ట్రిబ్యునల్ దృష్టికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. టీఓఆర్‌ను సవాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ దాఖలు చేసిన కేసు, కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించాలని ఏపీ దాఖలు చేసిన కేసు, కృష్ణా ట్రిబ్యునల్-2ను నోటిఫై చేయాలని వేసిన కేసులు, కర్ణాటకలోని అప్పర్ భద్ర, అప్పర్‌తుంగ ప్రాజెక్టులకు అనుమతులివ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన కేసు, పోలవరం-నల్లమలసాగర్/బనకచెర్ల నీటిమళ్లింపును వ్యతిరేకిస్తూ దాఖలు చేసిన కేసుల గురించి ముఖ్యమంత్రి, మంత్రి న్యాయవాదులు, అధికారులతో వివరంగా చర్చించారు.

### కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట మన అవసరాలు చెప్పండి

కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణ నీటి అవసరాలకు తగ్గట్లుగా బలమైన వాదనలు వినిపించాలని, ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులపై ఎక్కువ దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. రాష్ట్రంలోని కరవు, ఫ్లోరైడ్, వెనకబడిన ప్రాంతాల్లో ప్రజల సాగు, తాగునీటి అవసరాలను ఆధారాలతో చూపి వాదించాలని కోరారు. బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన 811 టీఎంసీలపైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలని, తర్వాత కృష్ణా ట్రిబ్యునల్-2 కేటాయించిన నీటిపై కసరత్తు ముమ్మరం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు స్పష్టం చేశారు. అంతర్రాష్ట్ర జల వివాదాలు, కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట వాదనలు, సుప్రీంకోర్టులో కేసులు తదితర అంశాలపై ముఖ్యమంత్రి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చించిన ముఖ్యాంశాలిలా ఉన్నాయి. మొదట ట్రిబ్యునల్ ఎదుట వాదనలు, సుప్రీంకోర్టులో కేసులు, ప్రస్తుత పరిస్థితి గురించి సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ వివరించారు. పునర్విభజన చట్టం ప్రకారం ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు, తక్కువ నీటి లభ్యత ఉన్నప్పుడు వినియోగం, తర్వాత మొత్తం కేటాయింపుపై విచారణకు కేంద్రం జారీ చేసిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీఓఆర్), దీనిపై ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కేసు, బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 65 శాతం నీటి లభ్యత ఆధారంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన కేటాయింపులు, దీనిపై సుప్రీంకోర్టులో కేసు కారణంగా తీర్పు నోటిఫై కాకపోవడం గురించి చెప్పారు.

### సెప్టెంబరు 16-18 వరకు తెలంగాణ వాదనలు

2023 అక్టోబరు 6న కేంద్రం జారీ చేసిన తదుపరి టీఓఆర్ ప్రకారం తుది వాదనలు జరుగుతున్నాయని, ఆంధ్రప్రదేశ్ వాదనలు ఆగస్టు 13న ముగియగా, తెలంగాణ తరఫున రిజాయిండర్ వాదనలు 14న జరిగాయని, సెప్టెంబరు 16-18 వరకు జరిగే ట్రిబ్యునల్ సమావేశాల్లో తెలంగాణ తదుపరి వాదనలు వినిపించాల్సి ఉందని న్యాయవాదులు వివరించారు. బచావత్ ట్రిబ్యునల్ 811 టీఎంసీలు కేటాయించగా.. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 65 శాతం, సరాసరి నీటి లభ్యతతో చేసిన కేటాయింపులతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1050 టీఎంసీలున్నాయి. అయితే బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పును ఇంకా నోటిఫై చేయనందున మొదట బచావత్ కేటాయించిన 811 టీఎంసీల్లో ఎక్కువ వాటా, ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులపై దృష్టి కేంద్రీకరించాలని న్యాయవాదుల బృందానికి, అంతర్రాష్ట్ర జల వనరుల విభాగం ఇంజినీర్లకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కేటాయింపులను మనం వ్యతిరేకించి సుప్రీంకోర్టుకు వెళ్తే, అమలు చేయాలని కర్ణాటక కోరుతుందని, ప్రస్తుత లక్ష్యం 811 టీఎంసీలేనని స్పష్టం చేశారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు అమలైతే కృష్ణా నదీ యాజమాన్యబోర్డు మనుగడ కూడా ఉండదని, ట్రిబ్యునల్ సిఫార్సు చేసిన పర్యవేక్షణ బోర్డు ఉంటుందని, దీనిని కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

# పదోసారి సవాల్ చేస్తున్నా.. డేట్-టైమ్-ప్లేస్ ఫిక్స్ చెయ్ జగన్..

అమరావతి: "జగన్.. నీకు పదోసారి సవాల్ విసురుతున్నా. డేట్, టైమ్, ప్లేస్ ఫిక్స్ చెయ్. పులివెందులకు రమ్మన్నా వస్తా, తాడేపల్లిలోని నీ కొంపకు రమ్మన్నా వస్తా. చర్చకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా? ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని నువ్వు నాకు నీతులు చెబుతావా?" అంటూ విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ లాంటి చేతకాని నాయకుడిని తాను ఎన్నడూ చూడలేదని, ఆయనకు నిజం చెబితే తల వెయ్యి ముక్కలయ్యే శాపం ఉందని ఎద్దేవా చేశారు.

డీఎస్సీ, వెలిగొండపై ఘాటు విమర్శలు

గత ప్రభుత్వంలో డీఎస్సీపై 150 కేసులు వేయించినా, తాము విజయవంతంగా పూర్తిచేసి ఉద్యోగాలు ఇచ్చామని లోకేశ్ గుర్తుచేశారు. "అది మా చిత్తశుద్ధి. మీరు నిర్వహించిన గ్రూప్-1 అవకతవకలపై కోర్టు పర్యవేక్షణలో విచారణ జరుగుతోంది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని న్యాయస్థానమే చెప్పింది. ఈ ఏడాది మాత్రమే కాదు, రాబోయే మూడేళ్లు కూడా డీఎస్సీ నిర్వహిస్తాం. జగన్ వాళ్ల తాత వచ్చినా మమ్మల్ని అడ్డుకోలేరు" అని స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది చంద్రబాబేనని, త్వరలో పూర్తి చేసి ప్రారంభించేది కూడా చంద్రబాబేనని అన్నారు. పనులు పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేశారని, ఇప్పుడు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి పనులు పూర్తి చేస్తుంటే క్రెడిట్ చోరీ అంటున్నారని మండిపడ్డారు.

స్థానిక ఎన్నికల్లోనూ గెలుపే లక్ష్యం

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "అందరం కలిసికట్టుగా పనిచేస్తే సార్వత్రిక ఎన్నికల కంటే 2 శాతం అదనపు ఓట్లతో ఘన విజయం సాధిస్తాం. కార్యకర్తలు నా చుట్టూ కాదు, ప్రజల చుట్టూ తిరగండి. పదవులు ఇచ్చే బాధ్యత నాది" అని భరోసా ఇచ్చారు.

మై టీడీపీ యాప్ ద్వారా 4 లక్షల మంది నాయకులను పర్యవేక్షిస్తున్నామని, పార్టీ కార్యక్రమాలను సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ఒంగోలు పోతురాజు కాల్వ, నల్లకాలువల అభివృద్ధికి వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అహంకారంతో వ్యవహరిస్తే ప్రజలకు దూరం అవుతామని హితవు పలికారు.

### మరో మూడుసార్లు గెలవాలి

రాష్ట్రాన్ని పూర్తిగా గాడిలో పెట్టాలంటే కనీసం మరో మూడుసార్లు వరుసగా టీడీపీ కూటమి గెలవాల్సిన అవసరం ఉందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. "గత ఎన్నికల్లో జనసేన, బీజేపీలతో కలిసి 94 శాతం సీట్లు గెలిచాం. మన ఐక్యత ఇలాగే కొనసాగాలి. సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు పోస్టులు పెట్టుకుంటే రాష్ట్రమే నష్టపోతుంది" అని అన్నారు. తనపై గత ప్రభుత్వం 23 తప్పుడు కేసులు పెట్టిందని, వాటిలో అటెంప్ట్ మర్డర్, ఎస్సీ, ఎస్టీ కేసులు కూడా ఉన్నాయని గుర్తుచేశారు. తాను జగన్‌లా కంచుకోటలో పోటీ చేయలేదని, 40 ఏళ్లలో గెలవని మంగళగిరిలో 91 వేల మెజారిటీతో గెలవడం తన సత్తా అని అన్నారు.

### జగన్ తప్పులకు వైసీపీ నేతల బలి

జగన్ చేసిన తప్పుడు పనుల వల్లే కొందరు వైసీపీ నాయకులు ఈరోజు జైళ్లకు వెళుతున్నారని, ఇప్పుడు వారంతా కులం కార్డు వాడుతున్నారని లోకేశ్ ఆరోపించారు. బీసీలకు 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి 17 వేల మందికి పదవులు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. అమర్‌నాథ్ గౌడ్, నందం సుబ్బయ్య, తోట చంద్రయ్య హత్యలను ప్రస్తావిస్తూ వైసీపీ పాలనలో అరాచకాలు పెరిగాయన్నారు. మాజీ మంత్రులు సీదిరి అప్పలరాజు, కారుమూరి నాగేశ్వరరావుల ఉదంతాలను ఉటంకిస్తూ.. వారు చేసిన తప్పుల వల్లే చట్టపరమైన చిక్కుల్లో పడ్డారని, దీనికి ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, పలువురు టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్రం ప్రస్తుతం కఠిన పరిస్థితుల్లో ఉందని, రూపాయి ఆదాయంలో 94 పైసలు జీతాలకే పోతోందని, అయినా చంద్రబాబు రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలపడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని లోకేశ్ తెలిపారు.

## ఏ క్షణంలోనైనా బద్దలవ్వొచ్చు.. నేపాల్‌కు చైనా మరోసారి హెచ్చరిక

ఢిల్లీ: నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో హిమనీనదం కూలిపోవడంతో ఏర్పడిన కృత్రిమ సరస్సు (గ్లేసియర్ లేక్) ఏ క్షణంలోనైనా బద్దలయ్యే ప్రమాదం ఉందని చైనా అధికారులు నేపాల్‌ను మరోసారి హెచ్చరించారు. ఈ సరస్సు గట్టు తెగితే భారీగా వరద నీరు దిగువ ప్రాంతాలకు ప్రవహించే అవకాశం ఉందని అప్రమత్తం చేశారు. అయితే, తాజా అంచనాల ప్రకారం తక్షణ ముప్పు కాస్త తగ్గిందని, పరిస్థితి కొంత అదుపులోకి వచ్చిందని కూడా వారు వెల్లడించారు. బుధవారం అత్యంత ఎత్తులో ఉన్న ఒక హిమనీనదం విస్ఫోటనం చెందడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో భారీగా రాళ్లు, మంచు, బురద కొట్టుకువచ్చి నదీ ప్రవాహానికి అడ్డుకట్ట వేయడంతో ఈ సహజ ఆనకట్ట ఏర్పడింది. దీనివల్ల గైరాంగ్ సరిహద్దు క్రాసింగ్, భోటే కోశి, త్రిశూలి నదీ వ్యవస్థల పరిధిలోని ప్రాంతాలకు తీవ్రంగా ముప్పు ఏర్పడింది. ఈ నేపథ్యంలో నేపాల్ విదేశాంగ శాఖకు చైనా అధికారులు ఒక సందేశం పంపారు. సరస్సులోని నీటి రంగు క్రమంగా ముదురు రంగులోకి మారుతోందని, ఇది ఆనకట్ట ఏ క్షణంలోనైనా బద్దలవ్వచ్చనని సంకేతం కావచ్చని పేర్కొన్నారు. శుక్రవారం నాటికి సరస్సులో సుమారు 2.5 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు చేరిందని అంచనా వేశారు. ఒకవేళ ఆనకట్ట పాక్షికంగా బద్దలైతే, సెకనుకు 500 క్యూబిక్ మీటర్ల వేగంతో ప్రవాహం ఉండవచ్చని, ఇది నది గట్లకే పరిమితం అవుతుందని తెలిపారు. అయితే, ఆ తర్వాత చైనా అధికారులు మరో తాజా సమాచారం అందించారు. సరస్సు ఉపరితల వైశాల్యం తగ్గిందని, దీంతో వరద ముప్పు కాస్త తగ్గిందని వారు స్పష్టం చేశారు. ఈ అంచనాతో తాత్కాలికంగా నిలిపివేసిన సహాయక చర్యలను పునఃప్రారంభించారు. అధికారులు డ్రోన్లు, శాటిలైట్ల సహాయంతో పరిస్థితిని నిరంతరం గమనిస్తున్నారు. దీనికి ఎగువన మరో పెద్ద నీటి వనరును కూడా గుర్తించారు, దాని కదలికలను కూడా పర్యవేక్షిస్తున్నారు. ఈ విపత్తు కారణంగా సరిహద్దుకు ఇరువైపులా వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. వెయ్యి మందికి పైగా గల్లంతయ్యారు. మృతుల్లో చాలా మంది విదేశీయులు కూడా ఉన్నారు. ప్రతికూల వాతావరణం, మళ్లీ వరదలు రావచ్చన్న ఆందోళనల మధ్య సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి.

## రూ.22,000 కోట్ల అప్పు.. అయినా తగ్గను, మళ్లీ పైకి లేస్తా

ఢిల్లీ: ఒకప్పుడు దేశ మీడియా రంగాన్ని శాసించిన ఎస్సెల్ గ్రూప్ ఛైర్మన్ సుభాష్ చంద్ర, తాను తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దాదాపు రూ.22,006 కోట్ల రుణాలకు గాను కేవలం రూ.6.5 కోట్లు చెల్లించేలా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ఆమోదించిన రుణ పరిష్కార ప్రణాళిక నేపథ్యంలో ఆయన ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. రుణదాతలకు దాదాపు 99.97 శాతం నష్టం వాటిల్లుతున్న ఈ తరుణంలో, తన భవిష్యత్ ప్రణాళికలను ఆయన ధైర్యంగా ప్రకటించారు. "నేను సర్వస్వం కోల్పోయిన వ్యక్తిగా మాట్లాడటం లేదు. నా దగ్గర మిగిలిన చివరి రూ.6.5 కోట్లు కూడా ఆమోదించిన ప్లాన్ ప్రకారమే చెల్లించాల్సి ఉంటుంది. నాకు ఒక చిన్న ఇల్లు ఉంది, దానిని అద్దెకిచ్చి వచ్చే ఆదాయంతోనే నా ఖర్చులు వెళ్లదీస్తున్నాను. నాకేమీ పశ్చాత్తాపం లేదు. నేను మళ్లీ సంపాదిస్తాను. నేను ఒక మార్గదర్శకుడిని. కొత్త విషయాలను ఎలా ప్రారంభించాలో నాకు తెలుసు, ఆ పని కొనసాగిస్తాను" అని 75 ఏళ్ల సుభాష్ చంద్ర తన వీడియో సందేశంలో వివరించారు. ఎస్సెల్ గ్రూప్ ఛైర్మన్‌గా మీడియా నుంచి మౌలిక సదుపాయాలు, అమ్యూజ్‌మెంట్ పార్కుల వరకు ఆయన వ్యాపార సామ్రాజ్యం విస్తరించింది. ఇప్పుడు తన తదుపరి ప్రణాళికల గురించి మాట్లాడుతూ, స్విట్జర్లాండ్‌లో కొత్త పని చేయనున్నట్లు తెలిపారు. "ప్రస్తుతం, స్విట్జర్లాండ్‌లో ఇన్వెస్ట్‌మెంట్ రంగంలో పనిచేసే నా స్నేహితులతో కలిసి పనిచేయాలని ఆలోచిస్తున్నాను. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ఒకటి రెండు వారాల్లో వెల్లడిస్తాను. అలాగే, కొన్ని స్టార్టప్‌లను ముందుకు నడిపించేందుకు నా కుటుంబం నుంచి రూ.2-4 కోట్ల వరకు అప్పు తీసుకునే అవకాశం కూడా ఉంది" అని ఆయన పేర్కొన్నారు. ఎన్‌సీఎల్‌టీ ఆమోదించిన ప్రణాళిక ప్రకారం, రుణదాతలు క్లెయిమ్ చేసిన రూ.22,006.57 కోట్లకు బదులుగా కేవలం రూ.6.5 కోట్లు మాత్రమే పంపిణీకి అందుబాటులో ఉంటాయి. ఇది రుణదాతలకు భారీ నష్టాన్ని మిగిల్చినప్పటికీ, సుభాష్ చంద్ర మాత్రం ఆత్మవిశ్వాసంతో కొత్త ప్రయాణానికి సిద్ధమవుతున్నట్లు ప్రకటించడం గమనార్హం.

## గత ప్రభుత్వానికి నరకడం తప్ప నాటే ఆలోచనే రాలేదు: ఏపీ గ్రీన్ కమిటీ చైర్మన్ నాగబాబు

అమరావతి: ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జనసేన ఎమ్మెల్సీ నాగబాబు, గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వానికి చెట్లు నరకడం తప్ప, నాటాలనే ఆలోచన రాలేదని, తమది నరికే సంస్కృతి కాదని, నాటే సంస్కృతి అని స్పష్టం చేశారు. హరితాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరిలోని అరణ్యారామం నందవనంలో నిర్వహించిన 'అశ్వత్థ నారాయణ వివాహం' కార్యక్రమంలో నాగబాబు తన అర్ధాంగి పద్మజతో కలిసి పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం ఆయన దంపతులు రావి-వేప మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, భూమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని గుర్తుచేశారు. అడవుల నరికివేత, విచక్షణారహిత మైనింగ్ వంటి చర్యలతో మనమే భూమాతను గాయపరుస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు తనకు ఒకేరకమైన ఆలోచనలు ఉన్నాయని నాగబాబు తెలిపారు. రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే ఉమ్మడి సంకల్పమే తమను ఒకే వేదికపైకి తెచ్చిందని అన్నారు. భారతీయ సంప్రదాయంలో రావి, వేప చెట్లకు విశిష్ట స్థానం ఉందని, వాటిని కలిపి నాటడం వల్ల జీవవైవిధ్య పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. అనంతరం, రూ.24 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 'అరణ్యారామం' భవన డిజైన్లను నాగబాబు పరిశీలించారు. ఈ భవన నిర్మాణాన్ని 10 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని పీసీసీఎఫ్ చీఫ్ పి.వి. చలపతిరావు ఆయనకు వివరించారు. ఈ నిర్మాణం కోసం తొలగించాల్సి వచ్చిన 73 చెట్లను నరికివేయకుండా, వేరేచోట విజయవంతంగా పునఃప్రతిష్ఠాపన చేయడంపై ఆయన అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ నాగేశ్వరరావు, డీఎఫ్ఓ హిమశైలజ తదితర అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

ఢిల్లీ: బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని, దీని ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే కొద్దిరోజుల్లో వర్షాలు మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో వేగంగా మారుతున్న ఈ వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల వాసులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ వర్షాల తీవ్రత సెప్టెంబర్ 2 వరకు కొనసాగే అవకాశం ఉందని, ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఇక తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, రాజధాని హైదరాబాద్‌లో రానున్న 24 గంటల్లో ఆకాశం దట్టంగా మేఘావృతమై అప్పుడప్పుడు వాన చినుకులు పడే అవకాశం ఉందన్నారు. వర్షాలు, ఈదురుగాలుల సమయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని... చెట్లు, భారీ విద్యుత్ స్తంభాలు, పాత భవనాల కింద నిలబడ వద్దని హెచ్చరించారు. వర్షం కురుస్తున్న సమయాల్లో వాహనదారులు ప్రయాణాల్లో వేగాన్ని తగ్గించి జాగరూకతతో వాహనాలు నడపాలని విపత్తు నిర్వహణ శాఖ కోరింది.

## తెలంగాణలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక టెట్

హైదరాబాద్: తెలంగాణలో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2026 విద్యా సంవత్సరానికి గాను సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఈ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షలను ప్రతిరోజూ మూడు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 9:00 గంటల నుంచి 11:30 వరకు, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి 4:30 వరకు వివిధ సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. సెప్టెంబర్ 8న పేపర్-1, పేపర్-2 (తెలుగు, ఇంగ్లీష్ మీడియం) పరీక్షలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 9వ తేదీన మిగిలిన మాధ్యమాలకు సంబంధించిన పేపర్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ, సంబంధిత పాఠశాలల్లో పనిచేస్తూ, ఇప్పటికీ నిర్దేశిత అర్హత ప్రమాణాలను సాధించని ఉపాధ్యాయుల కోసమే ఈ ప్రత్యేక టెట్‌ను నిర్వహిస్తున్నారు. హాల్ టికెట్లు, ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ schooledu.telangana.gov.in సందర్శించాలని విద్యాశాఖ సూచించింది.

## సర్ పై ఎన్నికల సంఘానికి రేవంత్ రెడ్డి లేఖ

గస్టు 3న సర్వే పూర్తి కాగానే ఓటరు డ్రాఫ్ట్ జాబితా ఆగస్టు 10న ప్రచురించనున్నట్లు అని తెలిపింది

హైదరాబాద్: సర్ ప్రక్రియపై కేంద్రఎన్నికల సంఘానికి సీఎం రేవంత్ రెడ్డి ( శనివారం) లేఖ రాశారు. ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువులు పొడిగించాలని కోరారు. మరో నాలుగు వారాల పాటు ఈ గడువును పెంచాలని కేంద్ర ఎన్నికల సంఘానికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వాటితో పాటు తుది ఓటర్ల జాబితా గడువునూ పెంచాలని కోరారు. 73.39 లక్షల ఓటర్ల ఎంట్రీలు సర్ జాబితాలోకి వెళ్లాయని దీంతో తాత్కాలికంగా వెళ్లిన వారిని సైతం శాశ్వతంగా తరలివెళ్లినట్లు పరిగణించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఓటర్లు నోటీసులకు స్పందించేందుకు ఓటర్లకు సమయం ఇవ్వాలని సూచించారు. ఓటర్ల జాబితాలో అర్హుల ఓట్లు తొలిగిపోకుండా చూడాల్సిన అవకాశం ఉందని ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. కాగా రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువును ఇదివరకే కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. ఎస్ఐఆర్ ప్రక్రియను ఆగస్టు మూడు వరకూ పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఆగస్టు 3న సర్వే పూర్తి కాగానే ఓటరు డ్రాఫ్ట్ జాబితా ఆగస్టు 10న ప్రచురించనున్నట్లు అని తెలిపింది. అభ్యంతరాల స్వీకరణ ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకూ గడువుగా పేర్కొంది. చివరగా అక్టోబర్ 12న తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించించనుంది. ఈ నేపథ్యంలో మరోసారి గడువు పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం.. రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' అమలు: సీఎం చంద్రబాబు

అమరావతి: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఒక పటిష్ఠమైన వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 'సంజీవని' కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేడు అరకులోయ మండలం గన్నెలలో ఆయన పర్యటించి, పలు 'ఆరోగ్య రథాల'ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లోని ప్రజల ముంగిటకే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కొండ ప్రాంతాల్లోని ప్రజలు వైద్యం కోసం కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించాల్సిన దుస్థితి ఉండకూడదన్నదే తన సంకల్పమని ఉద్ఘాటించారు. ఈ సమస్యను అధిగమించేందుకే 'సంజీవని' కార్యక్రమాన్ని రూపొందించామని, దీనిని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికీ నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని వివరించారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సేవలతో పాటు కనెక్టివిటీకి కూడా తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యను పరిష్కరించేందుకు సెల్ టవర్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. తంలోనే అల్లూరి సీతారామరాజు ఈ ప్రాంత గిరిజనులకు ఆయుర్వేద వైద్యం అందించారని గుర్తుచేశారు. ఆ మహనీయుడిని నిత్యం స్మరించుకునేందుకే భోగాపురంలో కొత్తగా నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయానికి 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' అని నామకరణం చేసినట్లు వెల్లడించారు. గిరిజన బిడ్డలు థింసా నృత్యంతో గిన్నీస్ వరల్డ్ రికార్డు సృష్టించడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## తెలుగు భాష, లిపిని భావితరాలకు సజీవంగా అందించాలి

అమరావతి: 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని శ్రీకృష్ణదేవరాయలు కీర్తించిన మన తెలుగు భాష గొప్పదనాన్ని భావితరాలకు సజీవంగా అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మాటల్లోనే కాదు, అక్షరాల్లోనూ తెలుగు భాష వైభవం తరతరాలకు నిలవాలని ఆయన ఆకాంక్షించారు. నేటి డిజిటల్ యుగంలో పిల్లలకు తెలుగు చదవడం, రాయడంపై ఆసక్తి పెంచాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి తన అభిప్రాయాలను పంచుకున్నారు. చిన్నతనం నుంచే పిల్లల్లో అక్షరంపై మమకారం, భాషపై అభిమానం పెంచితేనే మన తెలుగు లిపి భవిష్యత్తులోనూ వెలుగుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విడుదలైన 'కూల్‌ఫబెట్స్' యాప్‌ను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆటపాటల ద్వారా పిల్లలకు తెలుగుతో పాటు ఇతర భారతీయ భాషలను చదవడం, రాయడం నేర్పించే ఈ యాప్‌ను రూపొందించడం అభినందనీయమని అన్నారు. ఈ యాప్ రూపకర్తలైన కొల్లు రంజిత్, వెంకట్ ఏలేటితో పాటు వారి బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ యాప్‌లో వినియోగించిన సాంకేతికతను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ సహాయంతో పిల్లల చేతిరాతను పరిశీలించి, దాన్ని మెరుగుపరచడానికి అవసరమైన మార్గదర్శకత్వం అందించేలా యాప్‌ను తీర్చిదిద్దడంపై హర్షం వ్యక్తం చేశారు. సాంకేతికత మన భాషను దూరం చేయకూడదని, దానికి మరింత చేరువ చేసే సాధనంగా మారాలని సూచించారు. "మన భాష, మన లిపి, మన సంస్కృతే మన తెలుగు జాతికి అసలైన గుర్తింపు. తేనెలొలికే మన తెలుగు భాష, భావితరాల్లోనూ చిరస్థాయిగా వెలుగొందాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తన పోస్టులో ఆకాంక్షించారు. సాంకేతికతను భాషాభివృద్ధికి వాడుకోవాలన్న ఆయన పిలుపుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## తెలంగాణలో అంగన్‌వాడీ ఉద్యోగాల జాతర.. ఇంటర్ అర్హతతో 15,982 పోస్టుల భర్తీ




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న భారీ సంఖ్యలో పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మొత్తం 15,982 పోస్టులను సెప్టెంబర్ నెలలోగా భర్తీ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఈ నియామకాలు జిల్లా స్థాయిలో జరగనున్నాయి. మొత్తం ఖాళీలలో జోన్-1 పరిధిలో 1,853 టీచర్ పోస్టులు, 7,737 ఆయా పోస్టులు ఉన్నాయి. జోన్-2 పరిధిలో 1,247 టీచర్ పోస్టులు, 5,145 ఆయా పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్మీడియట్ (ఇంటర్) ఉత్తీర్ణులై ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. భ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఇంటర్వ్యూ ద్వారా జరగనుంది. ఎంపికలో భాగంగా అభ్యర్థుల ఇంటర్మీడియట్‌లో సాధించిన మార్కులకు 70 శాతం వెయిటేజీ ఇవ్వనున్నారు. ఇంటర్వ్యూకు 10 శాతం మార్కులు కేటాయించారు. అలాగే, ప్రత్యేక కేటగిరీల కింద వితంతువులకు 5 శాతం, అనాథలకు 10 శాతం, దివ్యాంగులకు 5 శాతం చొప్పున వెయిటేజీ కల్పించనున్నారు. ఈ నియామక ప్రక్రియను వేగవంతం చేసి, సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఈ నిర్ణయంతో వేలాది మంది నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## గత ప్రభుత్వ హయాంలో బలవంతపు మత మార్పిడులు జరిగాయి

అమరావతి: గత ప్రభుత్వ హయాంలో బలవంతపు మత మార్పిడులు జరిగాయని, దేవాలయాల పవిత్రతను దెబ్బతీశారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఓ మాజీ మంత్రి ఇంట్లోనే మత మార్పిడికి ఒత్తిడి జరిగిందని, ఆయన కోడలే ఈ విషయాన్ని బయటపెట్టిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అరకు పర్యటనలో 'సంజీవని' కార్యక్రమంలో చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ఒక మాజీ మంత్రి కోడలు బయటకు వచ్చి, తనను ఇంట్లో మతం మారమని ఒత్తిడి చేస్తే తాను గట్టిగా నిరాకరించానని చెప్పింది. బయట హిందువులుగా చలామణి అవుతూ ఇంట్లో ఇలాంటి పనులు చేశారు. ఇది చాలా తప్పు. విశ్వాసం అనేది వ్యక్తిగతం, కానీ దాన్ని ఇతరులపై బలవంతంగా రుద్దడం దుర్మార్గం" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత పాలనలో జరిగిన కొన్ని ఘటనలను కూడా ఆయన ప్రస్తావించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు జరిగాయని, ఆ పార్టీలో ఉండాలంటే మతమే ఒక కనీస అర్హతగా మార్చే పరిస్థితి తీసుకొచ్చారని చంద్రబాబు ఆరోపించారు. బలవంతపు మత మార్పిడులు మంచి పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. ఇటువంటి చర్యల వల్లే ప్రజలు గత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఇటీవల మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత జోగి రమేశ్ కోడలు మేఘన మీడియా ముందుకు వచ్చి సంచలన ఆరోపణలు చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## నేడు జూబ్లీహిల్స్ కో--ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలు

హైదరాబాద్: జూబ్లీహిల్స్ కో--ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 30న జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్ స్కూల్‌లో పోలింగ్ జరగనుంది. బొల్లినేని రవీంద్రనాథ్, బొల్లినేని శీనయ్య ప్యానెళ్ళు గట్టిగా పోటీ పడుతున్నారు. మొత్తం 4039 ఓట్లు ఉన్న ఈ సొసైటీ ఆసియాలోనే బెస్ట్ ఎలైట్ సొసైటీగా పేరొందింది. 1160 ఎకరాల విస్తీర్ణంలో ఈ కాలనీ ఉండగా 80 శాతం నివాసితులు కోటీశ్వరులుగా నమోదై ఉన్నారు. ఈ ఎన్నికల్లో పలువురు సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, వీవీఐపీలు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపార దిగ్గజాలు ఓటు హక్కు వినియోగించుకోనున్నాయి. ఓటు హక్కు కలిగిన వారిలో సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సినీ హీరోలు చిరంజీవి, నాగార్జున, మహేష్‌బాబు, అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్ పాటు నిర్మాత నాగవంశీ, ఏషియన్ మూవీస్ సునీల్ నారంగ్, జస్టిస్ చలమేశ్వర్, జ్యువెలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ కౌశిక్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, హెటిరో డ్రగ్స్ పార్థసారథి రెడ్డి, ఎంఎస్ఎన్ ఫార్మా అధినేతి, దివీస్ ల్యాబ్స్ అధినేతతో, ప్రముఖ బిల్డర్లు డీఎస్ఆర్, జీవీపీఆర్, కేఎన్ఆర్‌లతో పాటు తాజా మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు ప్రముఖ వ్యాపారులు, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ఓటు హక్కు కలిగి ఉన్నారు. 4039 మంది ఓటర్లలో 1656 మంది వీవీఐపీలు ఉన్నారు. ఇందులో 95 మంది మల్టీ మిలీయనర్లు ఉండగా 68 మంది భారతదేశ టాప్ 100 ధనవంతుల్లో ఉన్నవారు ఉన్నారు. ఈ ఎన్నికలు అత్యంత ఖరీదైనవిగా భావిస్తున్నారు.

## అమరావతిలో 2,500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ: కొల్లు రవీంద్ర



ప్రపంచంలో ఏ క్రీడా పోటీలు జరిగినా ఏపీ నుంచి ఒక్కరైనా ప్రాతినిధ్యం వహించాలనేది ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి ఆంధ్రప్రదేశ్‌ను క్రీడారంగంలో ప్రపంచ స్థాయిలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం భారీ ప్రణాళికలు రచిస్తోంది. తిరుపతిలో జరిగిన అంతర్జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు సభలో పాల్గొన్న మంత్రులు కొల్లు రవీంద్ర, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి... రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తీసుకోబోతున్న కీలక నిర్ణయాలను వెల్లడించారు. భారతదేశానికే ఆదర్శంగా రాజధాని అమరావతిలో 2,500 ఎకరాల విస్తీర్ణంలో భారీ 'స్పోర్ట్స్ సిటీ'తో పాటు 'స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు కొల్లు రవీంద్ర తెలిపారు. క్రీడలను క్షేత్రస్థాయిలో ప్రోత్సహించడానికి పీవీ సింధు, పుల్లెల గోపీచంద్, కిదాంబి శ్రీకాంత్ వంటి ప్రముఖ క్రీడాకారుల అకాడమీలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించిందని పేర్కొన్నారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు గ్రామీణ ప్రతిభను వెలికితీసేందుకు 6 ప్రత్యేక అకాడమీలను ప్రారంభించామని, ప్రపంచంలో ఏ క్రీడా పోటీలు జరిగినా ఏపీ నుంచి కనీసం ఒక్కరైనా ప్రాతినిధ్యం వహించాలనేది ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విశాఖలో ప్రధాని మోదీ సమక్షంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 5 లక్షల మంది పాల్గొని రికార్డు సృష్టించారని గుర్తు చేస్తూ, రాష్ట్రాన్ని 'హెల్దీ, వెల్దీ అండ్ హ్యాపీ స్టేట్'గా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాబోయే 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని క్రీడా మౌలిక వసతుల కల్పనకు రాష్ట్రాన్ని వైజాగ్, అమరావతి, తిరుపతిగా 3 జోన్లుగా విభజించినట్లు తెలిపారు. క్రీడా పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు నెల్లూరు పరిసర ప్రాంతాల్లో 1,000 ఎకరాల్లో 'స్పోర్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్' ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే తిరుపతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు నిర్మిస్తున్నామని, మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు సీఎస్ఆర్ నిధులతో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానాలను అభివృద్ధి చేసి గ్రామీణ యువతకు క్రీడా సదుపాయాలు మెరుగుపరచనున్నట్లు వివరించారు.

## ఘట్టమ్మ ఆలయం వద్ద భక్తులపై వేధింపులు: కఠిన చర్యలకు, పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్..



ములుగు/ ఆగస్టు 29(ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్):ప్రసిద్ధ ఘట్టమ్మ ఆలయ ప్రాంగణంలో భక్తుల భక్తిని ఆసరాగా చేసుకుని సాగుతున్న అడ్డగోలు దోపిడీ, వ్యాపారుల దురుసు ప్రవర్తనపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. కొబ్బరికాయను ఏకంగా ?50కి విక్రయించడం, మేకలు మరియు కోళ్ల కోతకు అదనపు రుసుములు వసూలు చేయడం, ఆన్‌లైన్ చెల్లింపుల (ఫోన్ పే) సౌకర్యం లేకపోవడమే కాకుండా ప్రశ్నించిన భక్తులపై అనాగరికంగా ప్రవర్తించడం పట్ల సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ అక్రమాలు, దౌర్జన్యాలపై దేవాదాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, భక్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యాపారులు, సంబంధిత సిబ్బందిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండేందుకు ఆలయ పరిసరాల్లో నిరంతరం పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. అధికారిక ధరల పట్టికలను స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయడంతో పాటు, భక్తులకు నష్టం కలిగించే వారి లైసెన్సులను రద్దు చేసేలా దేవాదాయ శాఖ కఠిన నిబంధనలు అమలు చేయాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలి

- రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులు పాటించాలి

- మల్లంపల్లి రైతు వేదికలో రైతులు--శాస్త్రవేత్తల ముఖాముఖి



ఆగస్టు 29(ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్)జెడి మల్లంపల్లి: ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల సాగు,సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం,ములుగు శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. విశ్వతేజ సూచించారు.మల్లంపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ,ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతులు--శాస్త్రవేత్తల ముఖాముఖి" కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు పలు సూచనలు



చేశారు.వరి,పత్తి, మిరప,మొక్కజొన్న తదితర పంటల్లో తీసుకోవాల్సిన సాగు, సస్యరక్షణ చర్యలను వివరించారు. పురుగు మందుల వినియోగాన్ని తగ్గించి వేప ఆధారిత ఉత్పత్తులు,జిగురు అట్టలు,లింగాకర్షక బుట్టలను వినియోగించాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తక్కువగా ఉన్న రైతులు వరికి బదులుగా జొన్న, పెసర, బొబ్బెర వంటి తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని తెలిపారు.వ్యవసాయ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ మండలంలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని, మొబైల్ యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం రైతులు అడిగిన పంటల సాగు, సస్యరక్షణకు సంబంధించిన సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు.కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ కొంగరి పైడి,బిలావత్ మల్లిక,వార్డు సభ్యులు జింక వేణు,ఎం.డి. అంకుష్,సోన్‌రెడ్డి దిలీప్,చిట్టిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,ఏఈఓ జ్యోతిరాణి,రైతులు జగ్గరం,ఇమ్మడి ప్రవీణ్,గొర్రె మహేందర్,మల్లారెడ్డి,కిరణ్,అరుణ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ వెలుగులు - 630 కేంద్రాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు

- చిన్నారుల భవిష్యత్తుకు మెరుగైన వసతులే లక్ష్యం: ఎస్ఈ బి. బిక్షపతి



,ములుగు/ఆగస్టు 29 (ఆర్.టి.ఐ ఎక్స్ప్రెస్ న్యూస్) : చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఎన్పీడీసీఎల్ ప్రత్యేక చర్యలు చేపడుతోందని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు. సర్కిల్ పరిధిలోని మొత్తం 630 అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందించినట్లు వెల్లడించారు.విద్యుత్ సౌకర్యంతో కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు, ఇతర విద్యుత్ పరికరాలను వినియోగించుకునే అవకాశం ఏర్పడిందన్నారు. దీంతో చిన్నారులకు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్య, ఆటలు, అభ్యసన కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు.అంగన్‌వాడీ కార్యకర్తలు పోషకాహారం తయారీ, తాగునీరు, పరిశుభ్రత, ఆరోగ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు విద్యుత్ సౌకర్యం దోహదపడుతుందని ఎస్ఈ పేర్కొన్నారు. చిన్నారుల సంక్షేమం, విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి విద్యుత్ సౌకర్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## : ఏటూరు నాగారంలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం -- అమరులకు ఘన నివాళులు




ఏటూరు నాగారం, ఆగస్టు 29(ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్): ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏటూరు నాగారంలో నిర్వహించిన సన్నాహక సమావేశం ఘనంగా జరిగింది. పార్టీ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.సమావేశానికి ముందు తెలంగాణ ఉద్యమ అమరవీరులు, దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి గారి చిత్రపటానికి బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి వారి సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని, రాబోయే పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి కార్యకర్త చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ సన్నాహక సమావేశంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు మరియు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా తీర్చిదిద్దాలి

- కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



ఆగస్టు 29 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్),ములుగు ప్రతినిధి : ప్రణాళికాబద్ధమైన బోధనతో విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సూచించారు. విద్యార్థినులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తూ భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని తెలిపారు.శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల



బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలోని నిఘా కెమెరాల పనితీరును, విద్యార్థినులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి బోధన తీరును పరిశీలించారు.జూనియర్ కళాశాల విద్యార్థినులకు నిర్వహిస్తున్న యూనిట్ పరీక్షలను పరిశీలించిన కలెక్టర్, పరీక్షల నిర్వహణపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినుల విద్యా ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.విద్యార్థినులకు నిర్ణీత ఆహార పట్టిక ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. శనివారం మెనూ ప్రకారం అందించాల్సిన భోజన పదార్థాలను పరిశీలించి, భోజనం తయారీలో నాణ్యత, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, వారి విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వాతి, రికార్డు అసిస్టెంట్ రాజు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సంక్షేమానికి ఈత మొక్కలు

- భవిష్యత్‌లో గీత కార్మికులకు జీవనోపాధికి ఆసరా

- ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు



ఆగస్టు 29 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్),ఏటూరునాగారం: గీత కార్మికుల ఆర్థికాభివృద్ధి, సంక్షేమానికి చేయూత అందించాలనే లక్ష్యంతో అటవీ శాఖ,డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈత మొక్కలను నాటారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు హాజరై అటవీ శాఖ



అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ఈత మొక్కలు నాటడం అభినందనీయమన్నారు.భవిష్యత్తులో ఈ మొక్కలు గీత కార్మికులకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. నాటిన మొక్కలను సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణతో పాటు గీత కార్మికుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు.కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్‌రావు, ఎం.డి. వలీబాబా, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్‌గౌడ్, సప్పిడి రాంనర్సయ్య, తురం పద్మ, ఉపసర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, కార్యదర్శి జనార్ధన్, కన్నబోయిన రాజు యాదవ్, గౌడ సంఘం నాయకులు సప్పిడి రామ్, కొండల్, రఘు, మొగిలి, పాలకుర్తి విజయ్, తాళ్లపెల్లి మోహన్, మెరుపు వెంకటేశ్వర్లు, సది, కొండాయి చిన్ని, అటవీ శాఖ అధికారులు, గౌడ సంఘం నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం మదర్ థెరిస్సా పొదుపు సమితిపై ఆరోపణలు సరికాదు

వాస్తవాలు మా వద్ద ఉన్నాయి.. మీడియా సమావేశంలో సమితి నిర్వాహకుల స్పష్టీకరణ



మంథని, 29 ఆగస్టు (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) : మదర్ థెరిస్సా పొదుపు సమితిపై నామని హరికృష్ణ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని సమితి లోడీ సంస్థ మంథని డివిజన్ కోఆర్డినేటర్ మేకల మల్లేశం అన్నారు. శనివారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు ఆర్థికంగా చేయూత అందించాలనే ఉద్దేశంతో 2001 నవంబర్ 1న సమితిని ప్రారంభించామని, అప్పటి నుంచి సంస్థ అభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతోందని తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా సమితిపై ఆరోపణలు చేస్తూ పత్రికల్లో ప్రచారం చేయడం తమను తీవ్రంగా బాధించిందన్నారు. సంస్థకు సంబంధించిన లెక్కలు, వాస్తవాలను మీడియా ముందు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. సమితి అధ్యక్షురాలు మాదేశి పద్మ మాట్లాడుతూ.. 2001లో ప్రారంభమైన సమితి 26 సంవత్సరాలుగా కొనసాగుతోందని తెలిపారు. సంస్థకు సంబంధించిన అన్ని లెక్కలు, వివరాలు తమ వద్ద ఉన్నాయని, వాటిని మీడియా ముందు వెల్లడించామని చెప్పారు. నిరాధార ఆరోపణలతో సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడం సరికాదన్నారు. సమితి కోశాధికారి నామని సుగుణ మాట్లాడుతూ.. సమితి అభివృద్ధి చెందడాన్ని ఓర్వలేకనే నామని హరికృష్ణ తమపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రూపాయితో ప్రారంభమైన సమితి నేడు ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. నోబెల్ బహుమతి గ్రహీత మదర్ తెరిసా ఆశయాలను, మహిళల మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. సమితిపై తప్పుడు ఆరోపణలు చేసిన అంశాన్ని సంబంధిత శాఖల అధికారులు సమగ్రంగా పరిశీలించి, వాస్తవాలను నిర్ధారించి తగిన చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. సంస్థకు సంబంధించిన వాస్తవాలను ప్రజలకు తెలియజేయడానికే విలేకరుల సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సమితి డైరెక్టర్లు ఎలగందుల సరిత, పుల్లె లక్ష్మి, పుల్లె రాజేశ్వరి, తాత యాదమ్మ, ముప్పిడి మల్లేశ్వరి, ఎర్ర రాజేశ్వరి, మైదం శారద తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యం

సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం



అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు 29( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని గుట్టగూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన లబ్ధిదారులు కాకా శ్రీదేవి--రమేష్ దంపతుల నూతన గృహాన్ని స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మామిడి తోరణాలు, బంతిపూలతో అందంగా అలంకరించిన నూతన గృహంలో కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గుట్టగూడెం గ్రామంతో పాటు మూకమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కనితి చిన్న వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షులుఅనంతుల సత్యనారాయణ, గ్రామ పెద్దసవలంసత్యనారాయణ, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పత్రికలో ప్రచురించేందుకు
ఆకట్టుకునే హెడ్డింగ్‌తో వార్తను చక్కగా రూపొందించాను.

## జిసిసి హమాలీల నూతన వేతన ఒప్పందం వెంటనే చేయాలి

రూ.29 నుంచి రూ.40కు ఎగుమతి, దిగుమతి రేట్లు పెంచాలి: సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్




అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు 29 ( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా చౌక ధరల దుకాణాలతో పాటు హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను చేరవేయడంలో జిసిసి హమాలీలు కీలక పాత్ర పోషిస్తున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు.శనివారం దమ్మపేటలోని జిసిసి కార్యాలయంలో జిసిసి హమాలీల సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ జిసిసి హమాలీల ఎగుమతి, దిగుమతి రేట్లకు సంబంధించిన గత వేతన ఒప్పందం గత ఏడాది డిసెంబర్‌తో ముగిసిందన్నారు. అనంతరం జనవరిలో సివిల్ సప్లైస్ అధికారులు, సంబంధిత మంత్రి, హమాలి యూనియన్ నాయకులతో చర్చించి నూతన వేతన ఒప్పందం చేయాల్సి ఉన్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటివరకు కొత్త ఒప్పందం జరగలేదని ఆరోపించారు.నూతన వేతన ఒప్పందం చేయాలని పలుమార్లు సివిల్ సప్లైస్ అధికారులకు, సంబంధిత మంత్రులకు వినతిపత్రాలు సమర్పించామని తెలిపారు. అలాగే కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి నిరసనలు కూడా తెలిపినట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో హమాలీల ఎగుమతి, దిగుమతి రేట్లను ప్రస్తుతం ఉన్న రూ.29 నుంచి రూ.40కు పెంచి నూతన ఒప్పందం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ఐదు వేతన ఒప్పందాల్లో ప్రభుత్వ అధికారులు అంగీకరించిన ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను జిసిసి హమాలీలకు వర్తింపజేసి అమలు చేయాలని కోరారు.హమాలీల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి నూతన వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, హమాలి యూనియన్ నాయకులు భోగ్యం సత్యం, నరసయ్య, వీర్రాజు, వెంకట్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

సాయి స్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల ఓరియంటేషన్ డేలో ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 29 ( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల,ఆత్మవిశ్వాసంతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్నిఅందిపుచ్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ అన్నారు.సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలోని సాయి స్ఫూర్తి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో శనివారం నిర్వహించినఓరియంటేషన్ ప్రోగ్రామ్--2026 కార్యక్రమానికి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు



డా. మట్టా దయానంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులు విద్యకు మాత్రమే పరిమితం కాకుండా నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ, పట్టుదల,ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత విజయాలనుసాధించవచ్చనిపేర్కొన్నారు.విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలనునెరవేర్చడంతో పాటు సమాజానికి ఉపయోగపడే నిపుణులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను కూడా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలనుసద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలనునిర్దేశించుకోవాలని సూచించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకునిసమాజానికిఉపయోగపడేబాధ్యతాయుత పౌరులుగా ఎదగాలనిఆకాంక్షించారు.అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తుకు కీలకమని అన్నారు. విద్యార్థులు తమ ప్రతిభనునిరూపించుకునేందుకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఐ
* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
తెలుగుదిన/మాసపత్రిక
RTI EXPRESS ఎక్స్ ప్రెస్


## పుట్టింటి నుంచి మెట్టినింటికి తిరుగు ప్రయాణం.. అక్కాచెల్లెళ్లకు తప్పని తిప్పలు




కరీంనగర్ జిల్లా ఆగస్టు 29 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్: పండుగ సందర్భంగా పుట్టింటికి వచ్చిన అక్కాచెల్లెళు తిరిగి మెట్టినింటికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శంకరపట్నం మండలం కేశవపట్నం బస్టాండ్‌లో బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షిస్తూ ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.పండుగ అనంతరం స్వగ్రామాల నుంచి తిరుగు ప్రయాణం కావడంతో బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ పెరిగింది.అయితే అందుకు అనుగుణంగా బస్సుల సంఖ్య లేకపోవడంతో బస్సుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. ప్రజా పాలనకు పెద్దపీట

**గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



అశ్వారావుపేట ఆర్సి / ఆగస్టు 29 ( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రజా పాలనకు పెద్దపీట వేస్తున్నామని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.దమ్మపేట మండలం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్యే కలుసుకుని వారి సమస్యలను స్వయంగా విన్నారు. ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో ఎన్నికైన సర్పంచులు,ఉపసర్పంచులు,ఇతరప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామస్థాయిలోనే ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సేవలు అందించాలని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, మిగిలిన సమయాన్ని పూర్తిగా గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం వినియోగించాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కృషి చేయాలని తెలిపారు.ప్రజలకు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్‌లో అశ్వారావుపేటకు ప్రథమ స్థానం

**జాతీయ స్థాయికి ఎంపికైన ఆసుపాక క్రీడాకారులకు ఎమ్మెల్యే జారె ఘన సన్మానం**



అశ్వారావుపేట ఆర్సి / ఆగస్టు 29 ( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే లక్ష్యంతో నిర్వహించిన 18వ ఈషా గ్రామోత్సవం, గ్రామీణ క్రీడా ప్రోత్సాహ వేదిక ఆధ్వర్యంలోని రూరల్ ప్రీమియర్ లీగ్--2026లో అశ్వారావుపేట నియోజకవర్గం సత్తా చాటింది. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామానికి చెందిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ విజయంతో వారు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో



అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జాతీయ స్థాయికి ఎంపికైన ఆసుపాక గ్రామ క్రీడాకారులను అభినందించి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచినియోజకవర్గానికిమంచిపేరుతీసుకువచ్చిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన ప్రోత్సాహం, అవకాశాలు లభిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థాయికి ఎదగగలరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడాకారుల ప్రతిభనుప్రోత్సహించేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా అశ్వారావుపేట నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.గ్రామీణ యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. ఆసుపాక క్రీడాకారులు సాధించిన ఈ విజయం నియోజకవర్గంలోని ఇతర గ్రామాల యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.అదేవిధంగా యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా క్రీడల వైపు దృష్టి సారించాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా దామెర రమేష్ నియామకం

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రమేష్ చేసిన సేవలు

అభినందనీయం: ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 29( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా దామెర రమేష్ నియమితులైనట్లు సత్తుపల్లిశాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు ఆమె పేర్కొన్నారు.దామెర రమేష్ 1985 నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కొనసాగుతూ పార్టీ బలోపేతానికి అనేక విధాలుగా సేవలందించారని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం పలు ఉద్యమాలు, పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారని పేర్కొన్నారు. మాజీ ప్రధానమంత్రులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ మరణించిన సమయంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో కార్యకర్తలను సమన్వయం చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సేవలందించారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ విజయానికి, పార్టీ కార్యక్రమాల విస్తరణకు దామెర రమేష్ చేసిన కృషి అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శిగా ఆయన మరింత బాధ్యతాయుతంగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.నాయకులకు రమేష్ కృతజ్ఞతలుజిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా తననునియమించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణలకు దామెర రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.1985లో సత్తుపల్లిలో భారత జాతీయ విద్యార్థి సంఘం (ఎన్ఎస్‌యూఐ) ఏర్పాటులో తాను కీలకంగా పనిచేశానని ఆయన తెలిపారు. 1992లో ఖమ్మం జిల్లాలో రెండవ రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సత్తుపల్లిలో ఏర్పాటు చేయడంలో కూడా తన వంతు కృషి చేశానని పేర్కొన్నారు. అప్పటి నుంచి అనేక మంది కాంగ్రెస్ నాయకులతో కలిసి పార్టీ కార్యకర్తగా తన సేవలను కొనసాగిస్తున్నానని తెలిపారు.జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా తనపై అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని దామెర రమేష్ తెలిపారు.

## ఘనపూర్ మండలంలోనీ పలు గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, వీవో సంఘం భవనాలకు శంకుస్థాపన

**ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం -- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




భూపాలపల్లి నియోజకవర్గ ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి ఆగస్టు 29భూపాలపల్లి నియోజకవర్గంలోని ఘనపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంతో పాటు మహిళా వీవో సంఘం భవన నిర్మాణ పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే శ్రీ గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరైనారు అనంతరం గ్రామపంచాయతీ లు చెల్పూర్, గొల్లపల్లి; ధర్మారావుపేటలో బసరాజ్‌పల్లి, పరశురాంపల్లి, ధర్మారావుపేట, వెంకటేశ్వర్లపల్లి, నగరంపల్లి; సీతారాంపూర్‌లో కొండాపూర్, సీతారాంపూర్, అప్పాయిపల్లి; ఘనపూర్‌లో ఘనపూర్, బురకాయలగూడెం; గాంధీనగర్‌లో గాంధీనగర్, మైలారం, లక్ష్మారెడ్డిపల్లి)లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే గారు పంపిణీ చేశారు.అలాగే వెంకటేశ్వర్లపల్లి, అప్పాయిపల్లి గ్రామాల్లో వీవో సంఘం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.గత పాలనలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వని పరిస్థితి ఉండేదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హత ఉన్న ప్రతి



ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటోందన్నారు. భూ సర్వే, రేషన్ కార్డులు తదితర కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.మహిళా సంఘాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా వీవో సంఘాల భవన నిర్మాణాలతో పాటు వడ్డీ లేని రుణాలు, ఆర్థిక సహకారం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు, గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రేషన్ కార్డు లబ్ధిదారులు, మహిళా సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంమండలం గోధుర్ గ్రామంలో నానో ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణ

గోధుర్ ఆగస్టు29 (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోధుర్



గ్రామంలో వివరాలు ఇలా ఉన్నాయి గోధుర్ గ్రామంలో ఏటిఎంఏ ఆధ్వర్యంలో నానో ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా ఏటిఎంఏ డిపిడి సుధాకర్ నానో ఎరువుల వినియోగం వాటి ప్రయోజనాలు మొతాదు మరియు పిచికారీ విధానం తో పాటు నేల ఆరోగ్య నిర్వహణ లో సిఫారసు చేసిన ఎరువుల మొతాదులను పాటించడం సమతుల్య ఎరువుల వినియోగం వంటి అంశాలపై రైతులకు వివరించారు మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ రైతులకు ఎఫ్ఎఫ్ఎస్ యాప్




వినియోగం యూరియా బుకింగ్ విధానం సన్న రకాల వరి విత్తనాల ఆన్ లైన్ నమోదు మరియు ఎల్ నినో పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం లో కోరుట్ల ఏటిఎంఏ చైర్మన్ వాకిటి భూమారెడ్డి సర్పంచ్ బండిరాజేష్ ఉపసర్పంచ్ ఓంకార్ లక్ష్మన్ ఏఈవో సాగర్ వినోద్ మరియు రైతులు పాల్గొన్నారు

# విద్యార్థులు సరైన మార్గంలో పయనిస్తూ తమ లక్ష్యాలను సాధించాలి.

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఆగష్టు 29 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా స్వీకరించి, సరైన మార్గంలో పయనిస్తూ తమ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడి పేటలో గల కేంద్రీయ విద్యాలయంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలకు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంతో పోల్చితే కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల సంఖ్య దాదాపు రెట్టింపు కావడం సంతోషంగా ఉందని, ప్రస్తుతం 600 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. వివిధ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక నేపథ్యాలకు చెందిన విద్యార్థులు ఒకే






వేదికపై కలిసి చదువుకోవడం, పరస్పరం నేర్చుకోవడం వల్ల వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పాఠ్యాంశాలతో పాటు క్రీడలు, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థులలో సమగ్ర వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పాఠశాల జీవితం భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసే వేదిక అని తెలిపారు. జీవితంలో లక్ష్యాలను సాధించడం కొరకు సరైన మార్గంలో పయనించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. విద్యతో పాటు సంగీతం, నృత్యం, క్రీడలు, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వివిధ రంగాలలో పాల్గొనడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వం రూపుదిద్దుకుంటుందని తెలిపారు.

**విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి.**

**మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.**

ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాలలో చిన్న వయసు నుంచే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం అభినందనీయమని, జీవితంలోని ప్రతి రంగంలోనూ నాయకత్వ లక్షణాలు అవసరమని తెలిపారు. 5--6 సంవత్సరాల వయసు నుండి పిల్లలలో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, క్రమశిక్షణ, బాధ్యతాయుత భావనలను పెంపొందించాలని తెలిపారు. కేంద్ర విద్యాలయాల విధానం దేశవ్యాప్తంగా విద్యార్థులకు బహుభాషా, బహుసాంస్కృతిక, బహుప్రాంతీయ వాతావరణాన్ని కల్పిస్తుందని, కుల, మత, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, సహాయక వాతావరణాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య కేవలం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకూడదని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబంతో పాటు గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా, దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను మంచి విద్యాసంస్థలలో చదివిస్తున్నారని, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో బీఆర్ఎస్ సమరశంఖం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై సెప్టెంబర్ 1 నుంచి నిరసనలు

**పార్టీ ఆదేశాల మేరకే ప్రతి కార్యకర్త పనిచేయాలి:**

**మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు...**

**ఆరు గ్యారంటీల కార్డులు ఇప్పుడు ఎక్కడ పెట్టుకోవాలి?: ఉప్పల వెంకటరమణ**




అశ్వారావుపేట ఆర్సి / ఆగస్టు 29 ( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలను అమలు చేయడంలోవిఫలమైందని ఆరోపిస్తూ భవిష్యత్ కార్యాచరణకు బీఆర్ఎస్ శ్రేణులుసిద్ధమవుతున్నాయి. ఈమేరకుఅశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం శనివారం దమ్మపేట మండల కేంద్రంలోని




వినాయక ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర నాయకుడు, నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఇన్‌చార్జి ఉప్పల వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు భవిష్యత్ కార్యాచరణపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన నాలుగు వందల ఇరవై హామీలు, ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ ఒకటి నుంచి ఎనిమిదో తేదీ వరకు నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో వర్గపోరును సహించేది లేదని, అధిష్ఠానం ఆదేశాలను ధిక్కరించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు మరో రెండేళ్ల సమయం ఉన్నప్పటికీ ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని, కార్యకర్తలు ఎల్లప్పుడూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని మండలాలకు కేంద్ర లైటింగ్ పనులు పూర్తయ్యాయని మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ ఎవరికి ఏ బాధ్యత అప్పగించినా వారి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని సూచించారు.ఉప్పల వెంకటరమణ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు కార్డు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు చేస్తామని చెప్పిన మంత్రి భట్టి విక్రమార్క ఇప్పుడు ఆ కార్డును ప్రజలు ఎక్కడ పెట్టుకోవాలో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు కొనసాగుతున్నాయన్న వ్యాఖ్యలు ఆ పార్టీ ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి వ్యవహారశైలి కారణంగా విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు కేంద్రం నుంచి వచ్చే నిధులు సైతం వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని ఆరోపించారు.నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ వర్గానికి ఎంత బాకీ ఉందో తెలియజేస్తూ నాలుగు వందల ఇరవై అడుగుల భారీ ఫ్లెక్సీతో ప్రదర్శన నిర్వహిస్తామని ఉప్పల వెంకటరమణ తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని బలహీనపరిచేలా ఎవరైనా వ్యవహరిస్తే పార్టీ పరంగా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మండలాల మాజీ అధ్యక్షులు, మండల నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీఐ ఎక్స్ ప్రెస్
* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
తెలుగుదిన/మాసపత్రిక
RTI EXPRESS ఎక్స్ ప్రెస్


# ప్రజా ఆరోగ్యం సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు.

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

విద్య, వైద్య రంగాల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అనేక చర్యలు చేపడుతుంది.

- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఆగష్టు 29 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) ప్రజా ఆరోగ్యం, సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ప్రతిమ ఆసుపత్రి యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, లక్షెట్టిపేట మండల



తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లక్షెట్టిపేట మండల కేంద్రం నుండి అత్యవసర వైద్య సేవల నిమిత్తం వెంటిలేటర్ సౌకర్యం కలిగిన అంబులెన్స్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సామాజిక ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన వైద్యులు, సిబ్బంది, వైద్య సేవలను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం అంబులెన్స్ ఏర్పాటు కొరకు కరీంనగర్ లోని ప్రతిమ ఆసుపత్రి యాజమాన్యం రామచందర్ రావు వాహనాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అనేక చర్యలు చేపడుతుందని, ఈ క్రమంలో జిల్లాలో చేపట్టిన చర్యలతో మంచిర్యాల జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు రాజీవ్ గాంధీ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలను నిమిత్తం అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.

# సెప్టెంబర్7న ఇబ్రహీంపట్నం ఎస్ జిఎఫ్ మండల స్థాయి క్రీడలు



ఇబ్రహీంపట్నం ఆగస్టు 29(ఆర్టీఐఎక్స్ ప్రెస్ న్యూస్) జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లో వివరాలు ఇలాఉన్నాయి ఇబ్రహీంపట్నం మండలం ఎం ఆర్ సి లో మండల విద్యాధికారి బండారి మధు అధ్యక్షతన మండల క్రీడలు నిర్వహణ గురించి సమావేశం ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా సెప్టెంబర్ 7న అండర్ 14 మరియు అండర్ 17 బాలికలకు కబడ్డీ ఖోఖో వాలీబాల్ సెప్టెంబర్ 8న అండర్ 14 మరియు అండర్ 17 బాలురులకు కబడ్డీ ఖోఖో వాలీబాల్ సెప్టెంబర్ 9న అండర్ 17 బాల బాలికలకు అథ్లెటిక్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అండర్ 14 బాల బాలికలకు 01-01-2013తర్వాత జన్మించిన వారు అర్హులు అని అండర్ 17బాల బాలికలకు తెలిపారు ఈ క్రీడా పోటీలకు జనన ధ్రువీకరణ పత్రం మరియు ఆధార్ కార్డు పత్రాలతో సంబంధిత ప్రధానోపాధ్యాయుల సంతకంతో తీసుకొని రావాలని సూచించారు ఈ క్రీడలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నంలో జరుగుతాయని తెలిపారు మిగతా సందేహాల గూర్చి పీడి అనిత మండల కన్వీనర్ 8919053309మరియు పీడి రాజు 9441183035 లను సంప్రదించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పిడి మరియు పిఈటిలు రవి అనూష ముత్యం గౌడ్ పాల్గొన్నారు

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి.

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఆగష్టు 29 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఎఈఆర్ఓ లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్,అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎఈఆర్ఓ లకు అవసరమైన శిక్షణ అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. 394 నోటీసుల హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి పరిష్కారానికి చర్యలు- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్. జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి 1 లక్ష 70 వేల 967 నోటీసుల జనరేట్ చేయబడి 32 వేల 183 నోటీసులు జారీ



చేసి యాప్ లో వివరాలు నవీకరించడం జరిగిందని తెలిపారు. 394 నోటీసుల హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలనాథుని దర్శించుకున్న మాజీ జెడ్పిటిసి సభ్యులు కృష్ణప్రసాద్ యాదవ్ ,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు తేజారెడ్డి



చిన్నంబావి ఆగస్టు 29( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ )న్యూస్-:శ్రావణ మాసంలోని పవిత్ర శ్రావణ శనివారం సందర్భంగా వనపర్తి పట్టణ శివారులో వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామివారిని మాజీ జెడ్పిటిసి సభ్యులు కృష్ణప్రసాద్ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. శ్రీ తిరుమలనాథ స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుందాం.

# ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల నాగభూషణం పదవి విరమణ



సంగారెడ్డి జిల్లా మునిపల్లి /ఆగస్టు 29 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లోని అంతారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న నాగభూషణం సుదీర్ఘ కాలం పాటు విద్యాబోధనలో విశిష్ట సేవలు అందించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల నాగభూషణం శనివారం ఘనంగా పదవి విరమణ పొందారు. విద్యా శాఖలో సుమారుగా 38 సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా వివిధ హోదాల్లో సేవలు అందించి, వేలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. పాఠశాల సమగ్ర అభివృద్ధికి. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఆయన నిరంతరం శ్రమించారని తోటి ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది. విద్యార్థులు గ్రామస్తులు శాలువ పూలమాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. పదవి విరమణ తర్వాత కూడా ఆయన ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో శేష జీవితాన్ని గడపాలని సహచారులు మరియు ప్రజా ప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భీమ్ సింగ్ మరియు ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంతారం సర్పంచ్ బంగారిగళ్ల పవిత్ర మరియు గ్రామ పెద్దలు అదేవిధంగా నాగభూషణం సొంత గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ హనుమంతు రాజు ఉపసర్పంచ్ మన్నె ప్రేమానంద్ మరియు ప్రశాంత్ పటేల్ జగదీష్ రామకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది

# గోల్ఫ్ టూరిజం హబ్‌గా తెలంగాణ షామీర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో 130 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సు

సోమశిలలో మరో ప్రపంచస్థాయి కోర్సు.. పీపీపీ విధానంలో అభివృద్ధి

పర్యాటకం, క్రీడల ప్రచారానికి కపిల్‌దేవ్ సేవలు వినియోగించుకుంటాం: మంత్రి జూపల్లి



చిన్నంబావి ఆగస్టు 29:(ఆర్టిఐ ఎక్స్ ప్రెస న్యూస్-: తెలంగాణను ప్రపంచస్థాయి గోల్ఫ్ టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఇందులో భాగంగా షామీర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో 130 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తామన్నారు. సోమశిలలో మరో ప్రపంచస్థాయి కోర్సుకృష్ణానది తీరంలో, నల్లమల



అడవులు, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పర్యాటక క్లస్టర్ సోమశిలలో మరో ప్రపంచస్థాయి గోల్ఫ్ కోర్సు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సోమశిలను ప్రత్యేక గోల్ఫ్ టూరిజం గమ్యస్థానంగా అభివృద్ధి చేయడంతో తెలంగాణను గోల్ఫ్ టూరిజం హబ్‌గా మరింత బలోపేతం చేయవచ్చన్నారు. గోల్ఫ్ టూరిజం మౌలిక వసతుల అభివృద్ధిలో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానాన్ని అనుసరించనున్నట్లు తెలిపారు.తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 12వ ఎడిషన్ సందర్భంగా శనివారం గోల్కొండలోని హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. డీపీ వరల్డ్ ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (డీపీ వరల్డ్ పీజీటీఐ), హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ టోర్నీకి ఈవెంట్ పార్ట్‌నర్‌గా తెలంగాణ టూరిజం వ్యవహరిస్తోంది.తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ కేవలం క్రీడా పోటీ మాత్రమే కాదని.. అంతర్జాతీయ గోల్ఫ్‌ను తెలంగాణ పర్యాటక, వారసత్వ సంపదతో అనుసంధానించే వేదిక అని జూపల్లి అన్నారు. గోల్కొండ కోట సమీపంలోని గోల్ఫ్ కోర్సులో ఈ టోర్నీ నిర్వహించడం రాష్ట్ర చరిత్ర, వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసే అవకాశం దక్కిందన్నారు.హైదరాబాద్ నగరానికే తెలంగాణ పర్యాటకం పరిమితం కాదని.. రాష్ట్రంలోని సరస్సులు, అడవులు, గోదావరి, కృష్ణా నదులు, రాజభవనాలు, కోటలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయని చెప్పారు. కపిల్‌దేవ్ సేవలు వినియోగించుకుంటాంతెలంగాణలో పర్యాటకం, క్రీడల ప్రచారం కోసం కపిల్‌దేవ్ సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోందని జూపల్లి తెలిపారు. ఆయన అనుభవం, అంతర్జాతీయ గుర్తింపును రాష్ట్ర పర్యాటక, క్రీడా రంగాల ప్రచారానికి ఉపయోగించుకుంటామని చెప్పారు.టోర్నీ నిర్వహణకు సహకరిస్తున్న డీపీ వరల్డ్ పీజీటీఐ, హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్, ఇతర భాగస్వాములకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణను ప్రపంచస్థాయి గోల్ఫ్ టూరిజం గమ్యస్థానంగా అభివృద్ధి చేసేందుకు ప్రపంచస్థాయి సౌకర్యాల కల్పన కొనసాగిస్తామని చెప్పారు.తెలంగాణ టూరిజం సహకారం అభినందనీయండీపీ వరల్డ్ పీజీటీఐ అధ్యక్షుడు కపిల్‌దేవ్ తెలంగాణ టూరిజం అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. ఈ టోర్నీ ద్వారా తెలంగాణ, హైదరాబాద్‌ను ప్రముఖ గోల్ఫ్ టూరిజం గమ్యస్థానాలుగా ప్రచారం చేయవచ్చన్నారు. హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ అందిస్తున్న వేదికకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రపంచానికి హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ పరిచయంహైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ కెప్టెన్ జస్విందర్ సింగ్ బిర్గి మాట్లాడుతూ.. 12వ తెలంగాణ గోల్కొండ మాస్టర్స్‌కు ఆతిథ్యమివ్వడం ఆనందంగా ఉందన్నారు. ప్రముఖ గోల్ఫర్ల ఆటను హెచ్‌జీఏ సభ్యులు వీక్షించే అవకాశం లభిస్తుందని తెలిపారు. లైవ్ టెలికాస్ట్ ద్వారా హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ ప్రపంచ ప్రేక్షకులకు పరిచయం అవుతుందన్నారు.132 మంది గోల్ఫర్లు.. రూ.కోటి ప్రైజ్‌మనీసెప్టెంబరు 1 నుంచి 4 వరకు జరిగే టోర్నీలో 132 మంది గోల్ఫ్ క్రీడాకారులు పాల్గొననున్నారు. రూ.కోటి ప్రైజ్‌మనీ కోసం పోటీపడనున్నారు. భారత్‌తో పాటు విదేశాలకు చెందిన ప్రముఖ గోల్ఫర్లు పాల్గొంటున్నారు. టోర్నీకి అధికారిక ప్రపంచ గోల్ఫ్ ర్యాంకింగ్ పాయింట్లు లభించనున్నాయి. కార్యక్రమంలో డీపీ వరల్డ్ పీజీటీఐ సీఈఓ అమన్‌దీప్ జోల్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన అంతర్జాతీయ గోల్ఫర్ స్టెపాన్ డానెక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఎల్ ఎన్ నాణ్యమైన అమ లు తోనే విద్యా ప్రమాణాల పెం పు.

## -నారాయణపేట జిల్లా కలెక్టర్ సి. హెచ్. ప్రియాంక.....



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 9 ( ఆర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ )జిల్లా కలెక్టరేట్ సమావేశ మంది రం లో జిల్లా కలెక్టర్ సి. హెచ్. ప్రి యాంక అధ్యక్షతన,జిల్లా విద్యా శాఖాధికారి డా. గోవిందరాజులు సమక్షంలో మండల విద్యాశాఖా ధికారులు (ఎం ఈ ఓస్, పాఠశా ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు లు (సిహెచ్ ఎంఎస్) విద్యాశాఖ అధికారులతో పునాది అక్షరాస్య త సంఖ్యాజ్ఞానం (ఎఫ్ ఎల్ ఎన్) కార్యక్రమాల అమలుపై జిల్లా స్థా యి సమగ్ర సమీక్షా సమావేశం ని ర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ... ఎఫ్ ఎల్ ఎన్ కార్య క్రమాల నాణ్యమైన అమలుతోనే విద్యా ప్రమాణాలను గణనీయం గా పెంపొందించగలమని పేర్కొ న్నారు. పాఠశాలల్లో ఎఫ్ ఎల్ ఎ న్ పర్యవేక్షణ కేవలం గణాంకా లు,సందర్శనల సంఖ్యకే పరిమి తం కాకుండా,విద్యార్థుల అభ్యస న సామర్థ్యాల మెరుగుదలకు దో హదపడే విధంగా నాణ్యమైన అ కడమిక్ పర్యవేక్షణ జరగాలని స్పష్టం చేశారు.బోధన అభ్యసన పరంగా వెనుక బడిన పాఠశాలలను గుర్తించి,వా టికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళి క రూపొందించాలని, ఆయాపాఠ శాలల ఉపాధ్యాయులకునిరంత ర అకడమిక్ మద్దతు అందించా లని కలెక్టర్ ఆదేశించారు.ప్రతిపా ఠశాలను కాన్పిటెంట్ స్కూల్ గా తీర్చిదిద్దే దిశగా అధికారులు స మష్టిగా కృషి చేయాలని సూచిం చారు. ఈ నెలలో అత్యధిక సం ఖ్యలో ఎఫ్ ఎల్ ఎన్ సందర్శన లు పూర్తి చేసిన ఎంఈఓలు, సి హెచ్ఎం లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జెడ్ పి హె చ్ ఎస్ పెద్దకడుమూర్ సి హెచ్ ఎం వెనుకబడిన పాఠశాల ల్లో చేపట్టిన ప్రత్యేక చర్యలు,జడ్.పి. హెచ్.ఎస్ మొగల్ మడక సి హె చ్ఎం సాధించిన100 శాతం వి ద్యార్థుల హాజరు, గ్రామస్థుల స హకారంతో చేపట్టిన కార్యక్రమా లు, అలాగే కొత్తపల్లి ఎం ఈ ఓ సమర్పించిన సమగ్ర విజిట్ ని వేదికలను పరిశీలించి వారి ఉ త్తమ పద్ధతులను కలెక్టర్ అభి నందించారు.ఇటువంటి ఉత్తమ విధానాలను ఇతర పాఠశాలలు, మండలాలు అనుసరించాలని సూచించారు.ప్రతి పాఠశాల లో నిర్వహించిన బేసిస్ లైన్ అసెస్మెంట్ఆధారంగా స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించు కోవాలని తెలిపారు. విద్యార్థుల అభ్యసన స్థాయిలకుఅనుగుణం గా ప్రత్యేక ప్రణాళిక రూపొందిం చి,ప్రతిరోజూ మధ్యాహ్నం3.00 గంటల నుండి4.00 గంటల వర కు ఎఫ్ ఎల్ ఎన్ ఎన్రిచ్మెంట్ పీరి యడ్ ను తప్పనిసరిగానిర్వహిం చాలని ఆదేశించారు.పాఠశాలల సందర్శనలకు సంబంధించి నిర్దే శించిన విజిట్ ప్రోటోకాల్ ను త ప్పనిసరిగా పూర్తి స్థాయిలో అమ లు చేయాలని కలెక్టర్ సూచించా రు. ప్రతి సందర్శన లో తరగతి గది పరిశీలన, విద్యార్థుల అభ్య సన స్థాయి అంచనా, ఉపాధ్యా యులతో అకడమిక్ చర్చలు అ వసరమైన తక్షణ మార్గ దర్శక త్వం ఉండేలాచూడాలని తెలిపా రు.పాఠశాలల విద్యా కార్యక్రమా లకు అంతరాయం కలగ కుండా ఉపాధ్యాయుల సాధారణ సెల వులను సి ఎల్ ఎస్ ముందస్తు అనుమతి తోనే మంజూరు చే యాలని, ఒకే సమయంలో 10-- 15 శాతానికి మించి సిబ్బంది సె లవులో ఉండకుండా ప్రధానోపా ధ్యాయులు తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని కలెక్టర్ ఆదేశించా రు. జిల్లా విద్యాశాఖాధికారి డా. గోవిందరాజులు మాట్లాడుతూ.. తరగతి--2 బేస్ లైన్ అసెస్మెంట్ ఫలితాలను మండల, కాంప్లెక్స్ వారీగా విశ్లేషించారు. ముఖ్యం గా జీరో స్కోరుసెస్,అచివెర్స్ శా తాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అ భ్యసనంలో వెనుకబడిన విద్యా ర్థులపై ప్రత్యేక దృష్టి సారించాల ని సూచించారు.తెలుగు భాషలో ఓరల్ రీడింగ్ ఫ్లూన్సి (ఓఆర్ఎఫ్) కేవలం 9 శాతం మాత్రమే నమో దు కావడం పై ఆందోళన వ్యక్తం చేస్తూ,విద్యార్థులలో పఠన నైపు ణ్యాలను పెంపొందించేందుకు తె లుగు ఇంగ్లీష్ భాషల లో టైమేడ్ రీడింగ్ ప్రాక్టీస్ ను క్రమంతప్పకుం డా నిర్వహించాలనిసూచించారు గణితంలో గత మూడు సంవత్స రాలుగా అభ్యసన సాధన స్థాయి మెరుగుపడుతుండటం పట్ల సం తృప్తి వ్యక్తం చేశారు.బోధనా ప్రక్రి యలో టీచర్స్ హ్యాండ్ బుక్స్, స్టూడెంట్ వర్క్ బుక్స్,అలీజైన్మెం ట్ సీడ్స్ ను తప్పనిసరిగా విని యోగించాలని స్పష్టం చేశారు. ప్ర తి పాఠశాలలో రోజుకు కనీసం 30 నిమిషాల లైబ్రరీ పిరియడ్ ను సమర్థవంతంగా అమలు చే యాలని సూచించారు. విద్యార్థు లలో రచనా సామర్థ్యాలను మె రు గుపరచడంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ,నిరంతర రచనా అభ్యా సం ద్వారా పిల్లల భాషా నైపు ణ్యాలను పెంపొందించాలని తె లిపారు. పాఠశాలల పర్యవేక్షణ లో అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్ ఏజిఆర్ ను సమర్థవంతంగా వి నియోగించాలని సూచించారు. ఏజిఆర్ కేవలం నమోదు పుస్త కంగా కాకుండా, ఉపాధ్యాయు లకు నిరంతర అకడమిక్ మార్గ దర్శనం అందించే సాధనంగా ఉ పయోగపడాలని తెలిపారు. ప్రతి నెల నిర్దేశించిన మంత్లీఫోకసుడు కాంపిటీనేస్ ఎం ఎఫ్ సి ఎస్ సా ధనకు అనుగుణంగా ప్రత్యేక రె మిడీ టేషన్ టైం టేబుల్ రూపొం దించి, విద్యార్థుల అభ్యసన ప్రగ తిని నిరంతరం ట్రాక్ చేయాలని సూచించారు. ఎంఈఓ లు సిహె చ్ఎంలు తమ పాఠశాల సందర్శ నలను పూర్తిస్థాయిలో ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యాలకు అనుసంధానం చే స్తూ, ఉపాధ్యాయులకు కేవలం పర్యవేక్షణ కాకుండా నిరంతర అ కడమిక్ సహకారం, తరగతి గది ఆధారిత మార్గదర్శకత్వం అవస రమైన హ్యాండ్‌హోల్డింగ్ అందిం చాలని సూచించారు.మధ్యాహ్న భోజనం ఎం డి ఎం ను నిబంధన ల ప్రకారం తప్పని సరిగా రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. అ దేవిధంగా యుడిస్ వివరాల న వీకరణ, స్టూడెంట్ డ్రాప్ బాక్స్ లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం ఎఫ్ ఆర్ ఎస్ హాజ రు ప్రక్రియలను నిర్ణీత గడువులో గా పూర్తి చేయాలని, ముఖ్యంగా స్టూడెంట్ డ్రాప్ బాక్స్ కు సంబం ధించిన పెండింగ్ అంశాలను వ చ్చే వారం లోపు పూర్తిగా క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. జిల్లా లోని ప్రతి ఎంఈఓ, సిహెచ్ ఎం, ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయుడు, సమన్వయంతో పనిచే సి, ప్రతి చిన్నారిలో పునాది అక్ష రాస్యత సంఖ్యాజ్ఞాన సామర్థ్యా లను సాధించేలా కృషి చేయాల ని సమావేశంలో పిలుపునిచ్చా రు. నాణ్యమైన బోధన, సమర్థ వంతమైన పర్యవేక్షణ, నిరంతర ఉపాధ్యాయ మద్దతు లక్ష్యాధా రిత అభ్యసనంతో నారాయణ పేట జిల్లాను ఎఫ్ ఎల్ ఎన్ లో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని ది శానిర్దేశం చేశారు.



* RNI. APTEL/2018/76797 * RNI. APTEL/2019/15838 www.rtiexpressnews.com తెలుగుదిన/మాసపత్రిక

## ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి.

## -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి......




నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 9( ఆర్.టి.ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రా ష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సు దర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉ న్నత అధికారులతో కలిసి వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జి ల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అ ధికారులు, ఈ.ఆర్.ఓ లతో ఓట ర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్ర మంలో నోటీసుల జారీ, పరిష్కా ర చర్యలపై సమీక్ష సమావేశం ని ర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కా ర్యాలయంలోని వీడియో కాన్ఫరె న్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక ఈ వీడియో స మావేశానికి




హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎ న్నికల అధికారి మాట్లాడుతూ... నోటీసుల పంపిణీ వేగవంతం చే యాలని, ఫిర్యాదులు, అభ్యంత రాలపై నిర్దిష్ట గడువులో విచార ణ చేపట్టాలని,సంబంధితరికార్డు ల పరిశీలన ప్రక్రియనువేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగ వంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అ న్నినోటీసులను సంబంధితవ్యక్తు లకు తప్పనిసరిగాఅందజేయాల ని, నోటీసులు అంద జేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్త యిన అనంతరం విచారణ నిర్వ హించాలని సూచించారు. అనా మలీస్/నో మ్యాపింగ్ జాబితా ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటు లో ఉంచాలని, సంబంధిత వ్య క్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకువిస్తృ తంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నో టీస్ బోర్డుపైనవీకరించాలని, ప్రక్రి యలో పారదర్శకత, జవాబుదా రీతనం పాటిస్తూ,నిర్దేశిత గడువు లో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇ బ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగానిర్వహించా లని తెలిపారు. ప్రక్రియ కొరకు ని యమించిన ఎ.ఈ.ఆర్.ఓ. లకు అవసరమైన శిక్షణ అందించాల ని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశా లు నిర్వహించి ప్రక్రియ వేగవం తానికి చర్యలు తీసుకోవాలని తె లిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదన పు కలెక్టర్ రెవిన్యూ శ్రీను ఆర్డీవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రికి తీసుకొచ్చిన..

## పట్టించు కోలేదు... చివరకు ఏడేళ్ల చిన్నారి మృతి!



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 9 ( ఆర్.టి.ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ) నారాయణపేట మండలం, కొల్లం పల్లి గ్రామానికి చెందిన కమ్మరి వెంకట్రాములు కుమార్తె, చైత్ర రెం డు రోజులుగా జ్వరంతో బాధప డుతోంది.తెల్లవారు జామున 4 గంటలకు చిన్నారి పరిస్థితి విష మించడం తో తల్లిదండ్రులు ఆస్పత్రికి తీసు




కొచ్చారు. దాదాపు ఐదు గంటల పాటు వైద్యం కోసం ఎదురు చూ సినా పట్టించుకోలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.దీంతో చిన్నారిని జిల్లా కేంద్రంలో ని ప్రైవేట్ కిడ్స్ హాస్పిటల్‌కు తీ సుకెళ్లారు. అక్కడ సరైన వైద్యం అందలేదని ఆరోపిస్తూ..మళ్లీ జి ల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తీసు కొ చ్చారు.అర చేతుల్లో పాపను పట్టుకుని ఆస్పత్రి నుంచి ఆస్పత్రికి తిరిగిన తల్లిదండ్రులకు చివరకు కన్నీళ్లే మిగిలాయి.జిల్లా ఆస్పత్రికి తీసుకొచ్చిన 15 నుంచి 20 నిమిషాల్లోనే చిన్నారి మృతి చెందినట్లు కుటుంబ స భ్యులు తెలిపారు.వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ కు మార్తె మృతి చెందిందని తల్లిదం డ్రులు ఆరోపిస్తున్నారు.అయితే.. ఆస్పత్రి వైద్యుల వాద న మరోలా ఉంది. చిన్నారి తల్లి దండ్రులు పేషెంట్ బెడ్ వద్ద కని పించలేదని డాక్టర్ చెబుతున్నా రు.కానీ.. తాము తెల్లవారుజామున 4 గంటలకే ఆస్పత్రికి వచ్చి.. ఉద యం 9 గంటల వరకు అక్కడే ఉ న్నామని కుటుంబ సభ్యులు చె బుతున్నారు.అసలు ఈ ఐదు గంటల్లో ఏం జ రిగింది?చిన్నారికి వైద్యం ఎందుకు అంద లేదు?ఎవరి నిర్లక్ష్యం వల్ల ఈ పరిస్థితి వచ్చింది?విచారణ జరిపి నిజానిజాలు బ యటపెట్టాలని కుటుంబ సభ్యు లు, స్థానికులు డిమాండ్ చేస్తు న్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు పకడ్బందీగా చేపట్టాలి.

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఆగష్టు 29 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) ప్రభుత్వం చేపట్టిన జలసిరి, ఇందిరమ్మ ఇండ్ల పనులు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలం కుందారం గ్రామ పంచాయతీలో



జలసిరి కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న పంట కుంట పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ నీటిమట్టాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలసిరి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పంట కుంట పనులలో పాటించాల్సిన జాగ్రత్తలు, పనుల పురోగతి అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలోని వివిధ రిజిస్టర్లు, రికార్డులతో పాటు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించి, ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన వ్యక్తులు సంబంధిత స్థాయి అధికారులను సంప్రదించి అవసరమైన వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## పుష్కరాలకు ముందు

## ఆలయ పనులు పూర్తవుతాయా ? గాజు భాస్కర్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 29 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ : జగిత్యాల జిల్లాలోని ధర్మపురి యోగ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని, పునర్నిర్మాణంపై ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నామని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ అన్నారు. ధర్మపురిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పుష్కరాలకు ఎనిమిది నెలలే ఉన్నందున పనులు చేపడితే భక్తులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందన్నారు. ప్రజలు, భక్తులు, ధార్మిక పెద్దలు, నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అక్షరమే ఆయుధంగా... నిర్భయమే ఊపిరిగా..!




చిన్నంబావి ఆగస్టు 29 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస న్యూస్–: వనపర్తి జిల్లా చిన్నంబావి మండల సాక్షి రిపోర్టర్ మన భాను,జర్నలిజం రంగంలో దశాబ్ద కాలపు (10 సంవత్సరాలు) ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని, నేడు 11వ సంవత్సరంలోకి అడుగుపెట్టి నిర్విరామంగా సేవలు అందిస్తున్నారు.తన నిజాయితీ గల రాతలతో, "భాను అంటేనే సాక్షి..సాక్షి అంటేనే భాను"అనేలా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంటూ సమాజంలో ఎంతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న భానుకి హృదయపూర్వక అభినందనలు.ఇదే స్ఫూర్తితో మరిన్ని మైలురాళ్ళు దాటాలని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని మనసారా కోరుకుంటున్నాం..!

## పల్లెల ను సత్కరించిన జర్నలిస్టులు"

## ఫోర్త్ ఎస్టేట్ సహకారంతో ముందుకెళ్తా: ప్రదీప్(పోలీస్ ఎస్సై)



సత్తుపల్లి ఆర్సి/ ఆగస్టు 29 ( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండల పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా సత్తుపల్లి పట్టణం నుండి బదిలీపై విధులలో చేరిన పల్లెల ప్రదీప్ ను తెలుగుగళం తెలుగు జాతీయ దినపత్రిక,ఈ 69 కేబుల్ టీవీ, ల నియోజకవర్గ రిపోర్టర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్,ఉద్యమకెరటం తెలుగు పత్రిక,ప్రజాగళం పత్రిక నియోజకవర్గ రిపోర్టర్ పెండెం దుర్గాప్రసాద్ లు శనివారం రాత్రి స్థానిక రక్షక భటుల ఠాణా లో కలసి శాలువా కప్పి సాధారంగా స్వాగతిస్తూ ఘనంగా సత్కరించారు.మండలంలో పరిస్థితులపై జర్నలిస్టులు కాసేపు పల్లెలతో ముచ్చటించారు.అనంతరం పల్లెల మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన రాజ్యాంగ అమలులో నాల్గో స్థంభంగా ఉన్న (ఫోర్త్ ఎస్టేట్) జర్నలిస్టుల సహకారంతో మండలంలో శాంతిభద్రతలు నెలకొల్పే దానికి,అవినీతి అక్రమాలు అరికట్టడానికి,నేరాలు ఘోరాలు జరగకుండా ఉండేదానికి ముందుకెళ్తానని,త్వరలోనే మీడియా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులతో పాటు సీపీఎం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం,రజక వృత్తిదారుల సంఘం మండల కార్యదర్శి రాయల చెన్నారావు ఉన్నారు.

## రాష్ట్రస్థాయిలో క్రైమ్ పారామీటర్ల అమలులో

## రామగుండం పోలీస్ కమిషనరేట్ ఉత్తమ ప్రతిభ.

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్‌కు ప్రశంసాపత్రాలను అందజేత.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఆగష్టు 29 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) రాష్ట్రస్థాయిలో క్రైమ్ పారామీటర్ల అమలులో రామగుండం పోలీస్ కమిషనరేట్ ఉత్తమ ప్రతిభ కనబరిచింది. రాష్ట్రంలోని వివిధ పోలీస్ యూనిట్ల పనితీరును సమీక్షించిన అధికారులు, అత్యుత్తమ పనితీరు కనబరిచిన యూనిట్లను గుర్తించారు.ఈ క్రమంలో క్లస్టర్--×లో హైదరాబాద్, క్లస్టర్--××లో రామగుండం, క్లస్టర్--×××లో నల్గొండ, క్లస్టర్--×ఎలో సూర్యాపేట పోలీస్ యూనిట్లు మొదటి స్థానాల్లో నిలిచాయి.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్‌లకు డీజీపీ సీవీ ఆనంద్ ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించి, ఉత్తమ ఫలితాలు సాధించాలని డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు.

## నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలో

## రూ.6 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మిమ్స్ జంక్షన్ నుంచి మొయిద జంక్షన్ వరకు రహదారి ఆధునీకరణ పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



నెల్లిమర్ల నియోజకవర్గం ఆగస్ట్ 29 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) నెల్లిమర్ల నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పన, రహదారుల ఆధునీకరణకు ప్రాధాన్యతనిస్తూ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తెలిపారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని మిమ్స్ జంక్షన్ వద్ద రోడ్లు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.6 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ప్రధాన రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.మిమ్స్ జంక్షన్ నుంచి మొయిద జంక్షన్ వరకు ఉన్న విజయనగరం--పాలకొండ ఆర్‌డబి బీటీ రోడ్డు రీ–సర్ఫెసింగ్, పునర్నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ




సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయనగరం--పాలకొండ ప్రధాన రహదారిపై నిత్యం వేలాది వాహనాల రాకపోకలు సాగుతున్నాయని, రహదారి దెబ్బతినడంతో ప్రయాణికులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రూ.6 కోట్ల నిధులతో రహదారి అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.నాణ్యతా ప్రమాణాల్లో ఎక్కడా రాజీ పడకుండా,నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ప్రజాప్రతినిధులు,రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు,కూటమి నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బ్రోకర్ల అడ్డాగా, సెటిల్మెంట్ల కేంద్రంగా మారిన తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయం

పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు మరియు అప్పిలేట్ అధికారులకు కొమ్ముకాస్తున్న ఆర్టిఐ కమిషనర్లు: అని ఆర్టీఐ యాక్టివిస్ట్ కొట్రంగి రమేష్ సంచలన ఆరోపణలు చేసినారు




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఆగస్టు 29 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయం పారదర్శకతకు నిలయంగా ఉండాల్సింది పోయి బ్రోకర్ల అడ్డాగా, సెటిల్మెంట్ల కేంద్రంగా మారుతోందని ఆర్టీఐ యాక్టివిస్ట్ కొట్రంగి రమేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. సమాచార హక్కు చట్టం-2005 ద్వారా ప్రజలకు అందాల్సిన సమాచారంలో జాప్యం, నిర్లక్ష్యం చోటుచేసుకుంటున్నాయని, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులు, అప్పిలేట్ అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన కమిషన్‌లోనే వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ శాఖల నుంచి సమాచారం అందకపోవడంతో బాధితులు సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 19(3) ప్రకారం కమిషన్‌ను ఆశ్రయిస్తున్నారని రమేష్ తెలిపారు. నెలలు, సంవత్సరాల నిరీక్షణ అనంతరం విచారణకు హాజరవుతున్న దరఖాస్తుదారులకు న్యాయం జరగాల్సిన స్థానంలో నిరాశ ఎదురవుతోందని ఆరోపించారు. కొందరు అధికారులు పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, దరఖాస్తుదారుల అభ్యర్థనలను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు.డిజిటల్ మాధ్యమాల ద్వారా భారీగా వసూళ్లు: అటెండర్ నుంచి కమిషనర్ల వరకు బంధువుల పేరిట ఫోన్ పే, గూగుల్ పే దందాలపై ఆర్టీఐ యాక్టివిస్ట్ కొట్రంగి రమేష్ మండిపాటుకమిషన్ కార్యాలయంలోని కొందరు సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులతో కుమ్మక్కై ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు మార్గాల ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని రమేష్ తెలిపారు. ఈ ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు.2025 నుంచి నేటి వరకు జరిగిన లావాదేవీలపై దర్యాప్తు: ఏసీబీ, సీబీఐ మరియు ఇంటెలిజెన్స్ విచారణకు ఆర్టీఐ యాక్టివిస్ట్ కొట్రంగి రమేష్ డిమాండ్2025 నుంచి నేటి వరకు సంబంధిత అధికారులు, సిబ్బంది మరియు వారి బంధువుల పేర్లతో అనుసంధానమైన డిజిటల్ లావాదేవీలను పరిశీలించాలని రమేష్ డిమాండ్ చేశారు. ఏసీబీ, సీబీఐ, ఇంటెలిజెన్స్ సంస్థలు దర్యాప్తు చేస్తే ఆరోపణల్లో వాస్తవం వెలుగులోకి వస్తుందని అన్నారు.పి.వి. శ్రీనివాసరావు బెంచ్ వద్ద దరఖాస్తుదారుల వేధింపులు: చట్ట స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్న తీరుపై ఆర్టీఐ యాక్టివిస్ట్ కొట్రంగి రమేష్ తీవ్ర ఆగ్రహంపి.వి. శ్రీనివాసరావు బెంచ్ వద్ద విచారణ సమయంలో దరఖాస్తుదారులపై పరిమితులు విధిస్తున్నారని, విస్తృతంగా సమాచారం కోరితే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని రమేష్ ఆరోపించారు. విచారణను రికార్డు చేస్తున్నారనే అనుమానంతో మొబైల్ ఫోన్ల విషయంలో హెచ్చరికలు చేయడం కూడా సముచితం కాదని ఆయన అన్నారు.కమిషన్ కార్యాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు డిమాండ్: అవినీతి అక్రమాలను అరికట్టాలని ఆర్టీఐ యాక్టివిస్ట్ కొట్రంగి రమేష్ విజ్ఞప్తిసమాచార కమిషన్ కార్యాలయంలో తక్షణమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కార్యాలయ కార్యకలాపాలను పారదర్శకంగా పర్యవేక్షించాలని రమేష్ కోరారు. ఈ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపి బాధ్యులు ఎవరైనా ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రి, లోకాయుక్త, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆర్టీఐ దరఖాస్తుదారులు, ప్రజా సంఘాలతో కలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలు చేపడతామని ఆయన తెలిపారు.

## లయన్స్ క్లబ్ కోశాధికారి టి వి సురేష్ బాబు జన్మదిన వేడుకలు



రామగిరి, 29 ఆగస్టు(ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) : లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో క్లబ్ కోశాధికారి లయన్ టి.వి. సురేష్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి, ఆయనకు క్లబ్ సభ్యులు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపాగా ఫ్యామిలీ ఆక్టివిటీ చైర్మన్ మరియు చిరు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, లయన్ టి.వి. సురేష్ బాబు క్లబ్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటు, సేవా కార్యక్రమాల విజయానికి తన వంతు సహకారం అందిస్తున్నారని అన్నారు. బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సేవా కార్యక్రమాల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న సురేష్ బాబు సేవా తత్వం అభినందనీయమని కొనియాడారు. ఆయనకు మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి కోశాధికారి టి.వి. సురేష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్, కోశాధికారి లయన్ టి.వి. సురేష్ బాబు, చైర్మన్లు మేకల మారుతి, మొల్మూరి శ్రీనివాస్, గంట వెంకటరమణ రెడ్డి, మాచర్ల లావణ్య, మ్రి శరణ్య, పట్నం వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి ల కోసం బీజేవైఎం నిరాహార దీక్ష.




నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 9 ( ఆర్.టి.ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) నారాయణపేటలో బీజేవైఎం ఆ ధ్వర్యంలో నిరాహార దీక్షపెండిం గ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెం ట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సు మారు రూ.15 వేల కోట్ల బకాయి లు విడుదలచేయాలనిప్రభుత్వా నికి విజ్ఞప్తి చేస్తూ, బకాయిలతో విద్యార్థులు, కుటుంబాలు ఇబ్బం దులు పడుతున్నాయని బీజేవై ఎం నేతల ఆవేదన వ్యక్తం చేశా రు.విద్యార్థుల భవిష్యత్తును దృ ష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంట నే స్పందించాలని అన్నారు. ఒక్క రోజు నిరాహార దీక్ష లో పాల్గొన్న బీజేవైఎం యువ నాయకులు కి రణ్ గౌడ్, ఉమేష్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేవైఎం జిల్లా అధ్య క్షుడు భరత్ కుమార్,జిల్లా పదా ధికారులు, నాయకులు, కార్యక ర్తలు, విద్యార్థులు హాజరయ్యా రు.

## గ్రామీణ క్రీడాకారులే దేశ ప్రతిష్ట పెంచేది, పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచండి







జగిత్యాల జిల్లా మెట్టుపల్లి మండలం ఆగష్టు 29 ఆర్టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ చిన్నప్పటినుంచి పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచేలా తల్లిదండ్రులు చూడాలని జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి కోరారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్టుపల్లి లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప స్వామి గుడి నుండి ప్రారంభించి, కొత్త బస్టాండు శాస్త్రి విగ్రహం, కూరగాయల మార్కెట్ నుంచి జాతీయ రహదారిపై రెండు కిలోమీటర్ల పైన క్రీడార్యాలని నిర్వహించారు. అనంతరం పలువురు క్రీడాకారులకు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులకు క్రీడాకారులకు వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి, ఉపాధ్యక్షుడు గజల్ రాందాస్, జ్ఞానేశ్వర్ కొమురయ్య, కార్తీక్, క్రీడాకారుల తల్లిదండ్రులు మల్లికార్జున వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడల దినోత్సవ వేడుకలు

### క్రీడాకారులకు సన్మానం, మెమోంటో అందజేత

### జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం



మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 29 ఆర్టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద 121వ జయంతి ఆగస్టు 29 సందర్భంగా, జాతీయ క్రీడల దినోత్సవం ను పురస్కరించుకొని, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం అద్వర్యంలో జాతీయస్థాయి సైకిలింగ్, షూటింగ్ బాల్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 29న శ్రీ సత్యసాయి మందిరంలో శాలువా, మెమొంటోను అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ... మేజర్ ధ్యాన్చంద్ 1905 ఆగస్టు 29న అలహాబాద్ లో జన్మించి, 1922లో ఇండియన్ ఆర్మీలో చేరి, 1928 ,1932 ,1936 సంవత్సరముల వరుసగా మూడుసార్లు ఒలంపిక్ హాకీ క్రీడలలో 133 గోల్స్ సాధించి, మూడు బంగారు పథకాలు అందించి, భారతదేశానికి స్వర్ణ యుగాన్ని అందించిన, భారతదేశం గర్వించదగిన గొప్ప హాకీ ఆటగాడని, 1922 నుండి 1956 వరకు ఒలంపిక్ క్రీడలలో 185 మ్యాచ్ల ఆడి 570 గోల్స్ సాధించిన ఇండియా క్రీడా ఆణిముత్యమని, ప్రభుత్వము ఆయనకు పద్మభూషణ్, ఖేల్ రత్న అవార్డుల అందజేసి. "ది విజార్డ్ " ది మ్యాజిక్ ఆఫ్ హాకీ " అను గొప్ప బిరుదులిచ్చి గౌరవించడం జరిగిందని ,బాల బాలికలందరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని బి.గోపాలం తెలిపారు. నేను 2015లో పిఈటిగా రిటైర్మెంట్ అయిన తర్వాత వివిధ క్రీడలలో మెరుగైన శిక్షణ ఇచ్చి, ఇప్పటివరకు 186 మందిని జాతీయ స్థాయి క్రీడల్లో ఆడించానని, 28 మంది బాలబాలికలను క్రీడా పాఠశాలలకు పంపానని, 28 మందిని ప్రభుత్వ ఉద్యోగ పీఈటీలుగా తీర్చిదిద్దానని ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు.జాతీయస్థాయి క్రీడాకారులను గౌరవించి, ప్రోత్సహించాలని ఉద్దేశంతో స్వత ఖర్చులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. సన్మాన గ్రహీతలు,జాతీయస్థాయి సైక్లింగ్ క్రీడాకారులు:-అనుష, హేమలత, త్రివేణి, అఖిల, స్వాతి,దీక్ష, తేజశ్రీ, శివాని, ప్రవీణ, దివ్య ,నందిని, శ్రావణి ,స్వప్న, 60 మంది పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ డాక్టర్ మణికంఠ గౌడ్, ఉపాధ్యక్షుడు జి. శివకుమార్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు ఆడమ్స్ ,రాష్ట్ర కన్స్యూమర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలరాజ్ ,నరేష్ గౌడ్ ,పి ఈటీలు స్వప్న, అవంతి ,తల్లిదండ్రులు నాగమణి ,మేకల అంజి, నీళ్ల యాదగిరి, 60 క్రీడాకారులు పాల్గొన్నారు.

## మెట్టుపల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే




జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం ఆగష్టు 29 ఆర్టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్.మెట్టుపల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెలుమల శ్రీనివాసరావు గారి అధ్యక్షతన లయన్స్ క్లబ్ కుట్టు మిషన్ కేంద్రం వద్ద నేషనల్ స్పోర్ట్స్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ డి సురేష్ మరియు స్పోర్ట్స్ ట్రైనర్ ఆల్ రౌండర్ గంగాధర్ మరియు పదిమంది స్పోర్ట్స్ యువకులను విద్యార్థులను లయన్స్ క్లబ్ అధ్యక్షులు శాలువతో సన్మానించి అభినందించారు. దీఅనంతరం క్రీడా నైపులు ధ్యాన్ చంద్ గారి జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి అవిద్యార్థులు క్రీడారంగంలో మెలకువలు సాధించాలని చదువుతోపాటు క్రీడ రంగంలో ఉన్నత స్థానంలో ఉండాలనిఅన్నారు.ఈకార్యక్రమంలోఅధ్యక్షులు వెల్ముల శ్రీనివాస్ రావు జనరల్ సెక్రటరీ బొమ్మెల శివ క్యాషియర్ జోగ జగదీశ్వర్ ఇల్లెందుల శ్రీనివాస్ బాసనరసింగరావు మ్రి భాస్కర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ క్రీడాకారులను సన్మానించిన క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్




రామగిరి, 29 ఆగస్టు (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన హాకీ క్రీడాకారులు అఖిల్, అక్షిత్‌లను ఘనంగా సన్మానించి అభినందించారు. భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా మరింత మంది యువత క్రీడల వైపు ఆకర్షితులయ్యేలా చేయాలని, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ యువతకు బంగారు భవిష్యత్తును అందిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి లయన్ టి.వి. సురేష్ బాబు, చైర్మన్లు మేకల మారుతి, మొల్మూరి శ్రీనివాస్, గంట వెంకటరమణ రెడ్డి, మాచర్ల లావణ్య, మ్రి శరణ్య, పట్నం వసుంధర, సురం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఓటర్ నమోదు మరియు మార్పులపై ప్రత్యేక క్యాంపును నిర్వహించిన ఎంపీడీఓ




నార్పల: ఆగస్టు 29 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)సర్’ పై నార్పల మండల తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ఏఈఆర్వోలు, తహసిల్దార్ కే అరుణకుమారి, ఎంపీడీవో మమతాదేవి ఆధ్వర్యంలో మండల రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్ ప్రక్రియలో భాగంగా నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి, ఓటులో ఏవైనా




మార్పులు సవరించడానికి, ఓటును ఒకచోటు నుంచి ఇంకొక చోటుకు బదిలీ చేయడానికి తదితర విషయాలకు సంబంధించిన అంశాలను మార్చుకోవడానికి వీలుగా ప్రత్యేక క్యాంపును ఆదివారం వరకు ఉంటుందని ఎంపీడీవో మమతాదేవి తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అలాగే రాజకీయ పార్టీల నాయకులకు కూడా మీవంతు బాధ్యతగా నూతన ఓటర్లను సంబంధిత బిఎల్ఓ ల దగ్గర అప్లై చేయించాలని సూచించారు. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భూ రీ-సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి.

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.
- జిల్లాలో 11 నాన్ కడస్టల్ గ్రామాలు, 70 కడస్టల్ గ్రామాలు మొత్తంగా 81 గ్రామాలు రీ -సర్వేకు ఎంపిక.
- గ్రామసభ నిర్వహించి సంబంధిత ప్రజలకు సమాచారం అందించి గ్రామ సరిహద్దును నిర్ణయించాలి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఆగష్టు 29 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) జిల్లాలో భూ రీ-సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, సర్వే ల్యాండ్ రికార్డ్ ఎడి శ్రీనివాస్ లతో కలిసి రెవెన్యూ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూములకు సంబంధించి పాత రికార్డుల పైననే ఇప్పటికీ ఆధారపడి ఉన్నామని తెలిపారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టంను తీసుకువచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని , భూ సమస్యల శాశ్వత పరిష్కారంలో భాగంగా రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 11 నాన్ కడస్టల్ గ్రామాలు, 70 కడస్టల్ గ్రామాలు మొత్తంగా 81 గ్రామాలు రీ -సర్వేకు ఎంపిక కావడం జరిగిందని, తెలంగాణ సర్వే ,బౌండరీ చట్టం ప్రకారం రీ -సర్వే నిర్వహించడం జరుగుతుందని, చట్టం గురించి అవగాహన కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అమలు చేయాలని తెలిపారు. 8 నియంత్రణ దశలలో సర్వే జరుగుతుందని, చట్టబద్ధత, సంబంధిత అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామసభల ద్వారా పట్టదారులకు సమాచారం అందించాలని, మొదట గ్రామసభ నిర్వహించి సంబంధిత ప్రజలకు సమాచారం అందించి గ్రామ సరిహద్దును నిర్ణయించాలని, గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, అటవీ సంబంధిత భూములను సాధారణ సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, జి.పి.ఓ.ల ఆధ్వర్యంలో గుర్తించాలని తెలిపారు. తదుపరి సర్వే బృందంతో పాటు రెవెన్యూ బృందాలు ఏర్పాటు చేసి సర్వే నిర్వహించడం, సర్వే సమయంలో ఖచ్చితంగా ఫీల్డ్ రిజిస్టర్ నిర్వహించాలని, తద్వారా క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కరణ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రతి బృందం లక్ష్యానికి అనుగుణంగా సర్వే పనులను పూర్తి చేయాలని, అవసరమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. సర్వే, కొ-రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీతో పాటు నోటీసుల జారీ ప్రక్రియను ఏకకాలంలో చేపట్టాలని, రైతులకు నోటీసులు సకాలంలో అందజేయాలని, రీ-సర్వే ప్రక్రియపై రైతులలో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల హద్దుల నిర్ధారణకు సంబంధించిన సమాచారం సర్పంచులు, రైతులకు అందించాలని, రీ-సర్వే ప్రక్రియలో ప్రజల సహకారం తీసుకుని పారదర్శకంగా పనులను పూర్తి చేయాలని తెలిపారు. రీ-సర్వేకు సంబంధించి ఫారాలు అందుబాటులో ఉన్నాయని, నిబంధనల ప్రకారం సక్రమంగా పూర్తి చేసి రికార్డులను సిద్ధం చేయాలని సూచించారు. రీ-సర్వే పనులపై తహసిల్దార్లు ప్రత్యేక చొరవ చూపి క్షేత్రస్థాయిలో పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. జి.పి.ఓ.లు భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను సక్రమంగా సిద్ధం చేసి, రీ-సర్వేకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో తహసిల్దార్ కార్యాలయాలలో సీలింగ్ డిక్లరేషన్‌ను పరిశీలించి, నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. భూభారతి దరఖాస్తులలో భూమి విస్తీర్ణానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డులతో సరిపోల్చిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని తెలిపారు.



## ఆర్టీఐ సమాచారంపై అధికారుల నిర్లక్ష్యం.. సెక్షన్ 20 కింద కొరడా ఝుళిపించాలి!

**కాసిపేట్ రెవెన్యూ కార్యాలయ పీఐఓపై షోకాజ్ నోటీసులు జారీ చేయాలి: ఆర్టిఐ యాక్టివిస్ట్ డిమాండ్ చేశారు**

**పాయింట్ వారీగా పూర్తి సమాచారం ఇవ్వకపోవడంపై ఆర్టీఐ కమిషన్ కు దరఖాస్తు**

**కేసు నం.6084/2026పై పునర్విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్**




మంచిర్యాల జిల్లా కాసిపేట్ ఆగస్టు 29 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ సమాచారం ఇవ్వడంలో జాప్యానికి రోజుకు రూ.250 చొప్పున గరిష్ఠంగా రూ.25 వేల జరిమానా విధించాలని అభ్యర్థనమంచిర్యాల: సమాచార హక్కు చట్టం--2005 కింద కోరిన సమాచారాన్ని పాయింట్ వారీగా, పూర్తి స్థాయిలో అందించడంలో కాసిపేట్ మండల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహించారని దుర్గం శరత్ చంద్ర ఆరోపించారు. తనకు చట్టప్రకారం అందాల్సిన సమాచారాన్ని ఇప్పటివరకు పూర్తిగా ఇవ్వలేదని పేర్కొంటూ, సంబంధిత అధికారులపై సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిండు.దుర్గం శరత్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. 2025 జూలై 23న కాసిపేట్ మండల తహసీల్దార్ కార్యాలయంలోని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారికి ఆర్టీఐ దరఖాస్తు సమర్పించారు. తాను కోరిన ప్రతి అంశాన్ని పాయింట్ వారీగా పరిశీలించి పూర్తి సమాచారం ఇవ్వాలని కోరినా, అధికారులు పూర్తిస్థాయిలో స్పందించలేదని తెలిపారు. దీంతో 2026 మార్చి 24న సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 19..3 కింద సమాచార కమిషన్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారుఈ నేపథ్యంలో 2026 జూలై 17న మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ అయినట్లు తెలిపారు. అదే రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తనకు నాలుగు కేసుల హియరింగ్లు ఉండటంతో, కేసు నంబర్ 6084/2026 విచారణ సమయంలో తాను కమిషన్ ముందు హాజరు కాలేకపోయానని వివరించారు. అయితే రిజిస్టర్‌పై సంతకం చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు.ఈ కేసుకు సంబంధించిన వాస్తవాలను సీసీ కెమెరా ఫుటేజ్ ద్వారా స్పష్టంగా నిర్ధారించాలని దుర్గం శరత్ చంద్ర డిమాండ్ చేసిండు. కేసు నంబర్ 6084/2026 విచారణ సమయంలో తాను హాజరై ఉంటే మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సీసీ ఫుటేజ్‌ను సీడీ రూపంలో అందించాలని, హాజరు కాలేదని తేలితే అందుకు సంబంధించిన రికార్డులను వెల్లడించాలని డిమాండ్ చేసిండు.అదేవిధంగా 2025 జూలై 23న కాసిపేట్ రెవెన్యూ కార్యాలయంలో సమర్పించిన అసలు ఆర్టీఐ దరఖాస్తులోని ప్రతి పాయింట్‌ను, 2026 మార్చి 24న సమాచార కమిషన్‌కు సమర్పించిన దరఖాస్తు కాపీని పూర్తిస్థాయిలో పరిశీలించి, తాను కోరిన విధంగానే ఒక్కొక్క పాయింట్‌కు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేసిండు.కేసు నంబర్ 6084/2026కు సంబంధించి జారీ చేసిన ఆర్డర్ కాపీని రద్దు చేసి, బో రెడ్డి అయోధ్య రెడ్డి కమిషన్ ఈ కేసును పూర్తిస్థాయిలో విచారణ చేయాలని శరత్ చంద్ర డిమాండ్ చేసిండు. విచారణలో తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులు ఎవరైనా ఉన్నట్లు తేలితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పెనాల్టీ విధించాలని కోరారు.అలాగే సమాచార హక్కు చట్టం సెక్షన్ 20..1ప్రకారం కాసిపేట్ రెవెన్యూ కార్యాలయ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారికి షోకాజ్ నోటీసులు జారీ చేసి, చట్టంలో నిర్దేశించిన విధంగా రోజుకు రూ.250 చొప్పున గరిష్ఠంగా రూ.25,000 వరకు జరిమానా విధించాలని డిమాండ్ చేసిండు. సమాచారం ఇవ్వడంలో ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే సెక్షన్ 20..2 ప్రకారం సంబంధిత అధికారిపై శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం ర్యాలీ...



మక్తల్ నియోజక వర్గ ప్రతినిధి ఆగస్టు 29 ఆర్టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ మక్తల్ పట్టణంలో ఆగస్టు 29 జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో భాగంగా మొదటగా మినీ స్టేడియం నందు మక్తల్ టీఆర్ ఎస్ యంఏ వారి ఆధ్వర్యంలో క్రీడా జ్యోతి వెలిగించి ర్యాలీని ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు 800 వందల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.దాదాపు ప్రతి ఒక్క ప్రైవేట్, ప్రభుత్వ స్కూల్ నుండి జాతీయ జెండాలు రెప రెప లాడుతూ..వందేమాతరం, జై జవాన్, భారత్ మాత కి జై అంటూ..నినాదాలు చేసుకుంటూ విద్యార్థినీ విద్యార్థులు స్థానిక మినీ స్టేడియం నుండి పట్టణ పురవీధుల గుండా అంబేద్కర్ చౌరస్తా వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మక్తల్ ప్రైవేట్ పాఠశాలలు,ప్రభుత్వ పాఠశాలలు అన్ని కలిసి ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చెయ్యడం జరిగింది.

## : మనకొండూర్‌లో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం



మానకొండూరు 29 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ ప్రతినిధి గోపు మహిపాల్ రెడ్డిమనకొండూర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం మాజీ ఎమ్మెల్యే శ్రీ రసమయి బాలకిషన్ గారి అధ్యక్షతన మనకొండూర్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీ జీ.వి. రామకృష్ణారావు గారు హాజరయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న నిరసనప్రజా చైతన్య



కార్యక్రమాలపై సమావేశంలో నవంగ్రంగాన వీక్షించారు. మనకొండూర్ నియోజకవర్గంలో ఈ కార్యక్రమాలను భారీ ఎత్తున విజయవంతం చేయాలని నిర్ణయించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన 420 హామీల అమలులో జాప్యం, ఎన్నికల హామీల అమలు తీరుపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేలా గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## సుధా గోని లక్ష్మీనారాయణ గౌడ్ దశదిన కార్యక్రమాల్లో పాల్గొని ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన గౌడ సంఘం నాయకులు



మానకొండూరుఆగస్ట్ 29ఆర్.టి.ఐ ఎక్స్ప్రెస్ న్యూస్ ప్రతినిధి గోపు మహిపాల్ రెడ్డి : తిమ్మాపూర్ మండలంమన్నంపల్లి గ్రామంలో ఈటీవీల మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుధా గోనిలక్ష్మీనారాయణ గౌడ్ దశదినకర్మ లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మానకొండూరు నియోజకవర్గం గౌడ సంక్షేమసంగం నియోజకవర్గ ఇన్చార్జ్ గోపా గోని నవీన్ గౌడ్, జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్, ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ లక్ష్మీనారాయణ గౌడ్ గౌడ సంఘానికి తీరనిలోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల అధ్యక్షులు రావుల శ్రీనివాసగౌడ్ కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## విద్యా రంగానికి సూర్యప్రకాశ్ రావు సేవలు చిరస్మరణీయం

**33 ఏళ్ల సుదీర్ఘ సేవలకు ఘన సన్మానం.. ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న టిఇపిఏ వ్యవస్థాపకుడు దార మధు**



సుల్తానాబాద్, 29 ఆగస్టు (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) : పెద్దపల్లి ఏట్ నంల్తా నా బా ద్ లో ని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల--జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించిన మల్రాజు సూర్యప్రకాశ్ రావు విద్యా రంగానికి అందించిన సేవలు అభినందనీయమని తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు (టిఇపిఏ) దార మధు అన్నారు. ఈ నెల 31న అధికారికంగా ఉద్యోగ విరమణ చేయనున్న నేపథ్యంలో శనివారం పాఠశాల--జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, ఆత్మీయుల ఆధ్వర్యంలో ముందస్తు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న దార మధు, ప్రిన్సిపాల్ మల్రాజు సూర్యప్రకాశ్ రావును శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో సూర్యప్రకాశ్ రావు గత 33 సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలు అందిస్తూ, అధికారులు, తోటి ఉద్యోగుల మన్ననలు పొందారని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఉద్యోగ జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు అందించే సేవలు ఎంతో విలువైనవని దార మధు అన్నారు. ఒక ఉద్యోగి పదవీ విరమణ పొందినప్పటికీ ఆయన అందించిన సేవల ప్రభావం విద్యార్థుల జీవితాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. సూర్యప్రకాశ్ రావు తన అనుభవంతో పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి చేసిన కృషి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. 33 ఏళ్ల సేవా ప్రస్థానంలో సూర్యప్రకాశ్ రావు విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, గురుకుల విద్యా వ్యవస్థలో తనదైన ముద్ర వేశారని కార్యక్రమంలో పాల్గొన్న వారు గుర్తుచేశారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూ అధికారులు, సహచర ఉద్యోగులు, విద్యార్థుల అభిమానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. విద్యార్థుల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేసేందుకు నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం సూర్యప్రకాశ్ రావు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉద్యోగ బాధ్యతల నుంచి విరమణ పొందినప్పటికీ విద్యా రంగంతో ఆయనకు ఉన్న అనుబంధం కొనసాగాలని, తన సుదీర్ఘ అనుభవాన్ని సమాజానికి, విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా అందించాలని దార మధు కోరారు.ఈ సందర్భంగా టిఇపిఏ సభ్యుడు నక్క రమేష్ పాల్గొని సూర్యప్రకాశ్ రావును అభినందించారు. పాఠశాల--జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, ఆత్మీయులు తదితరులు పాల్గొని ఉద్యోగ విరమణ చేయనున్న ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సూర్యప్రకాశ్ రావు సేవలను స్మరించుకుంటు ఆయన భవిష్యత్ జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు.

## ఆర్టీఐ కమిషన్ కార్యాలయంలోనే సమాచార హక్కుకు తూట్లు!

**30 రోజులు దాటినా సమాచారం లేదు.. పీఐఓపై చర్యలు తీసుకోవాలని అప్పీల్‌దారుడి డిమాండ్**




హైదరాబాద్ ఆగస్టు 29 ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ హైదరాబాద్: సమాచార హక్కు చట్టం--2005ను అమలు చేయాల్సిన తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ కార్యాలయంలోనే ఆ చట్టానికి విరుద్ధంగా వ్యవహారం జరుగుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కమిషన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రజా సమాచార అధికారికి 2026 జూలై 1న సమర్పించిన ఆర్టీఐ దరఖాస్తుపై నిర్ణీత 30 రోజుల గడువు ముగిసినా ఇప్పటివరకు సమాచారం అందలేదని పేర్కొంటూ అప్పీల్‌దారుడు తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ అప్పీలేట్ అధికారి శ్రీమతి కె. ప్రమీలకు సెక్షన్ 19..3 సెక్షన్ 18, సెక్షన్ 20 ప్రకారం ఫిర్యాదు, అప్పీల్ దాఖలు చేశారు.ప్రభుత్వ కార్యాలయాల పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడమే సమాచార హక్కు చట్టం ప్రధాన ఉద్దేశమని అప్పీల్‌లో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19..1..ఎ కింద భావప్రకటన స్వేచ్ఛ, ఆర్టికల్ 21 కింద జీవించే హక్కుతో సమాచార హక్కుకు ఉన్న సంబంధాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వ వ్యవహారాలపై పౌరులకు సమాచారం పొందే హక్కు ఉందని తెలిపారు. అయినప్పటికీ ఆర్టీఐ దరఖాస్తుకు గడువులోగా సమాధానం ఇవ్వకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.సమాచారం ఎక్కువ పేజీలు ఉందనే కారణంతో దరఖాస్తుదారుడిపై అనవసరమైన రుసుముల భారం మోపరాదని, ముఖ్యంగా చట్టంలోని సెక్షన్ 7.5, 7.6 నిబంధనలను పరిగణనలోకి తీసుకోవాలని అప్పీల్‌లో కోరారు. నిర్ణీత కాలపరిమితిలో సమాచారం అందించనప్పుడు సెక్షన్ 7..6ప్రకారం సమాచారం ఉచితంగా అందించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే సమాచారాన్ని నిరాకరించడం, ఆలస్యం చేయడం లేదా అసంపూర్ణంగా అందించడం వంటి అంశాలపై చట్టపరమైన బాధ్యతను నిర్ణయించాలని కోరారు.ప్రజా సమాచార అధికారి దరఖాస్తుదారుడికి తగిన సహాయం అందించాల్సిన బాధ్యత సెక్షన్ 5.3లో ఉందని, ప్రజలకు సంబంధించిన సమాచారాన్ని సాధ్యమైనంత వరకు స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన బాధ్యత సెక్షన్ 4..2లో ఉందని అప్పీల్‌దారుడు గుర్తుచేశారు. ఆలస్యం కారణంగా తనకు జరిగిన నష్టానికి సెక్షన్ 19.8.బి ప్రకారం తగిన పరిహారం కల్పించాలని కూడా కోరారు.సమాచారం అందించడంలో ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం జరిగిందా? దరఖాస్తు ఎందుకు పెండింగ్‌లో పెట్టారు? నిర్ణీత గడువులో స్పందించకపోవడానికి కారణాలేమిటి? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అవసరమైతే సంబంధిత ప్రజా సమాచార అధికారిని విచారణకు హాజరుపరచి, రికార్డులను పరిశీలించాలని కోరారు.అంతేకాకుండా సమాచార హక్కు చట్టంలోని శిక్షా నిబంధనల ప్రకారం బాధ్యత నిర్ధారించి, చట్టం అనుమతించే మేరకు జరిమానా విధించడంతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అప్పీల్‌లో కోరారు. తన అప్పీల్‌పై తీసుకున్న చర్యలు, నిర్ణయాలకు సంబంధించిన నివేదికలను లిఖితపూర్వకంగా అందించాలని డిమాండ్ చేశారు.ఆర్టీఐ దరఖాస్తుకు సమాధానం ఇవ్వాల్సిన గడువు ముగిసినా స్పందన లేకపోవడం నిజమైతే, సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాల్సిన సంస్థలోనే ఇలాంటి పరిస్థితి ఎలా ఏర్పడిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై అప్పీలేట్ అధికారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వివిధ రకాల క్రీడల పోటీల నిర్వహణ




మానకొండూర్ ఆగస్టు 29 ఆర్.టి.ఐ ఎక్స్ప్రెస్ న్యూస్ ప్రతినిధి గోపు మహిపాల్ రెడ్డి :విద్యార్థుల శ్రేయస్సుకై కృషిచేస్తున్నవ్యాయామఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కారంహాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ సేవలు చిరస్మరణీయంఉత్సాహంగా వివిధ రకాల పోటీల నిర్వహణక్రీడల పోటీల నిర్వహణ విద్యార్థులకు ఒత్తిడి నుండి ఉపశమనం కలగడమే కాకుండా రోజు వారి ప్రక్రియలో ఎదురవుతున్నటువంటిసమస్యలను సైతం అధిగమించవచ్చని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో జాతీయ క్రీడాదినోత్సవాన్నిపురస్కరించుకొనివేడుకగానిర్వహించినటువంటి ప్రత్యేక వేడుకలను ఘనంగాప్రారంభించారు క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వం తో పాటు క్రమశిక్షణ,




ఏకాగ్రతనాయకత్వ లక్షణాలు జట్టుగా పనిచేసే తత్వం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో చాటాలని ఆకాంక్షించారు అదే విధంగా విద్యార్థుల్లో క్రీడ స్ఫూర్తినిపెంపొందిస్తున్న వ్యాయామఉపాధ్యాయులను సత్కరించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ దిగ్గజ హాకీ క్రీడాకారుడు - హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ జయంతిని పురిస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని వారు చెప్పారువేడుకలలో భాగంగా విద్యార్థులకు పలు క్రీడల పోటీలను నిర్వహించడం జరిగినదని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల విద్యార్థులకు వాలీబాల్ ఫుట్బాల్ ఖో-ఖో, కబడ్డీ హ్యాండ్ బాల్ వాలీబాల్ తదితర క్రీడల పోటీలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## రామప్ప దేవాలయంను సందర్శించిన సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం



ములుగు /ఆగస్టు 29 (ఆర్.టి.ఐ ఎక్స్ప్రెస్ న్యూస్)ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్నయునెస్కో గుర్తింపు పొందిన శ్రీ రామలింగేశ్వర (రామప్ప) దేవాలయాన్ని సందర్శించిన సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవత్సవ వారి సతీమణి. డిఆర్ఎం సికింద్రాబాద్ డాక్టర్ గోపాల కృష్ణన్ ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆలయ మండపంలో ఈవో ఉమ్మడి భాస్కర్ శాలువాతో సత్కరించారు అనంతరం ఆలయ చరిత్ర శిల్పకళా వైభవాన్ని టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వివరించారు వారి వెంట టూరిస్ట్ పోలీసులు శ్రీకాంత్ ఐద్రు పురావస్తు దేవాదాయ శాఖ వారు ఉన్నారు

## : వ్యాయామ అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం



కళ్యాణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 29కళ్యాణదుర్గంలోని ఎస్.వి.జి.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి వ్యాయామ అధ్యాపక పోస్టు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. హర్షలత తెలిపారు. అభ్యర్థులు ఎం.పి.ఈడి. పీజీతో పాటు సంబంధిత పీజీలో 55 శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలి. ఎ.పి.ఎస్.ఇ.టి/ఎస్.ఈ.టి/పి.హెచ్. డి అర్హత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపిక మౌఖిక పరీక్ష ద్వారా జరుగుతుంది.అర్హత కలిగిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ల జిరాక్స్ కాపీలను తీసుకుని 2026 ఆగస్టు 31న కళాశాలలో హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

## రెండేళ్ల కూటమి పాలనపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..ఎమ్మెల్యే అమిలినేని

**ప్రధాన రహదారి 1.00.00.000 రూపాయలతో సీసీ రోడ్డు నిర్మించాం**



కళ్యాణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 29 మహర్షి వాల్మీకి విగ్రహానికి పైకప్పు నిర్మాణనికి 1,00,000 రూపాయలు విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే.యల్లమ్మ ఆలయానికి 50,000 రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే.ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి రెండేళ్ల సంక్షేమం,అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలు అందించిన ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు.రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమంగా చేస్తూ రాష్ట్రాన్ని గాడిన పెడుతూ అన్ని వర్గాలకు అండగా నిలుస్తోందని, ఏ ఇంటికి వెళ్లి అడిగిన రెండేళ్ల పాలనపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు. పేర్కొన్నారు..నేడు కుందుర్పి



మండలం తెనగల్లు గ్రామంలో రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి తెలియజేస్తూ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ తెలుసుకునేందుకు చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి, పార్టీ పరిశీలకుడు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ కి టీడీపీ నాయకులకు మండల టీడీపీ నాయకులు, గ్రామస్థులు గజమాలతో ఘన స్వాగతం పలకగా మహర్షి వాల్మీకి విగ్రహానికి, అంబెద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, పార్టీ జెండా ఎగురవేసి అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు. మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం సంక్షేమం పేరుతో అప్పులు చేసి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక వైపు అభివృద్ధి చేస్తూ, ఎక్కడా కూడా సంక్షేమ పథకాలను ఆపకుండా అందిస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే ఒక మోడల్ గా నిలిపారని పేర్కొన్నారు.వైసీపీ ప్రభుత్వంలో ఒక్క గ్రామంలో కూడా సీసీ రోడ్లు కూడా వేయలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామంలో ప్రధాన రహదారిని కోటి రూపాయలు వెచ్చించి సీసీ రోడ్డు వేయడం జరిగిందని, కాలనీల్లో కూడా సీసీ రోడ్లు వేస్తామని తెలిపారు..వీరశైవ లింగాయత్ ల విన్నపం మేరకు యల్లమ్మ ఆలయ అభివృద్ధికి స్వంత నిధులు 50,000 రూపాయలను వారికి అందజేశారు..గ్రామంలో ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి పైకప్పు నిర్మాణం కోసం తన వంతుగా 1,00,000 రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారు.

# ఆర్టీఐ కమిషన్ కార్యాలయంలోనే కమిషనర్లపై ఆర్టీఐ అస్త్రం!

**నలుగురు కమిషనర్ల కేసులు.. పెనాల్టీలు.. షోకాజ్ నోటీసులపై పూర్తి లెక్కలు ఇవ్వాలని దుర్గం శరత్ చంద్ర డిమాండ్**

**పీ.వీ. శ్రీనివాసరావు మోసిన పర్వీన్ బోరెడ్డి అయోధ్య రెడ్డి వైష్ణవి మోర్ల పూర్తి సమాచారం ఇవ్వాలని ఆర్టీఐ దరఖాస్తు**




హైదరాబాద్ ఆగస్టు 29 ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ హైదరాబాద్: ప్రజలకు సమాచార హక్కును అందించాల్సిన తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయంలోనే ఇప్పుడు సమాచార హక్కు అస్త్రం ప్రయోగించబడింది. రాష్ట్ర సమాచార కమిషన్‌లో విధులు నిర్వహిస్తున్న నలుగురు సమాచార కమిషనర్లు పీ.వీ. శ్రీనివాసరావు, మోసిన పర్వీన్, బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మోర్లకు సంబంధించిన కేసుల విచారణ, పెనాల్టీలు, షోకాజ్ నోటీసులు, పెండింగ్ అప్పీళ్లు, ఉత్తర్వులు తదితర అంశాలపై పూర్తి రికార్డులు ఇవ్వాలని ఆర్టీఐ యాక్టివిస్టు దుర్గం శరత్ చంద్ర కమిషన్ కార్యాలయంలోని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారికి ఆర్టీఐ దరఖాస్తు సమర్పించారు.సమాచార హక్కు చట్టం--2005లోని సెక్షన్ 19(3) కింద ప్రతి కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఇప్పటి వరకు ఎన్ని అప్పీళ్లు స్వీకరించారు, వాటిలో ఎన్ని విచారణకు వచ్చాయి, ఎన్ని పరిష్కరించారు, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి అనే పూర్తి గణాంకాలను ఇవ్వాలని శరత్ చంద్ర కోరారు. అంతేకాకుండా ఆయా కమిషనర్లు విచారణ చేసిన కేసులు ఏయే జిల్లాలు, ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలకు సంబంధించినవో శాఖలు--జిల్లాల వారీగా వివరాలు, అందుబాటులో ఉన్న రికార్డుల ధృవీకరించిన నకళ్లను ఇవ్వాలని కోరారు.ఆర్టీఐ నిబంధనలను ఉల్లంఘించినట్లు విచారణలో తేలిన పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులపై ఎంతమందికి పెనాల్టీలు విధించారు? మొదటి అప్పిలేట్ అధికారులు బాధ్యతలు నిర్వర్తించకపోవడం లేదా విచారణకు హాజరుకాకపోవడంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఒక్కో కమిషనర్ ఎన్ని షోకాజ్ నోటీసులు జారీ చేశారు? నోటీసులకు అధికారులు ఇచ్చిన సమాధానాలు ఏమిటి? వాటిపై తదుపరి చర్యలు ఏమిటి? అనే ప్రశ్నలకు రికార్డు ఆధారిత సమాధానాలు ఇవ్వాలని దరఖాస్తులో కోరారు.సెక్షన్ 19.8, 20..1, 20..2కింద కమిషనర్లు ఉపయోగించిన అధికారాలు, విధించిన జరిమానాలు, వసూలైన పెనాల్టీ మొత్తాలు ప్రభుత్వ ఖజానాలో జమ అయిన వివరాలు, సంబంధిత రసీదులు, ఉత్తర్వుల ధృవీకరించిన కాపీలను కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సమాచార హక్కు చట్టం సెక్షన్ 18, 19 కింద రికార్డుల తనిఖీ లేదా ఇతర చర్యలు తీసుకున్న సందర్భాల వివరాలను కోరారు.ఇదే సమయంలో గతంలో కమిషన్ కార్యాలయంలో తాను సమర్పించిన ఆర్టీఐ దరఖాస్తుల పరిస్థితిపైనా శరత్ చంద్ర ప్రశ్నలు సంధించారు. 04-05-2026న సమర్పించిన దరఖాస్తుకు సంబంధించి 13-08-2026న జారీ చేసిన నోటీసు, 24-08-2026న ఉదయం 10.30 గంటలకు హాజరుకావాలని జారీ చేసిన నోటీసులు, కేసు నంబర్ 9925 విచారణ సమయంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి, అప్పిలేట్ అధికారి హాజరయ్యారా లేదా అనే వివరాలను కోరారు. హాజరుకాకపోతే అధికారిక కారణాలు ఏమిటి, హాజరై ఉంటే అందుకు సంబంధించిన రికార్డులు లేదా సీసీటీవీ ఫుటేజీ లభ్యత ఏమిటి అనే అంశాలపై కూడా సమాచారం కోరారు.అదేవిధంగా 03-02-2026న సమర్పించిన దరఖాస్తుకు సంబంధించిన కేసు నంబర్ 2501/2026, 16-07-2026న సమర్పించిన దరఖాస్తు, 28-07-2026న సమర్పించిన రెండు దరఖాస్తుల ప్రస్తుత స్థితి, సెక్షన్ 18, 19..3, 20..1, 20..2 కింద సమర్పించిన దరఖాస్తులు ఏ అధికారి వద్ద ఎంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి, పెండింగ్‌కు కారణాలేమిటి అనే వివరాలను కూడా పాయింట్ వారీగా ఇవ్వాలని కోరారు.తాను అడిగిన ప్రతి అంశానికి పాయింట్ వారీగా లిఖితపూర్వక సమాచారం ఇవ్వాలని, సాధారణ సమాధానాలతో సరిపెట్టకుండా అందుబాటులో ఉన్న సంబంధిత రికార్డులు, నోటీసులు, ఉత్తర్వులు, నివేదికలు, పెనాల్టీ వివరాల ధృవీకరించిన నకళ్లను అందించాలని దుర్గం శరత్ చంద్ర కోరారు. సమాచార హక్కును అమలు చేసే సంస్థ తన స్వంత పరిపాలనా వ్యవహారాల్లో పారదర్శకతను ఎలా పాటిస్తుందన్నది ఈ దరఖాస్తుతో ప్రశ్నార్థకంగా మారిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఆర్టీఐ దరఖాస్తుపై పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి ఎలాంటి సమాధానం ఇస్తారన్నదే ఇప్పుడు ప్రధానంగా మారింది

EDITOR, Printed, Published and Owned by KOTLAPALLI FOUZIYAPrinted at Mis FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,SREEKANTAPURAM,HINDUPUR,SRI SATYA SAI,ANANTHAUR,ANDHPRADESH-515201.Cell7668886666Printing Press: FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,LAKSHMIPURAM,HINDUPUR,SRI SATYASAI,ANAN THAUR, ANDHPRADESH- 515201.RNI Regd No APTEL/26/A0016

* RNI. APTEL/2018/76797 * RNI. APTEL/2019/15838 www.rtiexpressnews.com తెలుగుదిన/మాసపత్రిక

## వ్యాయామ అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం




కళ్యాణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 29 స్థానిక ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న వ్యాయామ అతిథి అధ్యాపక పోస్టు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. హర్షలత తెలిపారు.అభ్యర్థులు కనీసం 55 శాతం మార్కులతో వ్యాయామ విద్యలో స్నాతకోత్తర విద్యను పూర్తి చేసి ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర అర్హత పరీక్ష, జాతీయ అర్హత పరీక్ష లేదా పరిశోధనా పట్టా కలిగిన వారికి ఎంపికలో తొలి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.మౌఖిక పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తామని వివరించారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ అసలు విద్యార్హత ధ్రువపత్రాలతో పాటు వాటి రెండు ప్రతులను తీసుకుని ఈ నెల 31న కళాశాలలో నిర్వహించే ముఖాముఖి పరీక్షకు నేరుగా హాజరు కావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ పి. హర్షలత కోరారు.ప్రిన్సిపల్ హర్షలత విలేకరులకు సమాచారం ఇవ్వదు వార్తలు పంపండి అని వారు పంపించినదే వేదం అంటూ వాట్సప్ గ్రూపులలో పంపుతారు. ప్రిన్సిపల్ పనితీరుపై పిల్లలలోనూ అసంతృప్తిగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. సమయపాలన ఉండదు.నేను చెప్పేది వార్తలు రాయాలంటూ క్రింది స్థాయి ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేస్తున్నారని ఆరోపణలు.

## కళాశాల ప్రిన్సిపాల్ పనితీరుపై విమర్శలు?
## సమాచారం ఇవ్వకుండా.. పంపిన ప్రకటనలకే ప్రచారం?
## సమయపాలనపై విద్యార్థుల్లో అసంతృప్తి ఉందన్న ఆరోపణలు




కళ్యాణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 29స్థానిక ఎస్‌వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. హర్షలత పనితీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి. కళాశాలలో జరిగే కార్యక్రమాలు, విద్యా సంబంధిత అంశాలపై విలేకరులకు నేరుగా సమాచారం ఇవ్వకుండా, కార్యాలయం నుంచి సిద్ధం చేసి పంపించే ప్రకటనలనే వార్తలుగా ప్రచురించాలని భావిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.కళాశాల పరిపాలన, విద్యార్థుల సమస్యలు, ఇతర అంశాలపై సమాచారం తెలుసుకునేందుకు విలేకరులు ప్రయత్నించినప్పుడు సరైన స్పందన ఉండడం లేదని కొందరు ఆరోపిస్తున్నారు. తాము పంపించే సమాచారాన్నే యథాతథంగా వార్తలుగా ప్రచురించాలని, ఇతర అంశాలపై వార్తలు రాయకూడదన్న ధోరణిలో వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.కళాశాల ప్రిన్సిపాల్ సమయపాలనపై కూడా విద్యార్థుల్లో అసంతృప్తి ఉందన్న సమాచారం విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. కళాశాల నిర్వహణలో సమయపాలన పాటించడం లేదని,విద్యార్థుల సమస్యలపై తక్షణ స్పందన కరవవుతోందని కొందరు విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.అదేవిధంగా, తాను చెప్పిన విధంగానే వార్తలు రాయాలంటూ దిగువ స్థాయి ఉద్యోగులకు సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీనివల్ల కళాశాల వ్యవహారాల్లో స్వేచ్ఛగా సమాచారం అందించే పరిస్థితి లేకుండా పోతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## అనంతపురం జిల్లాలో తాగునీరు సాగునీటి సమస్యలపై
## నిరంతరం పోరాడుతున్న నాయకుడు డా. తలారి రంగయ్య



**కళ్యణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 29కరువు నేల అయిన అనంతపురం జిల్లాకు తాగునీరు, సాగునీరు అత్యంత ప్రాధాన్య అంశాలు అని ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ, ప్రజల తరఫున గళమెత్తుతున్న నాయకుడు, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎంపీ డా. తలారి రంగయ్య ప్రస్తుతం అనంతపురం జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో తాగునీటి కొరత, భూగర్భ జలాల తగ్గుదల, సాగునీరు అందక రైతులు ఆందోళన చెందుతున్న పరిస్థితుల్లో డా. తలారి రంగయ్య గారు ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రభుత్వాన్ని**



**ప్రశ్నిస్తున్నారు.ప్రతి గ్రామానికి తాగునీరు అందాలి.ప్రతి రైతుకు సాగునీరు చేరాలి. హంద్రీ--నీవా, తుంగభద్ర జలాలను రాయలసీమకు పూర్తి స్థాయిలో అందించాలి.బి కరువు ప్రభావిత రైతులకు తక్షణ సహాయం అందించాలిపంట నష్టపోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలి.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, రైతు సంక్షేమమే లక్ష్యంగా డా. తలారి రంగయ్య ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తున్నారు.నీరు ఉంటేనే రైతు బతుకుతాడు.రైతు బతికితేనే అనంతపురం అభివృద్ధి చెందుతుంది" అనే సంకల్పంతో డా. తలారి రంగయ్య ముందుకు సాగుతున్నారు.అనంతపురం జిల్లా తాగునీరు, సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కార్యాచరణ ప్రకటించాలని వైఎస్సార్సీపీ డిమాండ్ చేస్తోంది.ప్రజల కోసం పోరాటం.రైతుల కోసం ఉద్యమం.ఇదే డా. తలారి రంగయ్య లక్ష్యం.ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి శింగనమల నియోజకవర్గం సమన్వయా కర్త, డా. సాకే శైలజానాథ్, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వై. విశ్వేశ్వర రెడ్డి,తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు**

## అక్షర శ్రీ స్కూల్‌పై
## సమగ్ర విచారణ జరపాలి: డిఎస్ఎఫ్ డిమాండ్

స్థానిక ఎంఈఓ ఇంద్రావతికి వినతిపత్రం అందజేత



ఆదోని నియోజకవర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ఆగస్టు 29?ఆదోని: ఆదోని పట్టణంలోని అక్షర శ్రీ నివాస పాఠశాల నిర్వహణపై విద్యాశాఖ అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (డిఎస్ఎఫ్) విద్యార్థి సంఘం



డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఎంఈఓ ఇంద్రావతి గారిని కలసి డిఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు.?ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలు మాట్లాడుతూ... పాఠశాలకు సంబంధించిన కేంద్ర పాఠశాల విద్య బోర్డు (సీబీఎస్ఈ) గుర్తింపు, భవన భద్రత ధృవీకరణ పత్రం, అగ్నిమాపక భద్రత అనుమతి పత్రంలతో పాటు ఇతర ప్రభుత్వ అనుమతులు సక్రమంగా ఉన్నాయో లేదో అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించాలని కోరారు.?ముఖ్యంగా, పాఠశాలలో ఒకవైపు భవన నిర్మాణ పనులు జరుగుతుండగానే తరగతులు నిర్వహించడం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది భద్రతా నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టాలన్నారు.

### డిఎస్ఎఫ్ ప్రధాన డిమాండ్లు:

పాఠశాల సీబీఎస్ఈ గుర్తింపు మరియు ప్రభుత్వ అనుమతుల పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి.

భవన భద్రత మరియు అగ్నిమాపక భద్రత ధృవీకరణ పత్రాల చెల్లుబాటును పరిశీలించాలి.?నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంగణంలో తరగతులు నిర్వహించడంపై వెంటనే స్పందించి విద్యార్థుల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలి.విచారణలో నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే పాఠశాల యాజమాన్యంపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు చరణ్, చంటి, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్వో వాటర్ ప్లాంట్ కు భూమిపూజ చేసిన
## ఎమ్మెల్యే అమిలినేని ఎస్సార్సీ ట్రస్ట్ ద్వారా నిర్మాణం





కళ్యణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 29అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం కరిగానిపల్లి గ్రామంలోని ప్రతి ఒక్క వ్యక్తికి శుద్ధమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఎస్సార్సీ ట్రస్ట్ నిధుల ద్వారా ఏర్పాటు చేయనున్న ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి టీడీపీ నాయకులు, స్థానిక గ్రామ నాయకులతో కలసి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.

## ప్రజా సమస్యల
## సత్వర పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

ప్రజా దర్బార్‌కు భారీగా తరలివచ్చిన ప్రజలు -- సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ



నెల్లిమర్ల నియోజకవర్గం ఆగస్ట్ 29 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని,వాటిని సత్వరమే పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తెలిపారు. నెల్లిమర్లలోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆమె స్వయంగా వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా



రెవెన్యూ, పెన్షన్లు, ఉపాధి అవకాశాలు,విద్యుత్ సమస్యలతో పాటు వివిధ గ్రామాల్లోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన పలు సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రజా దర్బార్‌లో ప్రస్తావనకు వచ్చిన ముఖ్య సమస్యలు:అల్లాడపాలెం: గ్రామంలో నెలకొన్న లో-వోల్టేజీ సమస్యను పరిష్కరించి, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు లేదా విద్యుత్ లైన్ల ఆధునీకరణ చేపట్టాలని ప్రజలు కోరారు.పశుపం: గ్రామంలోని పాఠశాల భవన నిర్మాణాన్ని వేగవంతం చేసి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని వినతిపత్రం అందజేశారు.తూడెం: మురుగు కాల్వల నిర్మాణం, తాగునీటి సరఫరా వ్యవస్థ మెరుగుదల,నిరుపేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.కుమిలి: గ్రామానికి గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు,శ్మశాన వాటిక నిర్మాణానికి స్థలం కేటాయించి అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరారు.అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ,ప్రజల సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి,యుద్ధప్రాతిపదికన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యుత్,తాగునీరు,రోడ్లు,విద్యా రంగాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు,పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా తెలుగు భాషా, క్రీడా దినోత్సవాలు
## విజేతలకు బహుమతుల ప్రదానం
## చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సందడి




అల్లూరి జిల్లా ?చింతపల్లి ఆర్టిఐ న్యూస్ ఎక్స్ప్రెస్, ఆగస్టు 29 : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం, అంతర్జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. రమణ ఆధ్వర్యంలో కోలాహలంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సత్తా చాటారు. ?తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ డిబేట్ పోటీలు నిర్వహించారు. మాతృభాష ప్రాముఖ్యతను చాటిచెప్పేలా సాగిన ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. మరోవైపు, అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఖో-ఖో, కబడ్డీ, క్రికెట్ తదితర క్రీడల్లో విద్యార్థినీ విద్యార్థులు హోరాహోరీగా తలపడి తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించారు. ?అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పోటీల విజేతలకు ప్రిన్సిపాల్ రమణ చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కేజియా, తెలుగు విభాగం అధ్యాపకుడు ఎం.నాగేంద్రబాబు, ఫిజికల్ డైరెక్టర్ కె.శివరాం కుమార్, ఇతర అధ్యాపక బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బాధను గమనించి వారికి ప్రేమతో కానుకగా అందిస్తున్నా..ఎమ్మెల్యే అమిలినేని



కళ్యణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 29చదువుకు నిలయమైన తెనగల్లు నుంచి డీఎస్సీ ద్వారా 9 మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగం పొందారు ఇది చాలా గొప్ప విషయం.గ్రామంలో తప్పకుండా లైబ్రరీ ఏర్పాటు చేస్తాం.ఉపాధ్యాయులను ఎవరి సంకనాకడానికి ప్రజావేదికకు వెళ్లారు అని మాట్లాడిన రంగయ్య నువ్వు ఎక్కడికి వెళ్లి ఎవరి సంకనాకుతున్నావ్.వేల కోట్లు ఖర్చు చేసి పూర్తి చేసిన వెలిగొండను రేపు ప్రజలకు అంకితం చేయనున్న ముఖ్యమంత్రి.కష్టపడి సంపాదించాం..లంచాలు తీసుకోలేదు..భూ కబ్జాలు చేయలేదు.యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడం కోసం మా యువ నాయకుడు నారా లోకేష్ గారు పనిచేస్తున్నారు.మంత్రిగా ఉండి కూడా ఒక్కరోజు కూడా బీటీపీని పట్టించుకోలేదు.మన పట్టా భూముల పాసుపుస్తకాలపై జగన్ తన బొమ్మ వేసుకున్నాడు.మరో అవకాశం ఇచ్చి ఉంటే మన భూములను కూడా మనకు కాకుండా చేసిఉండేవాడు.సైకిళ్ల పంపిణీ వెనుక ఎస్సార్సీ సంస్థ చైర్మన్ రాజగోపాల్, వెంకటేష్, యస్వంత్, ధర్మతేజ, అవినాష్ అందులో పనిచేస్తున్న 7000 మంది కష్టం ఉంది.ఎస్సార్సీ సంస్థ సహకారంతో 5 కోట్ల రూపాయలతో 7300 సైకిళ్లు అందిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని.అమ్మవడి అంటూ ఒక్కరికి ఇస్తే..కూటమి ప్రభుత్వంలో ఎంతమంది చదువుతుంటే అందరికి తల్లికివందనం.కష్టపడి చదివి డీఎస్సీలో ఉద్యోగం సాధిస్తే వారిని అవమానిస్తున్నారు.ఐదేళ్లు గ్రామాలలో ఏ అభివృద్ధి చేశారో చూపిస్తే వారికి సన్మానం చేస్తా.ప్రధాని మోడీ సహకారంతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి లోకేష్ .అభివృద్ధికి బాటలు వేస్తున్నారు.విద్యార్థులు బ్యాగులు మోసుకుని కిలోమీటర్ల కొద్ది నడుస్తూ పాఠశాలకు వెళ్లడం చూసి మనసు చలించిపోయిందని అందుకోసమే ఎస్సార్సీ ట్రస్ట్ ద్వారా పిల్లల కష్టాలు తీర్చాలని 9,10తరగతులు, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ప్రేమతో కానుకగా సైకిళ్లు అందిస్తున్నామనిఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు. పేర్కొన్నారు..నేడు కుందుర్పి మండలం తెనగల్లు విద్యార్థులకు అమిలినేని విద్యాచక్రం పథకం ద్వారా ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, పార్టీ పరిశీలకుడు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ. ముఖ్యఅతిథులు గా పాల్గొని స్థానిక విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, మండల టీడీపీ నాయకులు, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో అందించారు..ఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు .మాట్లాడుతూ చదువులకు నిలయమైన తెనగల్లు గ్రామంలో చాలా కష్టపడి కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల మందికి పైగా పరీక్ష రాస్తే 16,500 మంది ఉద్యోగాలు పొందితే అందులో ఈ గ్రామం నుంచి 9 మంది ఉద్యోగాలు సాధించడం చాలా గొప్ప విషయమని, అలాంటి కష్టపడి సాధించిన ఉపాధ్యాయులపై అసత్య ఆరోపణలు చేసి వారిని, వారి కుటుంబాన్ని అవమానపరిచే విధంగా వైసీపీ నాయకులు మాట్లాడటం దుర్మార్గం అన్నారు..గ్రామానికి చెందిన భారతి అనే పేద విద్యార్థి న్యాయ విద్య చదివించే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ. సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకువచ్చి ఉన్నత చదువులు చదివిన యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారని, ఎంతో కష్టపడి నానా ఇబ్బందులు పడి చదివి డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధిస్తే వైసీపీ గొడ్డలి పార్టీ నాయకులు డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులు అందరూ కర్నూల్ కొండారెడ్డి బురుజు దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగిందని, ఏపీపీఎస్ లో తమ అనుకూలం ఉన్న వారికి ఉద్యోగాలు కల్పించడాన్ని ఎక్కడ బయటకు తీస్తారో అని డీఎస్సీ అక్రమాలు అంటూ అసత్య ప్రచారాలు చేసుకుంటున్నారని, తప్పకుండా అందులో ఎవరున్నా ప్రభుత్వం ఉపేక్షించే ప్రసక్తే లేదని..గత ఐదేళ్లు మంత్రిగా ఉన్న ఉషాశ్రీ బీటీపీ ప్రాజెక్టును పట్టించుకున్న పాపాన పోలేదని, రంగయ్య ఉపాధ్యాయులు ప్రజావేదికలో సంకనాకడానికి వెళ్ళారా అంటూ అసభ్య పదజాలంతో మాట్లాడి ఉపాధ్యాయులను అవమానించారని, ప్రజావేదిక అంటే ప్రజా సమస్యలు పరిష్కరించే వేదిక అన్న విషయం తెలుసుకోకుండా మీ నాయకుడు అలాంటి ప్రజావేదికను కూల్చి పాలన సాగించారని, నువ్వు అక్కడికి వెళ్లి ఎవరి సంకనాకడానికి వెళ్ళావో చెప్పాలన్నారు.మరో పదిహేను ఏళ్ళు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని తప్పకుండా అందరం కలసి కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.ల

ఆర్టిఐ
* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
తెలుగుదిన/మాసపత్రిక
RTI EXPRESS ఎక్స్ ప్రెస్



## తెలుగు వెలుగు... తరతరాలకు వెలుగు

## మాతృభాష పరిరక్షణే మనందరి బాధ్యత

## తెలుగు భాష వైభవాన్ని కాపాడేందుకు యువత ముందుకు రావాలి




అల్లూరి జిల్లా చింతపల్లి, ఆర్టిఐ న్యూస్ ఎక్స్ప్రెస్ ఆగస్టు 29:తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాష గొప్పతనాన్ని, మాధుర్యాన్ని, సాహిత్య వైభవాన్ని గుర్తుచేసుకుంటూ పలువురు భాషాభిమానులు, విద్యావేత్తలు, సాహితీవేత్తలు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు భాష కేవలం సంభాషణకు మాత్రమే పరిమితం కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్ర, జీవన విధానానికి ప్రతిబింబంగా నిలుస్తోందని పేర్కొన్నారు.తెలుగు భాష అభివృద్ధికి విశేష కృషి చేసిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవడం జరిగింది. వ్యవహారిక భాషను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆయన చేసిన కృషి తెలుగు భాషా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని భాషాభిమానులు పేర్కొన్నారు.మాతృభాషను మరచిపోకూడదుప్రస్తుత ఆధునిక కాలంలో ఇతర భాషల ప్రభావం పెరుగుతున్నప్పటికీ, ప్రతి ఒక్కరూ తమ మాతృభాషను గౌరవించి, దాని ప్రాధాన్యతను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తెలుగు చదవడం, రాయడం, మాట్లాడడంతో పాటు తెలుగు సాహిత్యాన్ని, పద్యాలను, జానపద కళలను తెలుసుకోవాలని సూచించారు.డిజిటల్ యుగంలోనూ తెలుగు పరిమళంసాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో తెలుగు భాషను డిజిటల్ ప్రపంచంలో మరింత విస్తృతంగా ఉపయోగించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా, వెబ్‌సైట్లు, మొబైల్ అప్లికేషన్లు, విద్యా రంగంలో తెలుగు వినియోగాన్ని పెంచితే భావితరాలకు భాషను మరింత చేరువ చేయవచ్చన్నారు."భాషను కాపాడటం అంటే మన సంస్కృతిని, మన మూలాలను కాపాడటమే" అని పేర్కొంటూ తెలుగు భాష అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగు భాషను ప్రేమిద్దాం... గౌరవిద్దాం... భావితరాలకు అందిద్దాం అని భాషాభిమానులు ఆకాంక్షించారు

## కామవరపుకోట మండలం తడికలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ నందు తెలుగు భాష దినోత్సవం క్రీడ దినోత్సవం వేడుకలు



ఏలూరు జిల్లా, కామవరపు కోట, ఆగస్టు 29 ( ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ నందు తెలుగు భాష దినోత్సవం క్రీడా దినోత్సవం వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అంగులూరి సర్వేశ్వరరావు వారి ఆధ్వర్యంలో



ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమాలు విద్యార్థులందరినీ ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తెలుగు భాష దినోత్సవం క్రీడా దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది తెలుగు భాష కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని వివరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఆ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది.

## ఎల్ ఎన్ డి పేట ప్రభుత్వ పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేసిన గుబ్బా రాంబాబు..

"విద్యార్థుల కోసం గుబ్బా రాంబాబు తమ వంతు సహాయం"



**పోలవరం ఆగస్టు 29( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)పోలవరం మండలం లక్ష్మీనారాయణ దేవి పేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనేందుకు పాఠశాల ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు క్రీడా దినోత్సవం , తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులుగుబ్బా రాంబాబు పాఠశాల విద్యార్థులకు క్యారం బోర్డులు, వాలీబాల్ కిట్‌తో పాటు ఇతర ఆట వస్తువులను**



స్వయంగా కొనుగోలు చేసి పాఠశాలకు అందజేశారు.చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతో అవసరం. మన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు అందించి, వారి ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని గుబ్బా రాంబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామ కమిటీ అధ్యక్షులు ఇల్లా సత్యనారాయణ, బీసీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ చిక్కాల వెంకటేష్, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు తెలె నరసింహమూర్తి, బూత్ ఇంచార్జ్ శ్రీనివాస్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంపై మండల రివ్యూ సమావేశం..

ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నాయకులు కృషి చేయాలి..బోరగం శ్రీనివాస్




పోలవరం ఆగస్టు 29( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బోరగం శ్రీనివాస్ అధ్యక్షతన డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంపై మండల స్థాయి రివ్యూ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో జరుగుతున్న డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం తీరును, ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాల పురోగతిని నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు. ప్రజలతో మమేకమై పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని బోరగం శ్రీనివాస్ సూచించారు.రాబోయే రెండు మూడు రోజుల్లో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ప్రతి బూత్ పరిధిలో బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు.ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు, అవసరాలు, స్థానికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని వాటిని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ముఖ్యంగా ప్రతి బూత్‌లో పార్టీ కార్యకర్తలు చురుకుగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి బూత్‌లో పార్టీ బలోపేతానికి క్రమశిక్షణతో పనిచేయాలని, నాయకులు మరియు కార్యకర్తల మధ్య సమన్వయం మరింత పెంచుకోవాలని బోరగం శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ప్రజల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునే విధంగా సంబంధిత నాయకులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల స్థాయి నాయకులు, బూత్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు పాల్గొని, డోర్ టు డోర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తమ సూచనలు, అభిప్రాయాలను తెలియజేశారు.ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేసి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని, ప్రజలతో పార్టీకి ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.పోలవరం మండల పార్టీ అధ్యక్షులు మంగిన వెంకట రమణ( కొండ ), నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, ఐటిడిపి అధ్యక్షులు కోడి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు పూడి వెంకట్రావు, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పిల్లి నాగరాజు, సీనియర్ నాయకులు కుంచే దొరబాబు, గుబ్బా రాంబాబు, డోకల నాగేశ్వరరావు, జల్లేపల్లి జితేంద్ర, పట్నాల నారాయణరావు, జల్లేపల్లి సుబ్బారావు, రెల్లి కొండబాబు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు..



పోలవరం ఆగస్టు 29( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)పోలవరం మండలం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవహారిక భాష పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి



చిత్ర పటానికి, భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎంఈఓ ఎల్ సత్యనారాయణ మాట్లాడుతూ వాడుక తెలుగుకు కొత్త వెలుగునిచ్చిన విశిష్ట భాషావేత్త గిడుగు వెంకట రామమూర్తి పంతులు భాషా సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ప్రజలు మాట్లాడే భాషకు విద్యా, సాహిత్య రంగాల్లో సముచిత స్థానం కల్పించేందుకు గిడుగు వెంకట రామమూర్తి పంతులు చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు.గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందన్నారు.హాకీ మాంత్రికుడిగా గుర్తింపు పొందిన ధ్యాన్ చంద్ పదహారేళ్ల ప్రాయంలోనే ఒక సాధారణ సిపాయిగా ఆర్మీలో చేరారు. ఆ తర్వాతే ధ్యాన్ చంద్ లోని అసలైన క్రీడాకారుడు మేల్కొన్నాడు. చీకటిని చీల్చుకుంటూ వచ్చిన ఆ వెలుతురే యావత్ క్రీడా ప్రపంచాన్ని తన వైపు తిప్పుకున్న 'మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని 'జాతీయ క్రీడా దినోత్సవం' జరుపుకుంటున్నాం అన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి యువత మంచి క్రీడాకారులుగా ఎదగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే లక్ష్మీకాంతం, క్రీడా ఉపాధ్యాయులు సురేష్, నగేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు..






పోలవరం ఆగస్టు 29( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)పోలవరం మండలం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవహారిక భాష పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి చిత్ర పటానికి, భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎంఈఓ ఎల్ సత్యనారాయణ మాట్లాడుతూ వాడుక తెలుగుకు కొత్త వెలుగునిచ్చిన విశిష్ట భాషావేత్త గిడుగు వెంకట రామమూర్తి పంతులు భాషా సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ప్రజలు మాట్లాడే భాషకు విద్యా, సాహిత్య రంగాల్లో సముచిత స్థానం కల్పించేందుకు గిడుగు వెంకట రామమూర్తి పంతులు చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు.గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందన్నారు.హాకీ మాంత్రికుడిగా గుర్తింపు పొందిన ధ్యాన్ చంద్ పదహారేళ్ల ప్రాయంలోనే ఒక సాధారణ సిపాయిగా ఆర్మీలో చేరారు. ఆ తర్వాతే ధ్యాన్ చంద్ లోని అసలైన క్రీడాకారుడు మేల్కొన్నాడు. చీకటిని చీల్చుకుంటూ వచ్చిన ఆ వెలుతురే యావత్ క్రీడా ప్రపంచాన్ని తన వైపు తిప్పుకున్న 'మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని 'జాతీయ క్రీడా దినోత్సవం' జరుపుకుంటున్నాం అన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి యువత మంచి క్రీడాకారులుగా ఎదగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే లక్ష్మీకాంతం, క్రీడా ఉపాధ్యాయులు సురేష్, నగేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## గిరిజనుల మొక్కలు పక్కదోవ... పారదర్శకంగా పంపిణీ చేయాలని కట్టువీధి గ్రామస్తుల డిమాండ్

అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం, ఎంపీడీవోకు లిఖితపూర్వక ఫిర్యాదు



అల్లూరి జిల్లా చింతపల్లి ఆర్టిఐ న్యూస్ ఎక్స్ప్రెస్, ఆగస్టు 29:గిరిజనుల అభివృద్ధి కోసం ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేసిన మొక్కల పంపిణీలో భారీ అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని బెన్నవరం పంచాయతీ పరిధిలోని కట్టువీధి గ్రామస్తులు ఆరోపించారు. తమకు కేటాయించిన మొక్కలను దారి మళ్లించి అమ్ముకుంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. కట్టువీధి గ్రామానికి చెందిన 21 మంది గిరిజన లబ్ధిదారులకు ఎన్‌ఆర్జీఎస్ ద్వారా సిల్వర్ ఓక్ మొక్కలు మంజూరయ్యాయి. అయితే, సంబంధిత సిబ్బంది ఈ మొక్కలను స్థానిక లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా, పక్క గ్రామాల వారికి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఈ అక్రమాలపై ఉపాధి హామీ టీఏ, వీఆర్పీలను నిలదీయగా.. "మీకు ఇష్టమైన చోట ఫిర్యాదు చేసుకోండి" అంటూ నిర్లక్ష్యంగా బదులిస్తున్నారని వాపోయారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న టీఏ, వీఆర్పీల తీరుపై గ్రామస్తులు మండిపడ్డారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే మండల పరిషత్ అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా, లబ్ధిదారులకు పొంతనలేని సమాధానాలు చెబుతున్న సదరు సిబ్బందిని తక్షణమే విధుల నుంచి తొలగించి, వారి స్థానంలో కొత్తవారిని నియమించాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క లబ్ధిదారుడికి అన్యాయం జరగకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా మొక్కల పంపిణీ జరిగేలా ఉన్నతాధికారులు చొరవ చూపాలని, తమ గ్రామానికి కేటాయించిన మొక్కలను వెంటనే సరఫరా చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కట్టువీధి గ్రామస్తులు ఎస్. జోసెఫ్, ఎస్. చిన్నబ్బాయి, ఇ. బాలకృష్ణ, వి. శాంసన్, ఎం. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## జాడుపూడి కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన వైఎస్సార్సీపీ సమన్వయకర్త శ్యామ్ ప్రసాద్ రెడ్డి

ఆగస్టు,28(ఆర్టిఐ ఎక్స్ప్రెస్) శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రతినిధి హేమరాజు )విద్యార్థినుల ఆరోగ్యం, మౌలిక వసతులపై ఆందోళన -- సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన శ్యామ్ ప్రసాద్ రెడ్డికంచిలి : జాడుపూడి కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారన్న సమాచారం నేపథ్యంలో, పలువురు వైద్యుల ద్వారా అందిన వివరాల మేరకు వైఎస్సార్సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త సాడి శ్యామ్ ప్రసాద్ రెడ్డి కళాశాలను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ అనుమతితో విద్యాలయంలోని వసతులు, పారిశుద్ధ్యం, విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా సిబ్బంది తమ విధులను చక్కగా నిర్వహిస్తున్నారని శ్యామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. అయితే విద్యార్థినులకు సంబంధించిన పలు మౌలిక వసతుల సమస్యలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.విద్యాలయంలో మొత్తం 230 మందికి పైగా బాలికలు ఉండగా, అందులో సుమారు 80 మంది ఇంటర్మీడియట్ విద్యార్థినులు ఉన్నారని తెలిపారు.







**సందర్శనలో గుర్తించిన ప్రధాన సమస్యలు ఇవి:**

**మొత్తం 40 టాయిలెట్లలో కేవలం 10 మాత్రమే ఉపయోగంలో ఉండగా, మిగిలినవి పాడై ఉన్నాయి.**

**టాయిలెట్ల నుంచి వచ్చే మురుగు నీరు విద్యార్థినుల విశ్రాంతి గదుల వైపు చేరుతున్న పరిస్థితి ఉంది.**

విద్యాలయంలో సీసీటీవీ అందుబాటులో లేకపోవడం గమనించారు. తాగునీటి కోసం ఏర్పాటు చేసిన రెండు ఆర్వో ప్లాంట్లలో ఒకటి పూర్తిగా పాడై ఉండగా, మరొకటి సరిగా పనిచేయడం లేదు. కిచెన్, భోజన ప్రాంతాల్లోని టైల్స్ స్లిప్పరీగా ఉండటంతో జారి పడే ప్రమాదం ఉంది. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన వసతి గదులకు ఇటీవల కొత్త భవనం ప్రారంభించినప్పటికీ, సరైన ప్రహరీ, గేట్ లేకపోవడంతో విద్యార్థినులు ఇప్పటికీ పాత ఇరుకు గదులలోనే ఉండాల్సిన పరిస్థితి ఉంది. కెమిస్ట్రీ ల్యాబ్ ఏర్పాటు ఇంకా పూర్తికాలేదు. కంప్యూటర్ ల్యాబ్, సంబంధిత ఫ్యాకల్టీ అందుబాటులో లేదు. విద్యార్థినులకు క్రమం తప్పకుండా జరగాల్సిన వైద్య పరీక్షలు సజావుగా జరగడం లేదని తెలిపారు. విండో మెష్‌లు పాడై ఉన్నాయి. సీలింగ్ ఫ్యాన్లు సరిపడా లేకపోవడంతో పాటు, ఉన్న వాటిలో కొన్ని సరిగా పనిచేయడం లేదు. సెప్టిక్ ట్యాంక్‌ను సకాలంలో శుభ్రం చేయకపోవడంతో డ్రైనేజీ నిండిపోవడం, టాయిలెట్ పైప్‌లైన్ బ్యాకప్ కావడం, ఓవర్‌ఫ్లో అవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని గుర్తించారు. ఇంటర్మీడియట్ విద్యార్థినులకు సరిపడా క్లాస్‌రూమ్ బెంచీలు లేకపోవడంతో నేలపై కూర్చొని చదువుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. పలువురు విద్యార్థినులు తరచూ జ్వరాలు, చర్మ సంబంధిత సమస్యలు, ఎముకల నొప్పులతో బాధపడుతున్నట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు.విద్యార్థినుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఈ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతూ, సందర్శనలో గుర్తించిన అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు శ్యామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో , నర్తు నరేంద్ర యాదవ్, ఆశి పురుషోత్తం రెడ్డి, జాడుపూడి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 31న చిన్నగెడ్డలో 'మీకోసం'

## తప్పనిసరిగా హాజరుకావాల్సిన మండల స్థాయి అధికారులు

ఎంపీడీవో సీహెచ్.సీతామహాలక్ష్మి



అల్లూరి జిల్లా చింతపల్లి ఆర్టిఐన్యూస్ ఎక్స ప్రెస్, ఆగస్టు 29 :మండలంలోని చిన్నగెడ్డ గ్రామ పంచాయతీలో ఈ నెల 31వ తేదీ (సోమవారం) 'మీకోసం' (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సీహెచ్.సీతామహాలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ పరిధిలో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఇబ్బందులతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను ఈ వేదిక ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. స్థానికులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే వ్యయప్రయాసలు తప్పించేందుకు, అధికారులే నేరుగా ప్రజల వద్దకు వచ్చి సమస్యలను పరిష్కరించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరుకావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ గైర్హాజరు కావొద్దని స్పష్టం చేశారు. అధికారులు, ప్రజలు సమన్వయంతో వ్యవహరించి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు. పంచాయతీ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి సత్వర పరిష్కారం పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## రీ సర్వే ను వేగవంతం చేయాలి తాసిల్దార్ రామానాయుడు.




ఒంగోలు ఆగస్టు29(ఆర్టిఐ (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)కొత్తపట్నం గ్రామంలో అల్లూరు రెవెన్యూ పరిధిలో జరుగుతున్నట్టు వంటి సర్వేను వేగవంతం చేయాలని కొత్తపట్నంలో గ్రామసభ ను ఏర్పాటు చేసి తెలియజేయడం జరిగింది ముందస్తుగా సమాచారాన్ని పలు విధాలుగా రైతులకు తెలియజేస్తారని సంబంధిత సమయంలో ప్రతి రైతు తమ దగ్గర ఉన్న పూర్తి సమాచారంతో మీ పొలం వద్ద ఉండాలని అప్పుడు రి సర్వే చేయబడుతుందని తెలియజేశారు రైతులు అడిగిన ప్రశ్నలకు తాసిల్దార్ సవేవరంగా వివరించడం జరిగింది ఈ గ్రామసభలో గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు రైతులు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, బాలబాలికల భద్రతే పోలీస్ శాఖ ముఖ్య లక్ష్యం..

సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, సోషల్ మీడియా వినియోగంపై విద్యార్థులకు అవగాహన...

క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలి: అడిషనల్ ఎస్పీ అంకిత సురాన, ఐపీఎస్ ...




బత్తలపల్లి ఆగస్టు 29(ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):-బత్తలపల్లి మండలం ఈదుల ముస్తూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు మహిళలు, బాలబాలికల భద్రత, చట్టాలు, సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, సోషల్ మీడియా వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురాన, ఐపీఎస్, ధర్మవరం డీఎస్పీ జగన్నాథరావు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అంకిత సురాన ఐపీఎస్ గారు మాట్లాడుతూ... మహిళలు, బాలబాలికల రక్షణకు ఉన్న చట్టాలు, హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.విద్యార్థులు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు, ఫొటోలు వంటి సమాచారాన్ని పంచుకోకూడదని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.బాల్యవివాహాలు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, వాటి నివారణలో సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. అలాంటి ఘటనల సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.మహిళలు, బాలికల భద్రత కోసం 'శక్తి యాప్' సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, మహిళల సహాయం కోసం 181, సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం సైబర్ క్రైమ్ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు.విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, ఏకాగ్రతతో వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని అడిషనల్ ఎస్పీ సూచించారు. తాత్కాలిక ఆకర్షణలకు లోనుకాకుండా చదువు, భవిష్యత్తుపై దృష్టి సారించాలని హితవు పలికారు.డీఎస్పీ జగన్నాథరావు మాట్లాడుతూ , మహిళలు బాలబాలికల భద్రతే పోలీస్ శాఖ ముఖ్య ఉద్దేశం అని, ప్రతి ఒక్కరూ సమాజంలో జరుగుతున్న నేరాలు చట్టాలపై తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యతో పాటు ,సమాజం పట్ల బాధ్యత కలిగి ఉంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు.అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు అధికారులు సమాధానాలు అందించి, వారి భద్రతకు సంబంధించిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ప్రభాకర్, ఎస్సై సోమశేఖర్ , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఐసీడీఎస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెలుగు కార్యాలయంలో ముగ్గుల పోటీలు.



ఒంగోలు ఆగస్టు 29(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)కొత్తపట్నం మండలం లో డిఆర్డిఏ వెలుగు కార్యాలయంలో వెలుగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి సూచికగా ఈనెల 29 ,30 తేదీలలో అన్ని గ్రామాలలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే శనివారం ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వెలుగు ఏపిఎం బలగానీ ప్రసాద్ తెలియజేశారు. కొత్తపట్నం, ఈతముక్కల, మడనూరు గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. వెలుగొండ ప్రాజెక్ట్ ప్రారంభించిన తర్వాత సుమారు ఐదు జిల్లాలు కు త్రాగు, వ్యవసాయ నీరు అందుబాటులోకి వస్తుందని తద్వారా సస్యశ్యామలంగా పంటలు పండి రైతులు వ్యవసాయ కూలీలు నిరంతరం జీవనోపాధి దొరుకుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం బలగాని ప్రసాద్ డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాల కృష్ణమూర్తి మరియు ఎస్ జి ఎస్ డబ్ల్యు డిప్యూటీ ఎంపీడీవో జీవి నాగేశ్వరరావు సీసీలు రామారావు,ఝాన్సీ ,సుధాకర్ వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

## : రేషన్ షాపులపై క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానం నిలిపివేయాలి

రేషన్ డీలర్లకు ఇబ్బందులు తప్పవంటూ కౌతాళం తహశీల్దార్‌కు వినతి



కౌతాళం ప్రతినిధి ఆగస్టు 29 (ఆర్‌టీఐ ఎక్స్‌ప్రెస్):రేషన్ షాపుల్లో బియ్యం బస్తాలపై క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానం అమలుతో రేషన్ డీలర్లపై అదనపు పని భారం పడటంతో పాటు సాంకేతిక సమస్యలు ఎదురయ్యేఅవకాశం ఉందని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆందోళన వ్యక్తంచేసింది. ఈ మేరకు కౌతాళంతహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సెప్టెంబర్ నెల నుంచి రేషన్ కార్డుదారులకు పంపిణీ చేసే 10 శాతం బ్రోకెన్ రైస్ బియ్యం బస్తాలపై క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేయాలని రేషన్ డీలర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. మండల స్థాయి స్టాక్ పాయింట్ నుంచి రేషన్ షాపుకు ప్రతి బస్తా దిగుమతి చేసుకునే సమయంలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి స్టాక్‌లో నమోదు చేయడంతో పాటు, పంపిణీ సమయంలో కూడా ప్రతి బస్తాను స్కాన్ చేసి ఈ-పాస్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని. తెలిపారు.దీంతో రేషన్ డీలర్లపై అదనపు పని భారం పడటంతో పాటు సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. చాలా మంది డీలర్ల వద్ద ఇప్పటికీ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు అందుబాటులో లేవని, యాప్ డౌన్‌లోడ్ చేసుకుని స్కానింగ్ చేయడం కూడా ఇబ్బందిగామారుతుందని తెలిపారు.అదేవిధంగా మండల స్థాయి స్టాక్ పాయింట్లలోనే క్యూఆర్ కోడ్ నమోదు, స్కానింగ్ విధానం అమలు చేయకుండా కేవలం రేషన్ షాపుల్లో మాత్రమే అమలు చేయడం వల్ల స్టాక్ పాయింట్లలో జరిగే అవకతవకలకు డీలర్లను బాధ్యులను చేసే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి నెల తమ అలాట్‌మెంట్‌ను బట్టి 100 నుంచి 300 కిలోల వరకు బియ్యం కొరత స్టాక్‌పాయింట్లలో జరిగే అవకతవకల కారణంగా ఎదురవుతోందని డీలర్లు ఆరోపించారు. ఈ సమస్యను పరిష్కరించకుండా రేషన్ షాపుల్లో ప్రతి బస్తాను 50 కిలోలుగా నిర్ధారించి క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేయడం వల్ల స్టాక్ పాయింట్లలో జరిగే అవకతవకలు డీలర్లపై మోపే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 29,796 మంది రేషన్ డీలర్ల సమస్యలను పరిగణనలోకి తీసుకుని, నూతన క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానాన్ని మరోసారి సమీక్షించి, తగిన చర్యలు తీసుకునే వరకు నిలిపివేయాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం తరపున తహశీల్దార్‌ను కోరారు.

## జలంత్రకోటలో నీటి కష్టాలు



ఆగస్టు,29(ఆర్టిఏ ఎక్ప్రెస్) శ్రీకాకుళం జిల్లా కంచిలి )గోండి వీధి, చాకలి వీధిలో వారం రోజులుగా తాగునీటి కోసం ప్రజల ఇబ్బందులుజలంత్రకోటలోని గోండి వీధి, చాకలి వీధి ప్రజలు వారం రోజులుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



పోలవరం ఆగస్టు 29( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)పోలవరం మండలం పోలవరం పంచాయతీ సిబ్బంది వారా నాని , పోలవరం మండలం కొండ్రుకోట గ్రామానికి చెందిన రిపోర్టర్ పూనెం నాగరాజు గత కొన్ని రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శనివారం పరామర్శించారు. అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు వెంటపోలవరం ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోలవరం మండల అధ్యక్షులు బుగ్గ మురళీకృష్ణ, సోబ్బన మోహన్, పోడుం శ్యామ్ కుమార్, బదిరెడ్డి అప్పారావు, అక్క బత్తుల రాజు, కడితాల రాజు, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు వున్నారు..

## నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 29అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం అంగడి వారి ఆహ్వానం మేరకు సిరి కన్వెన్షన్ లో జరిగిన ఈషారాణి వెడ్స్ సూర్యల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.

## : సీజనల్ వ్యాధుల నివారణకే దోమతెరల పంపిణీ

డాక్టర్ ప్రశాంత్ కుమార్

బలపం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అందజేత




అల్లూరి జిల్లా చింతపల్లి ఆర్టిఐ న్యూస్ ఎక్స ప్రెస్, ఆగస్టు 29 :మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో గిరిజన ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, ముందస్తు రక్షణ చర్యల్లో భాగంగా విద్యార్థులకు దోమతెరలు పంపిణీ చేస్తున్నట్లు కోరుకొండ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. చింతపల్లి పరిధిలోని బలపం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఆయన దోమతెరలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలోని భిన్న వాతావరణ పరిస్థితులకు తోడు పాఠశాల ప్రాంగణం చుట్టూ ఎత్తైన కొండలు, దట్టమైన చెట్లు ఉండటం వల్ల దోమల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వివరించారు. దోమల కాటు వల్ల సంక్రమించే ప్రాణాంతక వ్యాధుల నుంచి విద్యార్థులను కాపాడేందుకే ఈ ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. విద్యార్థులంతా రాత్రి వేళల్లో విధిగా దోమతెరలను వినియోగించుకుని, రోగాల బారి పడకుండా సురక్షితంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఓ కన్నబాబు, హెల్త్ అసిస్టెంట్ వీర్రాజు, ఏఎన్ఎం సోనీ, వైద్య సిబ్బంది సుమర్ల అప్పారావు, బల్లుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని, ముత్తినేని రాజగోపాల్, టీడీపీ నాయకులు




కళ్యణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 29అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు నాగరూరు నాగభూషణ ఆహ్వానం మేరకు శ్రీనివాస కళ్యాణమంటపంలో జరిగిన వారి కుమారుడు గోళ్ల చంద్ర నాయుడు అల్లుడు సాయికుమార్ వెడ్స్ రజిని వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, టీడీపీ నాయకులు..

## అరకు లోయ లో సంజీవని పైలెట్ ప్రాజెక్టు ప్రారం భం

ఆగస్టు 29.(ఆర్. టి. ఐ.)ఎక్స్ ప్రెస్. అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గం సంజీవని కార్యక్రమంతో గిరిజన ప్రాంతాల్లో ఇంటి వద్దకే మెరుగైన వైద్య సేవలుగన్నెలలో ఆరోగ్య రథాలను జెండా ఊపి ప్రారంభించిన





రాష్ట్రముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు.అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు మండలం గన్నెల పంచాయతీ ఆర్.కె. నగర్‌లో నిర్వహించిన సంజీవని కార్యక్రమంలో ముఖ్యమంత్రి,నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు ఏర్పాటు చేసిన ఆరోగ్య రథాలను ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు.గిరిజన ప్రాంతాల్లోని మారుమూల గ్రామాల్లో నివసించే ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడమే సంజీవని కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.సంజీవని లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ముఖాముఖిఆర్.కె. నగర్‌లో సుమారు 30 మంది సంజీవని లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ముఖాముఖిగా సమావేశమై, వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. సంజీవని ద్వారా నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, ఫాలోఅప్ సేవలు, డిజిటల్ హెల్త్ రికార్డుల నిర్వహణ తదితర అంశాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.డిజిటల్ హెల్త్ రికార్డు కలిగిన ఓ గర్భిణితో పాటు మరో లబ్ధిదారుతో ముఖ్యమంత్రి స్వయంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజల అభిప్రాయాలను కూడా ముఖ్యమంత్రి తెలుసుకున్నారు.గన్నెల పీహెచ్‌సీలో డ్రోన్ ద్వారా రక్త నమూనాల రవాణా పరిశీలనఅనంతరం ముఖ్యమంత్రి గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. పీహెచ్‌సీలోనే రక్త నమూనాలను సేకరించి, వాటిని డ్రోన్ ద్వారా జీజీహెచ్‌కు తరలించే విధానాన్ని ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు.మారుమూల గిరిజన ప్రాంతాల్లో సేకరించిన రక్త నమూనాలను వేగంగా ఉన్నత స్థాయి వైద్య సేవల కేంద్రాలకు తరలించేందుకు డ్రోన్ సేవలు ఉపయోగపడుతున్నాయని అధికారులు వివరించారు. గన్నెల పీహెచ్‌సీలో డ్రోన్ సేవల పనితీరును ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా పరిశీలించి, ఈ విధానం ద్వారా గిరిజనులకు అందుతున్న ప్రయోజనాలను తెలుసుకున్నారు.సంక్షేమ పథకాల అమలుపై



లబ్ధిదారులతో ఆరాఈ సందర్భంగా నలుగురు పిల్లలున్న ఓ కుటుంబంతో ముఖ్యమంత్రి మాట్లాడి, వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.తల్లికి వందనం పథకం ద్వారా తమ పిల్లలందరికీ ప్రయోజనం అందుతోందని ఆ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి తెలిపారు. అలాగే అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, ఆటో డ్రైవర్ల సేవలో తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వాటి ద్వారా లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలపై కూడా ముఖ్యమంత్రి వివరాలు తెలుసుకున్నారు.గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మారుమూల ప్రాంతాల ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో సంజీవని కార్యక్రమం కీలకంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.

* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
RTI EXPRESS
తెలుగుదిన/మాసపత్రిక
ఎక్స్ ప్రెస్

## ఆటో, జీప్ యూనియన్ల నూతన కమిటీ ఏకగ్రీవం



అల్లూరి జిల్లా ?చింతపల్లి ఆర్టిఐ న్యూస్ ఎక్ప్రెస్ , ఆగస్టు 29 : వంచుల, జర్రెల పంచాయతీల పరిధిలోని శ్రీ ఆదివాసీ గిరిజన ఆటో, జీప్ యూనియన్ల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన యూనియన్ సభ్యుల ప్రత్యేక సమావేశంలో నూతన ప్రతినిధులను ఉత్సాహభరిత వాతావరణంలో ఎన్నుకున్నారు. ఈ మేరకు మండల యూనియన్ అధ్యక్షుడిగా సంపరి రమణ, ఆటో యూనియన్ అధ్యక్షుడిగా మణుగూరు ధారబాబు, ఉపాధ్యక్షుడిగా రీమల శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే, జీప్ యూనియన్ అధ్యక్షుడిగా గూడ్ల అనీష్, ఉపాధ్యక్షులుగా నర్సి, సంజీవరావులకు సభ్యులు బాధ్యతలు అప్పగించారు. ఈ సమావేశానికి భారీ సంఖ్యలో హాజరైన కార్మికులు నూతన కార్యవర్గానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ?ఈ సందర్భంగా మండల యూనియన్ అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ.. డ్రైవర్లంతా ఐకమత్యంతో మెలిగి, ప్రయాణికులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా మెరుగైన సేవలందించాలని సూచించారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వారిని గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా నిలవాలని హితవు పలికారు. ?కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదలకు తమవంతు కృషి చేస్తామని నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సభ్యులందరి సహకారంతో యూనియన్‌ను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తామన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గానికి తోటి సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఫలించిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ప్రయత్నం..

## సెప్టెంబర్ 4 నుండి పిడుగురాళ్లలో ఆగనున్న ఎంప్లాయిస్ ట్రైన్

**సెప్టెంబర్ 4 నుండి పిడుగురాళ్లలో 'ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్'(12796/12795) స్టాపేజ్ అమలు**

**ఉత్తర్వులు జారీ చేసిన దక్షిణ మధ్య రైల్వే.**



పల్నాడు జిల్లా పిడుగురాళ్ల: ఆగస్టు-29(అర్.టి.ఐ ఎక్స్ ప్రెస్ జిల్లా ప్రతినిధి ఎన్ వై రాజు) ప్రజలు, నిత్యం ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థుల దశాబ్దాల నాటి నిరీక్షణకు అధికారికంగా తెరపడింది. లింగంపల్లి - విజయవాడ - లింగంపల్లి మధ్య నడిచే ఇంటర్‌సిటీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(ఎంప్లాయిస్ ట్రైన్.. 12795 / 12796) రైలుకు పిడుగురాళ్ల స్టేషన్‌లో స్టాపేజ్ కు రైల్వే శాఖ ఆమోదం లభించింది. సెప్టెంబర్ 04, 2026 నుండి ఈ రైలు పిడుగురాళ్ల రైల్వే స్టేషన్లో ఆగనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారికంగా ప్రకటించింది. రైలు నిలిచే సమయం (04-09-2026 నుండి):ట్రైన్ నెం. 12796 (లింగంపల్లి ? విజయవాడ):లింగంపల్లిలో ఉదయం 04:40కి బయలుదేరి, ఉదయం 08:06 గంటలకు పిడుగురాళ్ల చేరుకుని 08:07 గంటలకు బయలుదేరుతుంది. విజయవాడ చేరుకునే సమయం ఉదయం 10:35.ట్రైన్ నెం. 12795 (విజయవాడ ? లింగంపల్లి):విజయవాడలో సాయంత్రం 5:30 గంటలకు బయలుదేరి, రాత్రి 7:08 గంటలకు పిడుగురాళ్ల చేరుకుని 19:09 గంటలకు బయలుదేరుతుంది. లింగంపల్లి చేరుకునే సమయం రాత్రి 23:35. పల్నాడు ప్రజలకు ఉపశమనంలింగంపల్లి - విజయవాడ మధ్య నడిచే ఈ 'ఎంప్లాయ్స్ ట్రైన్' పిడుగురాళ్లలో ఆగడం వల్ల నిత్యం విజయవాడ, హైదరాబాద్ వైపు వెళ్లే వందలాది మంది ఉద్యోగులకు, పై చదువుల కోసం వెళ్లే విద్యార్థులకు, వ్యాపారస్తులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ఎంపీ పేర్కొన్నారు. ఇప్పటివరకు పిడుగురాళ్లలో స్టాపిజ్ లేనందున ఇబ్బందులు పడిన పల్నాడు పరిసర ప్రాంతాల ప్రజలు ఇకపై ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ విన్నపాన్ని మన్నించి పిడుగురాళ్లలో స్టాపేజ్ కు అనుమతించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి, ఇతర రైల్వే అధికారులకు.. గౌరవ ఎంపీ వారికి ధన్యవాదాలు తెలిపారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలి.....

**కొనుగోలు సమయంలో బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి......**

**సిఆర్పిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్**



చిలకలూరిపేట: ఆగస్టు-29(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ జిల్లా ప్రతినిధి ఎన్ వై రాజు) ప్రతి కొనుగోలుదారుడు ఒక వినియోగదారుడేనని, వస్తువులు, సేవలు పొందే సమయంలో తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎప్పటికప్పుడు వినియోగదారుల న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులను తెలుసుకోవాలని కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం పల్నాడు జిల్లా అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్ సూచించారు. వినియోగదారుల హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శుక్రవారం చిలకలూరిపేట పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లో ఫోరం నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మురికిపూడి ప్రసాద్ మాట్లాడుతూ వస్తువులు కొనుగోలు చేసే ప్రతి సందర్భంలో బిల్లు తీసుకోవడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. వస్తువు నాణ్యత, ధర, తయారీ తేదీ, గడువు తేదీ, బరువు, వారంటీ తదితర వివరాలను పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని సూచించారు.వస్తువుల్లో నాణ్యత లోపాలు ఉన్నా, సేవల్లో లోపాలు ఎదురైనా, అధిక ధరలు వసూలు చేసినా వినియోగదారులు ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. తప్పుడు ప్రకటనలు, నకిలీ ఉత్పత్తులు, గడువు ముగిసిన వస్తువుల విక్రయాలు వంటి వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఆన్‌లైన్ కొనుగోళ్ల విషయంలో కూడా వినియోగదారులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని, కొనుగోలు చేసిన వస్తువుకు సంబంధించిన బిల్లు, ఆర్డర్ వివరాలు, చెల్లింపు రశీదులు, ఫిర్యాదులకు సంబంధించిన ఆధారాలను భద్రపరుచుకోవాలని సూచించారు.వినియోగదారులకు అన్యాయం జరిగినప్పుడు చట్టపరంగా ఫిర్యాదు చేసే హక్కు ఉందని, హక్కులపై అవగాహన ఉంటే మోసాలను చాలా వరకు అరికట్టవచ్చని మురికిపూడి ప్రసాద్ తెలిపారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం తమ ఫోరం నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని చెప్పారు.కార్యక్రమంలో ఫోరం నాయకులు, సభ్యులు పాల్గొని ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు.

## వ్యవసాయ మార్కెట్

## యార్డు కమిటీ మరో ఆరు నెలలు పొ డిగింపు.

**ప్రత్తిపాటి స్వప్నంలోనూ టిడిపి సత్యానికే చైర్మన్ ఇవ్వాలని.**



1చిలకలూరిపేట: ఆగస్టు-29(అర్.టి.ఐ ఎక్స్ ప్రెస్ జిల్లా ప్రతినిధి ఎన్ వై రాజు) వ్యవసాయ శాఖ మార్కెట్ యార్డ్ కమిటీ, చైర్మన్ పదవి కాలం ముగియటంతో కూటమి ప్రభుత్వం స్థానిక ఎన్నికల నేపథ్యంలో సంవత్సర కాలం పూర్తయిన వ్యవసాయ శాఖ యార్డు చైర్మన్ ల పదవి కాలం మరో ఆరు నెలలు పొడిగించారు. పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట తో పాటు మాచర్ల పిడుగురాళ్ల, ఈపూరు నరసరావుపేటలకు సంబంధించిన మార్కెట్ యార్డ్ కమిటీలను ఇదే విధంగా ప్రకటించారు.చిలకలూరిపేట వ్యవసాయ శాఖ యార్డు,కమిటీ, చైర్మన్ పదవీకాలం జూలై నెలాఖరుతో ముగిసినప్పటికీ మరో ఆరు నెలలు పొడిగించడంతో యధావిధిగా కొనసాగుతూ సాగుతుంది. మరో ఆరు నెలల వ్యవధి దాటిన తర్వాత పట్టణంలోని పురుషోత్తపట్నం కాపు సామాజిక వర్గానికి చెందిన టిడిపి సత్యానికి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా షేక్ కరిముల్లా తర్వాత మీకు ఇస్తానని కాపు నాయకుల సమక్షంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తి పుల్లారావు తెలిపిన సంగతి అందరికీ విధితమే కాబట్టి ఆరు నెలలు పొడిగించడంతో ఆ తదుపరి టిడిపి సత్యానికి కేటాయిస్తారని పలువురు నాయకులు బహిర్గతంగానేచర్చించుకుంటున్నారు. . దీంతో ప్రతిపాటి స్వప్నంలోను టిడిపి సత్యనికి ఇవ్వాలనే ఆలోచన బలంగా ఉన్నట్లు పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సైతం చర్చించుకోవడం గమనార్హం.

## తెలుగు భాషా

## క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి



ఆగస్టు,29(ఆర్టిఐ ఎక్ప్రెస్) శ్రీకాకుళం జిల్లా కంచిలి )గోకర్ణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ శ్రీ కిల్లాన రాంబాబు గారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మద్దు తిరుపతిరావు మాస్టర్తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు తెలుగు భాష ప్రాధాన్యత, క్రీడల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అదిలాబాద్ మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికలలో పట్టు ఎవరు సాధిస్తారు. ?

**రసకందాయంలో 'కోఆప్షన్' ఎన్నిక ఈనెల 31న బల్దియాలో సమావేశం**

**పట్టు కోసం పాలక, విపక్షాలయత్నం**

**ఎవరిది పైచేయి అవుతుందోనని ఆసక్తి**

ఆదిలాబాద్ ఆగస్టు 29: ఆదిలాబాద్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులఎన్నిక ఇప్పటికే ఒకసారి వాయిదా పడింది. మరోసారి నిర్వహించాలని విపక్షాల పట్టుపడుతుండగా, పదవి ఆశిస్తున్న ఒకరు హైకోర్టులో పిటిషన్ కూడా వేశారు. ఎన్నికను పెండింగ్లో పెట్టాల ని పాలకపక్షం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. దీనిపై కోర్టులో రిట్ పిటిషన్ వేయగా ప్రతికూల నిర్ణయం వచ్చింది. సమావేశం ఎలాగైనా నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. దీంతో ఈనెల 31న మళ్లీ సమావేశం నిర్వహించాలని పాలకపక్షం నిర్ణయించింది. సమావేశం సాఫీగా జరిగితే నాలుగు కోఆప్షన్ సీ ట్లు పాలకపక్షం నుంచి చేజారే అవకాశముంది. సమావేశాన్ని నిరోధిస్తే మరికొంత కాలం విపక్షాన్ని నిరోధించినట్లవుతుంది. ఎశీఎ వ్యూహ, ప్రతివ్యూహాలతో పాలక, విపక్షాలు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి.ఆదిలాబాద్ మున్సిపాలిటీలో 49మంది కౌన్సిలర్ స్థానాలుండగా, గత ఎన్ని కల్లో బీజేపీ 21, కాంగ్రెస్ 11, బీఆర్ఎస్ ఆరు, ఎంఐఎం ఆరు, స్వతంత్రులు ఐదు స్థానాల్లో గెలుపొందారు. ఎక్స్ అఫీ షియో సభ్యత్వం ద్వారా ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్థానాలను కలుపుకొని స్వతంత్రుల మద్దతుతో బీజేపీ బల్దియా పీఠాన్ని దక్కించుకుంటుందని అంతా భావించారు. కానీ, అనూహ్యంగా స్వతంత్ర కౌన్సి లర్ బండారి అనూషను చైర్పర్సన్గా ప్రతిపాదిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం జతకట్టాయి. మిగతా స్వతంత్రుల మద్దతు తీసుకుని బీజేపీ ఆశలపై నీళ్లు చల్లాయి. చైర్పర్సన్ బండారి అనూష భర్త బండారి సతీశ్తో కలిసి అప్పట్లోనే కాంగ్రెస్లో తిరిగి చేరడంతో ఆ పార్టీ బలం 12కు పెరిగింది. ఈ పరి ణామం తర్వాత కోఆప్షన్ పదవులనూ పాలకపక్షం సునాయసంగా దక్కించుకునేలా వ్యూహం వేస్తుంద ని అంతా భావించారు. కానీ, కోఆప్షన్ ఎన్నిక వచ్చేసరికి రాజకీయాలు మా రాయి. నలు గురు స్వతంత్ర సభ్యులు బీజేపీ పక్షాన నిలిచారు. బీజే పీ, స్వతంత్ర కౌన్సిలర్లు, ఎక్అఫీషియో ఓట్లు కలుపుకొని మెజార్టీ మార్క్ న్ను ఇప్పటికే బీజేపీ సాధించింది. గత జూన్ 27న కోఆప్షన్ ఎన్నిక నిర్వహించగా, కోరం లేదంటూ, సమావేశం సాఫీగానిర్వహించకుండా విపక్ష సభ్యులు ప్రతిఘటిస్తున్నారని ఆరోపిస్తూ పాలకపక్షం ఆ సమావేశాన్ని బహిష్కరించింది. తాజాగా మరోసారి ఎన్నిక నిర్వహిస్తుండడంతో అందరి దృష్టి అటువైపే మళ్లింది.

### నాలుగు కోఆప్షన్ స్థానాలు ఇలా..

నాలుగు కోఆప్షన్ స్థానాలను భర్తీ చేసేందుకు ఈ ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. ఇందులో జ నరల్ స్థానంలో ఇద్దరిని, మైనార్టీ స్థానంలో ఇద్దరిని ఎన్నుకోవాల్సి ఉంది. రెండు స్థానా ల్లో తప్పనిసరిగా మహిళలను ఎన్నుకోవా ల్సి ఉంటుంది.ఇందుకోసం అప్పట్లో దరఖాస్తులు స్వీకరించగా, జనరల్ స్థానంలో 13 మంది దరఖాస్తు చేసుకోగా, అందులో ఎనిమిది మంది పురుషులు, ఐదుగురు మ హిళలున్నారు. మైనార్టీలో కూడా 13 దరఖా స్తులు రాగా, అందులో కూడా ఎనిమిది మంది పురుషులు, ఐదుగురు మహిళలున్నారు. ఇప్పు డు వీరి నుంచే ఆ నలుగురు కోఆప్షన్ సభ్యులను ఎ న్నుకోవాల్సి ఉంటుంది.రెండు నెలల కిందట నిర్వహించిన సమావేశంలో బీజేపీ, స్వతంత్ర, కోఆప్షన్ సభ్యుల సంఘటితంతో మెజార్టీ సాధించి నాలుగు సీట్లు కైవసం చేసుకునే పరిస్థితి ఏర్పడింది. అప్పు డు సమావేశం రద్దు కావడంతో ఇప్పటివరకు ఎన్ని క ఆగినా ఇప్పటికీ ఆ సంఘటితం అలాగే ఉంది. దీంతో సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలని విపక్షం, నిలువరించాలని పాలకపక్షం ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇందులో ఎవరిది పైచేయి అవుతుందోనన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.

### ఎవరిది పైచేయి అవుతుందో!

**ఆరోజు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారని, అధికార, పాలకపక్షం దౌర్జన్యంగా కమిషనర్తో ఆ మీటింగ్ జరగకుండా చేసి కోఆప్షన్ సభ్యుల ఎన్నికను నిలిపివేశారని విపక్షం ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో జరగబోయే సమావేశాన్ని సాఫీగా నిర్వహించాలని బీజేపీ, స్వతంత్ర సభ్యులు కలెక్టర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందుకోసం స్పెషలాఫీసర్ను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. సీసీ కెమెరాల నిఘా నీడలో ఎన్నిక సజావుగా నిర్వహించాలని కోరడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు పాలకపక్షం ఈ సమావేశాన్ని ఎలాగైనా నిరోధించాలని, మరికొంత కాలం కోఆప్షన్ సభ్యుల ఎన్నికను దాటవేయాలని ప్రయత్నిస్తోంది. ఆ తర్వాత పరిస్థితులను అనువుగా మార్చుకుని ఎన్నికలకు వెళ్లొచ్చని భావిస్తోంది. ఈ ఎత్తుగడ ఫలిస్తుందో.. లేదో చూడాల్సిందే. కాగా, కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రత్యేక సమావేశం ఈనెల 31న మధ్యాహ్నం 3గంటలకు కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. సభ్యులంతా సకాలంలో హాజరుకావాలని కోరారు.**

# అక్రమ వసూళ్లకు చెక్

ఆదిలాబాద్ ఆగస్టు 29

**ట్రెజరీలో పేపర్లెస్ విధానం ఆన్లైన్లోనే బిల్లుల చెల్లింపు ప్రక్రియ**

### ఈనెల 15 నుంచి అమల్లోకి..

ఆదిలాబాద్: ట్రెజరీలో ఏదైనా బిల్లు పాస్ కావాలంటే ఎంతో కొంత చేయి తడపాల్సిందే. కొన్ని సందర్భాల్లోనైతే ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులకనుగుణంగా పర్సంటేజీల రూపంలో కమీషన్లు ఇవ్వాల్సి వచ్చేది. ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, సర్పంచ్లు వంటివారేవరు ఇందుకు మినహాయింపు కాదనేది బహిరంగ రహస్యం. ఇలాంటి అక్రమ వసూళ్లకు ప్రభుత్వం చెక్ పెట్టింది. బిల్లులు పట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండానే పేపర్ లెస్ విధానం అమల్లోకి తెచ్చింది. ఆన్లైన్లో బిల్లులు సమర్పించి నిబంధనల ప్రకారం సరైన డాక్యుమెంట్స్ జతచేస్తే చాలు బిల్లుల చెల్లింపులు వాటంతట అవే జరగనున్నాయి. ఒకవేళ వా టిని తిరస్కరిస్తే అందుకు సంబంధించి స్పష్టమైన కారణం నమోదు చేయాలి. రాష్ట్రస్థాయి నుంచి బి ల్లుల చెల్లింపు ప్రక్రియనుపర్యవేక్షిస్తుండటంతో పారదర్శకత పెరిగి అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది.

### హార్డ్ కాపీలకు స్వస్తి..

ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగ, ఉపాధ్యాయులు, సిబ్బంది వేతనాలకు సంబంధించి ఆయా శాఖల డీడీఓలు బిల్లులను సిద్ధం చేసి ఆన్లైన్లో ట్రెజరీకి పంపించేవారు. ఆ బిల్లుల హార్డ్ కాపీలను సైతం కార్యాలయ ఉద్యోగి ద్వారా ఎస్టీఓలకు పంపించేవారు. వాటిని అక్కడి ఉద్యోగులు పరిశీలించి బిల్లులు చెల్లించేవారు. ఈక్రమంలో బిల్లులను పాస్ చేసేందుకు అక్కడి అధికారులు, ఉద్యోగుల చేయి తడపాల్సి వచ్చేది. బిల్లులు త్వరితగతిన పాస్ కావాలంటే ముడుపులు ముట్టజెప్పాల్సిందే. దీంతో పర్సంటేజీల రూపంలో కమీషన్లు అందజేయాల్సి వచ్చేది. ఇక నుంచి హార్డ్ కాపీలకు ప్రభుత్వం స్వస్తి పలికింది. ట్రెజరీలో పూర్తిగా ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తూ పేపర్లెస్ విధానానికి శ్రీకారం చుట్టింది. ఈ నెల 15 నుంచి అమల్లోకి వచ్చిన నూతన విధానంతో బిల్లులను పట్టుకుని ఉద్యోగులు, సిబ్బంది ట్రెజరీ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పోయింది. ఉద్యోగులే కాదు కాంట్రాక్టర్లు, సర్పంచ్లు సైతం వారు చేసిన పనులకు సంబంధించి ఆయా శాఖల ద్వారా బిల్లులు ఆన్లైన్లో సమర్పిస్తే సరిపోతుంది.

### పారదర్శకంగా చెల్లింపు

పేపర్లెస్ విధానంలో భాగంగా ఆయా శాఖల డీడీఓలు ప్రతి నెలా 25వ తేదీలోగా ఆన్లైన్లో బిల్లులను సమర్పించాల్సి ఉంటుంది. బిల్లులను నిర్ధారించేలా అందుకు అవసరమైన డాక్యుమెంట్స్ జతచేయాలి. ఈ బిల్లులు ఆన్లైన్లో ట్రెజరీ కార్యాలయ ఆడిటర్స్ (ఉద్యోగుల) లాగిన్కు వస్తాయి. వారు పరిశీలించి ధ్రువీకరించిన తర్వాత వాటికి టోకెన్ నంబర్లు జారీ చేస్తారు. ఆ వివరాలను ఎస్టీఓ లాగిన్కు పంపిస్తారు. ఎస్టీఓలు పరిశీలించి వివరాలు సక్రమంగా ఉన్నాయని ధ్రువీకరిస్తే ఏటీఓ లాగిన్కు వెళ్తాయి. ఏటీఓలు పరిశీలించాక నిబంధనల ప్రకారం ఉంటే వాటిని ఈ కుబేర్కు పంపిస్తారు. రూ.5లక్షలకు మించిన బిల్లులు ఉంటే మాత్రం వాటిని ట్రెజరీ డీడీ ధృవీకరించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఆమోదం అనంతరం సంబంధిత వ్యక్తుల ఖాతాల్లో వేతనాలు, బిల్లులు జమ కానున్నాయి. బిల్లులను తిరస్కరిస్తే అందుకు గల కారణాన్ని నమోదు చేయాలి. లేని పక్షంలో మెమోలు జారీ చేయనున్నారు. ప్రస్తుతం బిల్లుల పరిశీలన ప్రక్రియ జిల్లా స్థాయిలోనే జరగనుండగా భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా ఆ బిల్లు ఏదైనా జిల్లాకు పంపించి సంబంధిత ఆడిటర్లచే పరిశీలించేలా ప్రభుత్వం యోచిస్తోంది. దీంతో ఏ బిల్లును ఎవరు ఆమోదిస్తున్నారో కూడా ఉద్యోగులకు తెలిసే 60 అవకాశముండదు. తద్వారా ట్రెజరీలో అవినీతికి చెక్పడనుందనే భావనను ఉద్యోగులు వ్యకం చేసున్నారు.జిలా సమాచారం..సబ్ ట్రెజరీ ఉద్యోగులు6 1,691ఉట్నూర్ 1,701ఆదిలాబాద్ 6,090మొత్తం

ఉద్యోగులు 9,492ప్రతీనెల బిల్లుల చెల్లింపులు(సగటు) రూ.211 కోట్లుఆన్లైన్లోనే పరిశీలనఎవరైనా బిల్లుల కాపీలతో కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదు. ఆన్లైన్లోనే బిల్లుల ప్రక్రియ జరగనుంది. అధికారులు ఆన్లైన్లోనే బిల్లులు పరిశీలిస్తారు. సంతకాలను సైతం ఈ సిగ్నేచర్ ద్వారా చేస్తారు. ఈ నెల 15 నుంచి నూతన విధానం అమల్లోకి వచ్చింది. - ఎన్.రామచంద్రరాజు, ట్రెజరీ శాఖ డీడీ

# కాలనీల్లో కష్టాలెన్నో..ఆదిలాబాద్లో వర్షాలతో బురదమయమవుతున్న రహదారులు

**మట్టి రోడ్లతో అవస్థలు**

**ఇళ్లలోకి చేరే వర్షపు నీటి భయం**

**హామీలకే పరిమితమైన అభివృద్ధి పనులు**



ఆదిలాబాద్ ఆగస్టు 29 ఎండాకాలంలో దుమ్ము.. వర్షాకాలంలో బురద... ఇదే ఆదిలాబాద్ పట్టణంలోని పలు కాలనీల ప్రజల దైనందిన జీవితంగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.వర్షాకాలంకావడంతో కాలనీవాసుల కష్టా లు మళ్లీ మొదలయ్యాయి. చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు బురదమయంగా మారి ప్రజలు బ యటకు రాపడమే కష్టంగా మారుతోంది. మట్టి రోడ్ల పై ఏర్పడుతున్న గుంతలు ప్రజలకు నిత్య సమస్యగా మారుతున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారు లు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు.ప్రతి ఏడాది ఇదే పరిస్థితి ఎదురవు తున్నప్పటికీ సమస్యలకు శాశ్వత పరిష్కారం కని పించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, కృష్ణానగర్, బృందావన కాలనీ, కేఆర్కే కాలనీ, ఇం దిరానగర్, కుర్షిత్ నగర్, మహలక్ష్మీవాడ, దస్నాపూర్ కాలనీతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో వర్షాకా లం వచ్చిందంటే ప్రజలు ఆందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొంది. ఎన్నికల సమయంలో రోడ్లు, డ్రై నేజీలు, మౌలిక వసతుల పేరుతో హామీలు ఇచ్చిన ప్రజాప్ర తినిధులు ఎన్నికలు ముగిసిన తర్వాత కాలనీ ల సమస్యలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

### మట్టి రోడ్లతో నిత్య అవస్థలు..

ఆదిలాబాద్ పట్టణంలోని పలు కాలనీల్లో ఇప్పటికీ మట్టి రహదారులే ప్రధాన ఆధారంగా ఉండటంతో వర్షాలు కురిసిన ప్రతిసారీ రోడ్లు పూర్తిగా బురదమ యంగా మారుతున్నాయి. రహదారులపై నీరు నిలి చిపోవడంతో గుంతలు కనిపించక ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే ఉద్యోగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నా రులు బురదలో జారిపడుతున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నా రు. కాలనీల్లోకి అత్యవసర పరిస్థితుల్లో అం బులెన్స్ లు, ఇతర వాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాపోతున్నారు. వర్షం పడితే బయటకు వెళ్లాలంటేనే ప్రజలు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

### ఇళ్లలోకి నీరు.. ప్రజల్లో ఆందోళన..

మరోవైపు పలు కాలనీల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపో వడంతో వర్షపు నీరు రహదారులపై నిలిచిపోతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. భారీ వర్షాలు కురిస్తే నీరు ఇళ్లలోకి చేరే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది ఇదే సమస్య ఎదురవుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదని వాపోతున్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే కుటుంబాలు వర్షాకాలం వచ్చిందంటే భయాందోళ సలకు గురవుతున్నాయని చెబుతున్నారు. నీటి నిల్వల కారణంగా దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పేర్కొం టున్నారు. వర్షాకాలానికి ముందే కాలువల శుభ్రప రిచే పనులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ అనేక ప్రాంతాల్లో అవి జరగలేదన్న విమర్శ లు ఉన్నాయి.

### హామీలు ఎన్నో.. పనులు శూన్యం..

ప్రతి ఎన్నికల సమయంలో కాలనీల అభివృద్ధి పేరు తో రోడ్లు వేస్తామని, డ్రైనేజీలు నిర్మిస్తామని, మౌలిక వసతులు కల్పిస్తామని ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తున్నప్పటికీ అవి అమలుకు నోచుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా మట్టి రో డ్లను సీసీ రోడ్లుగా మారుస్తామని చెప్పిన హామీలు ఇప్పటికీ కాగితాలకే పరిమితమయ్యాయని చెబుతు న్నారు. ఇటీవల ఎన్నికైన కౌన్సిలర్లు సైతం కాలనీల సమస్యల పరిష్కారంపై ఆశించిన స్థాయిలో దృష్టి సారించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఇంటింటికీ తిరిగి రోడ్లు, డ్రైనే జీలు, అభివృద్ధి పనులపై హామీలు ఇచ్చిన ప్రజాప్రతి నిధులు ఇప్పుడు కాలనీల వైపు చూడటం లేదని స్థానికులు వాపోతున్నారు. సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

### సమస్యలు పరిష్కరించాలి.. ప్రణయ్ చారి, ఇందిరమ్మ కాలనీ,ఆదిలాబాద్

మా ఇందిరమ్మ కాలనీలో మట్టి రోడ్లతో ప్రతివర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులుపడుతున్నాం. వర్షం పడితే రోడ్లన్నీ బురదమయంగా మారి బయటకు వెళ్లలేని పరి స్థితి ఏర్పడుతోంది.డ్రైనేజీ సౌక ర్యం లేక వర్షపు నీరు ఇళ్ల ముం దు నిలిచిపోతోంది.దీంతో కాల నీవాసులు రోగాల బారిన పడుతున్నారు. ఏళ్లుగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా శాశ్వ త పరిష్కారం కనిపించడం లేదు.స్థానిక కౌన్సిలర్ సైతం ఈ సమస్యలపై దృష్టి సారించడం లేదు.ఇప్ప టికైనా అధికారులు కాలనీల్లో పర్యటించి సమస్య లను గుర్తించి సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలి. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి